తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 102 పేజీలు : 10+4 వెల : 6.50





గుజరాత్‌లోని గాంధీనగర్‌లో శుక్రవారం పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోడీ ప్రారంభోత్సవాలు జరిపిన చిత్రం

# కర్ణాటక ఫలితాలపై రాష్ట్ర నేతల్లో ఉత్కంఠ

## కింగ్ మేకర్ కాదు కింగే అంటున్న జెడిఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడుతున్న వేళ... తెలంగాణలో రాజకీయ పరిణామాలపైన చర్చలు ఊపందుకున్నాయి. కర్ణాటక గెలుపోటములపై ఎవరి లెక్కలు వారేసుకుంటున్నారు. ఎక్కువ శాతం ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపగా, మరికొన్ని హంగ్ వస్తుందని తేల్చేశాయి. వీటి వల్ల ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో గందరగోళం నెలకొంది. అక్కడ ఫలితాలు ఎలా ఉన్న.... ఆ ప్రభావం రాష్ట్ర రాజకీయాలపైన ప్రభావితం చూపుతుందనే చర్చ జరుగుతోంది. సాధారణంగా ఏ రాష్ట్ర రాజకీయాలు ఆ రాష్ట్రానికి మాత్రమే పరిమితమవుతాయి. కానీ తెలంగాణలో ఈ ఏడాది చివరలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటం ఒక కారణమైతే, పొరుగునే ఉన్న కర్ణాటకలో తెలుగు ఓటర్లు ఫలితాలను శాసించే స్థాయిలో ఉండటం మరో కారణం. కర్ణాటకలో కమలం వికసిస్తే... తమకు కలిసి వస్తుందని తెలంగాణ బిజెపి నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో అక్కడ ఎన్నికలు ముగిసిన వెంటనే... తెలంగాణపైనే తమ తదుపరి గురి పెడతామని పార్టీ అగ్రనేతలు గత కొంతకాలంగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే దక్షిణాదిన సెకండ్ గేట్ వేగా తెలంగాణ కాబోతోందని, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పలు సందర్భాలలో చెప్పుకొచ్చారు. అయితే రాష్ట్రంలో బిజెపి బలోపేతం చేరికలపైనే ఆధారపడి ఉందని, కర్ణాటకలో కమలం గెలిస్తే చేరికలు సైతం ఊపందుకుంటాయని తెలంగాణ నాయకత్వం భావిస్తోంది. ఇప్పటికే అనేక మంది నేతలతో చర్చలు జరిపిన కాషాయదళం... ఇప్పుడు ఈఫలితాలపైనే... వీరందరి రాక ఆధారపడి ఉందని చెబుతున్నారు. కర్ణాటకలో బిజెపి అధికార పగ్గాలు చేపడితే... నేతలంతా పార్టీలో చేరేందుకు క్యూ కడతారని యోచిస్తున్నారు. ఇక బిజెపి కర్ణాటకలో ఓడిపోతే ఏంటి పరిస్థితి అన్న దానిపైనా చర్చ జరుగుతోంది. అక్కడ హంగ్ వచ్చినా... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా తెలంగాణలో బిజెపి వేగం తగ్గే అవకాశం ఉంటుందని అంచనా. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతే కొద్దిరోజుల పాటు రాష్ట్ర బిజెపిలోకి చేరికలు ఆగిపోయే పరిస్థితి ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఆ ప్రభావం ఎక్కువ రోజులు ఏమీ ఉండదని, రెండు,మూడు నెలలపాటు పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దత నెలకొంటుందని చెబుతున్నారు. కేంద్రంలో బిజెపిఅధికారంలో ఉన్నందున రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నాటికి తిరిగి పుంజుకునేందుకు అవకాశం ఉంటుందని కమలనాథులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ కర్ణాటకలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపడితే... రాష్ట్రంలో హస్తం పార్టీ కొంత మేరకు బలోపేతం అయ్యే అవకాశం ఉందని, పార్టీని వీడే వారి సంఖ్య తగ్గుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకవేళ హంగ్ వస్తే జెడీఎస్ కీలకం కానుంది. ఈసందర్భంగా ప్లాన్ బీని బిజెపి ప్రయోగించే అవకాశంఉందని ప్రచారం జరుగుతోంది. కర్నాటకలో ఎవరు అధికారంలోకి రానున్నారనే విషయంపై అన్ని పార్టీలు తమదైన వ్యూహాల్లో నిమగ్నమ య్యాయి. ఫలితం తమకు అనుకూలంగా వస్తే ఏంచేయాలి? ప్రతికూలంగా వస్తేఏం చేయాలో ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాయి. మెజారిటీ తమకే వస్తుందని కాంగ్రెస్ విశ్వాసం వ్యక్తం చేస్తుండగా, కింగ్ మేకర్ కాదు కింగ్ అవ్వాలని జెడీఎస్ ఉవ్విళ్లూరుతోంది. ఇక బిజెపి ప్లాన్స్ అంచనాలకు అందకుండా సాగుతున్నట్లు తెలుస్తోంది.

# ఇంటర్ అడ్మిషన్లకు షెడ్యూల్

విధించడమే కాకుండా గుర్తింపు రద్దుకూడా చేసే అవకాశాలను పరిశీలించనున్నట్లు నవీన్ మిత్తల్ అడ్మిషన్స్ షెడ్యూల్‌లో స్పష్టం చేశారు. అడ్మిషన్ తీసుకునే ప్రతి విద్యార్థి ఆధార్ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎస్సీ-15 శాతం, ఎస్టీ-10 శాతం, బీసీ-29 శాతం, పీహెచ్‌సీ-3 శాతం, ఎన్‌సీసీ, స్పోర్ట్స్-5 శాతం, ఎక్స్ సర్వీస్ మెన్-3 శాతం, ఈడబ్ల్యూఎస్-10 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని.. 33 శాతం బాలికలకు రిజర్వేషన్లను అమలు చేయాలని పేర్కొన్నారు.

**191 కాలేజీలకే గుర్తింపు ఇచ్చిన ఇంటర్ బోర్డు**

రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు ప్రతి ఏడాది కూడా ఇంటర్ బోర్డు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఈఏడాది కూడా ప్రస్తుతం అనుబంధ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. శుక్రవారం సాయంత్రం వరకు రాష్ట్రంలోని 191 ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు మాత్రమే ఇంటర్ బోర్డు గుర్తింపు ఇచ్చింది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కేవలం 12 జిల్లాల్లోని 191 ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు మాత్రమే ఇంటర్ బోర్డు గుర్తింపు ఇచ్చింది. రాష్ట్రంలో సుమారు 1500పైగా ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అనుబంధ గుర్తింపు కోసం ప్రతి ఏడాది దరఖాస్తు చేసుకుంటాయి. అయితే ఇప్పటి వరకు ప్రకటించిన 191 కాలేజీల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే 158 కాలేజీలు ఉన్నాయి. మిగిలిన 33 కాలేజీలు మరో 9 జిల్లాల్లో ఉన్నాయి. ఇప్పటి వరకు ఇంటర్ బోర్డు అనుబంధ గుర్తింపు ఇచ్చిన కాలేజీల వివరాలు. హైదరాబాద్-40, మేడ్చల్-81, రంగారెడ్డి-37, మహబూబ్‌నగర్-3, సూర్యాపేట్- 5, యాదాద్రి-2, నల్గొండ-11, కామారెడ్డి-5, నిజామాబాద్-4, జయశంకర్ భూపాలపల్లి-1, హన్మకొండ-1, కొమురంభీమ్ ఆసిఫాబాద్-1 కాలేజీలకు ఇంటర్ బోర్డు అనుబంధ గుర్తింపును ఇచ్చింది.

# నాటి గడీలే నేటి ఫాంహౌస్‌లు

పాల్పడి పరిహారం అర్హులైన వారికి మొత్తం అందకుండా సగమే ఇచ్చి మిగిత డబ్బులు బీఆర్ఎస్ నాయకులకు లబ్ధి చేకూరే విధంగా వ్యవహరించినట్టు ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విజిలెన్స్ లేదా సిఐడితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన పేదలకు భూమిపై హక్కు లేకుండా కుట్రలు చేసేటువంటి సోమేశ్‌కుమార్‌ను తక్షణమే చీఫ్ అడ్వైజర్ పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శకంర్, పీసీసీ అధికార మాజీ ప్రతినిధి పామెన భీంభరత్, చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, సీనియర్ నాయకులు రాచమళ్ల సిద్దేశ్వర్, రాంరెడ్డి,స్వామి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, వీరేందర్‌రెడ్డి, తమ్మలి మాణెయ్య, డిసిసి కార్యదర్శి యాలాల మహేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు పెంటారెడ్డి, నాయకులు పెంటయ్యగౌడ్, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, జయమ్మవెంకట్‌రెడ్డి, మల్లేష్, ఆశోక్ తదితరులు ఉన్నారు.

**ప్రాణహిత ప్రాణం తీసిన కేసీఆర్....**

రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేయడానికి గత కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ చేసిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రాణాన్ని సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే తీసివేశారన్నారు. కేవలం పదివేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రాణహితను పూర్తి చేస్తే మొదటి మూడు సంవత్సరాల్లో 17లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేదని, కమిషన్ల కోసం రీడిజైన్ చేసి 10ఏండ్లు కావస్తున్న ఈప్రభుత్వం తెలంగాణలో ఒక ఎకరానికి కూడా సాగునీరు అదనంగా ఇవ్వలేదని వివరించారు. రంగారెడ్డి జిల్లాకు జురాల నుంచి నీళ్లు ఇస్తామని కొన్నాళ్లు, పాకాల నుంచి ఇస్తామని మరికొన్నాళ్లు రంగారెడ్డి పాలమూరు ఎత్తిపోతల ద్వారా నీళ్లు ఇస్తామని,కూర్చి వేసుకుని అక్కడే ఉండి పనులు చేయిస్తానని చెప్పిన కెసిఆర్ పదేళ్లు కావస్తున్న కృష్ణ నుంచి రంగారెడ్డి జిల్లాకు చుక్క నీరు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోల ప్రాజెక్టు వద్ద మొదటి పంపు నిర్మాణమే ఇంకా కాలేదన్నారు.లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణ జరగలేదన్నారు.

# కొనుగోలు

మార్క్‌ఫెడ్‌ను రాష్ట్ర నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వం నియమించింది. 2022-23 యాసంగి సీజన్‌లో పండించిన జొన్న(హైబ్రిడ్) పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని మార్క్‌ఫెడ్ ఎండీని ఆదేశించింది. యాసంగి సీజన్‌లో ఎకరానికి సగటు దిగుబడిగా 5.16 క్వింటాళ్లు అంచనా వేసి ఆ మేరకు రైతులు పండించిన 65,494 మెట్రిక్ టన్నుల జొన్న పంటను మార్క్‌ఫెడ్ ద్వారాకొనుగోలు చేసేందుకు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల జారీ చేసింది. వీటి కొనుగోలుకు కావాల్సిన 219.92 కోట్ల రూపాయలకు రాష్ట్రప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వనుంది. తద్వారా రాష్ట్రంలోని ముఖ్యంగా ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, గద్వాల్ జిల్లాల పరిధిలో జొన్న పంటను పండించిన సుమారు లక్ష మంది రైతులకు సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయం వల్ల లబ్ది చేకూరనుంది.



కర్ణాటక ఎన్నికల ఇవిఎం బాక్సులను భద్రపరచిన దృశ్యం

# తెలంగాణలో ఏర్పాటు

అవగాహన ఒప్పందాన్ని పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్,తెలంగాణ రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్స్,ఎన్నారై ఆఫైర్స్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఆంతోని మెక్ కార్తీ మధ్య మంత్రి కెటిఆర్ సమక్షంలో జరిగింది. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు చేసే టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్‌ద్వారా హైదరాబాద్‌లోని బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగానికి అద్భుతమైన ఊతం లభిస్తుంది. ఈ రంగంలో హైదరాబాద్ నగరంలో మరిన్ని ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించనుంది. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ ప్రపంచంలో 70 దేశాలలో ఫైనాన్షియల్ మార్కెట్ రంగంలో కార్యకలాపాలను నిర్వహిస్తుంది. దాదాపు 190 దేశాలలోని తన ఖాతాదారులకు సేవలను అందిస్తుంది. తన విస్తృతమైన కార్యకలాపాలతో ప్రపంచంలోని ఫైనాన్షియల్ సేవా రంగంలో దిగ్గజ సంస్థగా లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ ఒకటిగా నిలిచింది. ఎంటయు సందర్భంగా ఐటీఈ అండ్ సీ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# ధరణి 'లాక్' ఎవరిచేతిలో?

కుమ్మక్కై భూములను ప్లాటుగా మార్చి చుట్టుపక్కల విక్రయిస్తున్నారన్నారు. ధరణి బ్రోకర్లను పెంచి పోషిస్తున్నట్లు న్యాయస్థానాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ధరణి భూ సమస్యలు అప్లికేషన్లు, వాటి స్టేటస్ వివరాలు బహిర్గం చేయాలన్నారు. ప్రభుత్వం వాటిని ఎందుకు దాస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలప్రజలు నివాస స్థలాలకు సంబంధించి స్వమిత్వ పథకం ఈ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు.

అన్ని సమస్యలపై బిజెపి పోరాటంచేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అవినీతి, అక్రమాలకు తావు లేని పాలనను తీసుకొస్తామన్నారు. ఈ ప్రభుత్వానికి కెసిఆర్ నడుపుతున్న స్టీరింగ్ నా చేతిలో ఉందని ఓఎంపి గతంలో వ్యాఖ్యానించాడు. అలా మజ్లీస్ పార్టీతో బిఆర్ఎస్ అంటకాగుతుందన్నారు. వందల కోట్లు కమాండ్ కంట్రోల్ రూం కట్టినా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో టెర్రరిస్టులను గుర్తించకుండా ఏం చేస్తున్నట్లని ప్రశ్నించారు. మధ్యప్రదేశ్ నుంచి ఏటిఎస్ వచ్చి చెప్పేదాక తెలంగాణ పోలీసులు గుర్తించరా అంటూ ప్రశ్నించారు. అధికారులు పాతబస్తీలో స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం అధికారుల మీద దాడులు జరుగుతున్నాయని, కానీ ప్రభుత్వం నుంచి మద్దతు లేదన్నారు. ముఖ్యమంత్రి బెడ్ రూంలో బుల్లెట్ ప్రూఫ్ గ్లాసులు పెట్టుకుంటారు, సచివాలయంలో పెట్టుకుంటారు, ప్రజల రక్షణ గురించి పట్టించుకో వడం లేదన్నారు. టెక్స్‌టైల్ పార్కు తెలంగాణ ప్రకటించి డ్రాఫ్టింగ్ తయారైనా రాష్ట్ర ప్రభుత్వంనుంచి అతీగతీ లేదన్నారు. ఎస్సీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు ఇద్దామనుకున్నా, అకౌంట్ల వివరాలు పంపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

# జెపిఎస్‌ల స్థానాల్లో కొత్తవారు!

పరిజ్ఞానం కలిగిన వారిని కొత్త సెక్రటరీలుగా తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని కలెక్టర్లను ఆమె ఆదేశించారు. గత 15 రోజులుగా విధులు బహిష్కరించిన జెపిఎస్‌లు కలెక్టరేట్లు,మండల పరిషత్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టారు. భద్రాద్రిలో శుక్రవారంనాడు ఏకంగా నదిలో దిగి క్రమబద్ధీకరణ చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం భద్రాద్రి రామయ్య సన్నిధికి వెళ్లి భద్రాద్రి సీతారాములకు వినతిపత్రం అందజేశారు.

# జుడీషియల్ కస్టడీ పొడిగింపు

మతి లభించింది. విచారణ అనంతరం మీడియా అడిగిన ప్రశ్నలకు సిసోడియా స్పందిస్తూ ప్రధాని మోడీ రాజ్యాంగాన్ని అవమానపరిచారని విమర్శించారు. ప్రధాని రాజ్యాంగాన్ని అనుసరించాలని సూచించారు. ఈ సందర్భంగా అమ్దన్‌దీప్ దాల్ జ్యుడీషియల్ కస్టడీని కూడా కోర్టు పొడిగించింది. సిబిఐ కేసులో మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు గురువారం తీర్పును రిజర్వ్ చేసిన సంగతి విదితమే.

# కింగ్ మేకర్ ఎవరో?

అధికారంలోని బిజెపి పక్షం మాత్రం 150 సీట్లకుపైగా సాధిస్తామని చెపుతోంది. మెజార్టీమార్కు 113 స్థానాలు సాధిస్తేనే ఏపార్టీ అయినా నేరుగా సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేసే సత్తా ఉంటుంది. లేనిపక్షంలో జెడిఎస్ పాత్ర ఇపుడు రాష్ట్రంలోమళ్లీ కీలకం అవుతుంది. హంగ్ అసెంబ్లీకి తావులేదని స్పష్టమైన మెజార్టీతో వస్తామని కాంగ్రెస్, బిజెపిలు రెండూకూడా ధీమాతోఉన్నాయి. పోలింగ్‌శాతం కూడా భారీ ఎత్తున నమోదయింది. 73.19 శాతంగా ఉంది. పోలింగ్‌పరంగా త్రిముఖపోటీ ఉందని నిపుణులుసైతం అంచనావేసారు. శనివారం సాయంత్రానికే మొత్తం నియోజకవర్గాలన్నింటా ఫలితాలు వెల్లడించేవిధంగా ఏర్పాట్లుచేసారు. రాష్ట్రవ్యాప్తంగా 36కేంద్రాల్లో ఓట్లలెక్కింపు జరుగుతుంది. ప్రతినియోజకవర్గం వారీగా రౌండ్లవారీగా ఓట్ల లెక్కింపు వివరాలను అందించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లుచేసింది. కర్ణాటకలో మళ్లీ బిజెపి ప్రభుత్వమే ఖాయం అన్న రీతిలో ప్రస్తుత సిఎం బసవరాజ్‌బొమ్మై, యెడియూరప్పలు ధీమాగా ఉన్నారు. ప్రధానిమోడీ నుంచి కేంద్ర మంత్రి అమిత్‌షాసైతం మళ్లీ అధికారం మాదేనని, 150సీట్లకు తగ్గకుండా వస్తాయని వెల్లడించారు. ఇదేక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ వ్యతిరేకత తమకు భారీ మెజార్టీని తెచ్చిపెడుతుందని ఆశిస్తోంది. 40శాతం కమీషన్ల ప్రభుత్వంఅంటూ ఎన్నికల్లోప్రచారంచేసి కొంతమేర ఆదరణను పెంచుకోగలిగిన ప్రధానప్రతిపక్షం రాహుల్‌గాంధీకి గుజరాత్‌కోర్టు శిక్షవిధించిన వైనం కూడా పార్టీపట్ల ప్రజల్లో సానుభూతిని పెంచిందని నిపుణులఅంచనా. అందువల్లనే తమకు 141స్థానాలకు మించి విజయం చేకూరుతుందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని చెపుతున్నారు.

# 'టైఅప్' లేదు.. ఖర్గే

జరపబోమని,భారీ మెజార్టీతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తున్నట్లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే చెప్పారు. తాముసాధించే సీట్ల సంఖ్య ఆధారంగా తామే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ఖర్గే చెప్పారు. అయితే ఆపరేషన్ లోటస్‌కు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి అధికారం చేపట్టడం అనేది బిజెపికి అలవాటేనని ఖర్గేచెప్పారు. ఫలితాల తర్వాత తాము ఒక నిర్ణయానికి వస్తామని ఆయన చెప్పారు. జెడిఎస్‌తో టైఅప్‌కోసం చర్చలు జరిపామన్నది అవాస్తవమని తాము ఇప్పటివరకూ ఎలాంటి చర్చలుజరపలేద న్నారు. కాంగ్రెస్‌పార్టీకే ఎగ్జిట్‌పోల్ సర్వేలుకూడా భారీ మొత్తంలో వస్తాయని చెప్పిన అంశాన్ని గుర్తుచేసారు. సంకీర్ణ కూటమి అవకాశాలను ఎగ్జిట్‌పోల్స్ తేల్చిచెప్పాయని అందువల్ల జెడిఎస్ కింగ్‌మేకర్ అయ్యే ఛాన్స్ తక్కువేనన్నారు. 2018లో బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చినా మెజార్టీకి తక్కువగా వచ్చింది. కాంగ్రెస్, జెడిఎస్ రెండూ కలిసి సంకీర్ణప్రభుత్వం ఏర్పాటుచేస్తే 14 నెలల తర్వాత బిజెపికి పార్టీలు ఫిరాయించడంతో కుప్పకూలిందని ఆయన గుర్తుచేసారు.

# 2 వారాల బెయిల్

ణంలో మంగళవారం ఇమ్రాన్‌ఖాన్‌ను పాక్ రేంజర్లు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇమ్రాన్ అరెస్ట్‌కు నిరసనగా ఆయన అభిమానులు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ఆయన్ని అరెస్ట్ చేయడం అక్రమమని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన్ని విడుదల చేయాలని ఆదేశించింది. ఇస్లామాబాద్ హైకోర్టును ఆశ్రయించి..అక్కడ జరిగే నిర్ణయానికి అనుగుణంగా వ్యవహరించాల్సిందిగా ఖాన్‌కు సుప్రీంకోర్టు సూచించింది. ఈ క్రమంలోనే హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

# 8 మందికి బెయిలు

రించేందుకు ఇడి సిద్ధమవడం తెలిసిందే. ఇందులో భాగంగా కీలక నిందితులుగా వున్న రేణుకా ఆమె భర్త డాక్యా నాయక్ వీరి బంధువులైన రాజేశ్వర్ నాయక్, గోపాల్ నాయక్, నీలేష్ నాయక్‌లను వారం రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు అనుమతించాలని ఇడి అధికారులు నాంపల్లి ఎంఎస్‌జె కోర్టును ఆశ్రయించారు. ఇదే విషయమై ఇంతకు ముందు ఇడి దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేయగా దీనికి సవరణలు చేసి తాజాగా మరో పిటిషన్‌ను ఇడి అధికారులు దాఖలు చేశారు. ఈడీ అధికారుల పిటిషన్‌పై ఎంఎస్‌జె కోర్టు ఐదుగురు నిందితులకు నోటీసులు జారీ చేసింది. కాగా మరోవైపు ఈ కేసులో తమకు కూడా బెయిల్ ఇవ్వాలని కోరుతూ మరో ఐదుగురు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఎ1గా వున్న ప్రవీణ్, ఎ2గా వున్న రాజ శేఖర్, ఎ4గా వున్న డాక్యా నాయక్, ఎ5గా వున్న రాజేశ్వర్ నాయక్‌తోపాటు మరోముద్దాయి బెయిల్‌పిటిషన్లు కోర్టులోదాఖలుచేశారు. కోర్టు విచారణవాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

**13-5-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
అష్టమి ఉ.08-05; తదుపరి నవమి తె.05-40
ధనిష్ఠ మ.12-55
వర్జ్యం రా.07-38 ల 09-07
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. స్వల్ప ధన లాభ సూచనలున్నాయి.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మిథునం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. క్రయ-విక్రయాలు లాభం.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది. శుభ కార్య చర్చలు వాయిదా.

**ధనుస్సు:** వ్యాపారులకు లాభాలుంటాయి. మానసిక ఒత్తిడి ఉంటుంది.

**మకరం:** వాహన యోగం. ఉద్యోగులకు ఉన్నతాధికారుల ప్రశంసలు లభిస్తాయి.

**కుంభం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు విషయాలు సానుకూలం.

**మీనం:** ఉన్నతాధికారం లభిస్తుంది. వ్యాపారులకు పోటీ ఎక్కువవుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:12/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 845214
2nd Prize Rs.7000/- 13039
3rd Prize Rs.3500/-
01687 14884 28670 40997 42611
43867 50245 56926 82888 94213
4th Prize Rs.200/-
0556 0719 1460 1466 4242 4291 4326
4832 9386 9993
5th Prize Rs.100/-
0168 1896 3705 5651 5889 5939 6005
6157 6897 6988
6th Prize Rs.50/-
0047 1541 2562 3967 5698 7281 8868
0074 1584 2655 4107 5746 7506 9066
0230 1619 2714 4115 5849 7507 9210
0248 1706 2745 4295 5863 7521 9352
0297 1790 2809 4395 6153 7543 9412
0306 1805 2836 4510 6385 7680 9446
0536 1865 3303 4600 6567 7932 9546
0576 2023 3350 4684 6632 7962 9615
0653 2084 3365 4704 6634 7981 9711
0694 2174 3502 4712 6703 8242 9715
0807 2225 3531 5082 6785 8395
0834 2326 3696 5243 6843 8408
0901 2347 3733 5384 6856 8652
1348 2352 3857 5535 7089 8658
1383 2536 3924 5609 7142 8706

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 247956
2nd Prize Rs.7000/- 45480
3rd Prize Rs.3500/-
12695 16545 31939 43977 58482
61456 64321 74032 93996 98775
4th Prize Rs.200/-
0412 1781 3247 5167 5542 7053 7119
7442 9252 9897
5th Prize Rs.100/-
0972 1681 1940 4973 5741 5880 6522
7756 8052 9422
6th Prize Rs.50/-
0053 1624 3431 4651 6076 7385 9418
0151 1714 3473 4760 6308 7597 9427
0215 1937 3491 4824 6473 7666 9508
0256 2060 3535 4853 6570 7883 9549
0300 2067 3819 4986 6605 8028 9573
0447 2525 3921 5058 6690 8112 9580
0562 2549 3933 5176 6712 8119 9585
0584 2578 4197 5253 6754 8221 9634
0793 2673 4270 5361 6896 8498 9891
0959 2816 4338 5499 7011 8629 9941
0977 2937 4360 5667 7245 8812
1435 3067 4432 5714 7257 8997
1489 3166 4469 5796 7318 9020
1491 3172 4479 6008 7360 9239
1577 3202 4503 6017 7379 9375

## ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:12/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 329528
2nd Prize Rs.7000/- 25206
3rd Prize Rs.3500/-
07743 08973 12408 15771 32555
36149 37663 37963 65987 86413
4th Prize Rs.200/-
3719 3942 4052 4127 4676 5018 5124
6649 7934 8557
5th Prize Rs.100/-
0880 1245 1646 2931 3391 3544 5386
7295 8789 9559
6th Prize Rs.50/-
0004 1361 2423 3872 5957 7375 8873
0125 1374 2493 3939 5967 7541 8971
0184 1428 2585 4122 6161 7569 9017
0225 1432 2788 4236 6288 7582 9051
0312 1433 2830 4361 6294 7647 9186
0494 1443 2883 4451 6404 7666 9392
0536 1471 3000 4773 6522 7783 9393
0709 1585 3088 4792 6590 7856 9849
0787 1658 3325 4870 6630 7904 9873
0953 1710 3428 4959 6673 8542 9877
0995 1914 3460 4985 6723 8582
1071 2147 3562 4995 6813 8717
1136 2151 3618 5014 6903 8755
1209 2166 3713 5331 6962 8818
1266 2390 3752 5445 7267 8866

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 115835
2nd Prize Rs.7000/- 71419
3rd Prize Rs.3500/-
14944 14984 21453 33666 44167
55003 72831 82547 88153 92506
4th Prize Rs.200/-
1317 1529 1606 2660 2699 3209 4013
4354 5127 7915
5th Prize Rs.100/-
0176 0484 0801 4062 6488 7610 8891
9093 9409 9933
6th Prize Rs.50/-
0140 1863 3269 4327 5291 6843 9061
0195 2102 3297 4343 5312 7002 9313
0370 2249 3318 4557 5322 7006 9330
0578 2271 3354 4608 5477 7319 9363
0752 2480 3543 4616 5533 7547 9398
0838 2575 3552 4642 5739 7564 9560
0938 2622 3554 4660 5777 7879 9648
0939 2664 3879 4702 5890 7890 9805
1072 2676 4079 4787 5938 7948 9819
1140 2696 4201 4842 5994 8058 9901
1276 2703 4235 4884 6217 8136
1279 2844 4249 4991 6228 8187
1345 2942 4281 5102 6389 8215
1614 3032 4282 5114 6504 8705
1749 3135 4295 5180 6755 8910

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:12/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 541263
2nd Prize Rs.7000/- 57828
3rd Prize Rs.3500/-
08786 27448 46087 46190 47117
54517 61661 83350 97360 99943
4th Prize Rs.200/-
0053 0489 1129 1227 2077 2488 3669
3835 5551 8314
5th Prize Rs.100/-
1175 1199 3267 5034 5840 6917 7909
8053 8667 9663
6th Prize Rs.50/-
0167 1081 2943 4694 6409 7816 9416
0202 1160 2956 4696 6498 7826 9423
0329 1349 3040 4738 6609 7905 9617
0346 1575 3096 4797 6657 7944 9636
0388 1699 3184 4881 6663 8128 9677
0431 1937 3459 5095 6885 8198 9770
0488 2063 3463 5397 7041 8286 9775
0497 2087 3495 5416 7071 8396 9791
0566 2386 3651 5435 7073 8399 9806
0575 2403 3746 5455 7116 8727 9927
0590 2595 3847 5486 7342 9203
0688 2652 3881 5546 7372 9205
0900 2768 3999 5793 7513 9277
0907 2870 4241 6100 7639 9309
0979 2901 4263 6184 7802 9381

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 173487
2nd Prize Rs.7000/- 13219
3rd Prize Rs.3500/-
01824 14195 19659 30633 30650
34022 39078 63159 68225 88666
4th Prize Rs.200/-
0109 0142 0247 2713 2839 4169 6699
7625 7844 9394
5th Prize Rs.100/-
0470 0954 0955 3068 3234 4344 4964
6663 7639 8117
6th Prize Rs.50/-
0024 2213 3421 4899 6867 7927 9225
0051 2286 3453 4943 6893 7942 9252
0186 2318 3484 5006 7164 7994 9282
0296 2345 3532 5020 7198 8047 9317
0397 2499 3793 5041 7210 8433 9578
0455 2819 3869 5414 7239 8448 9605
0558 2876 3886 5425 7351 8506 9607
0959 2907 3892 5659 7596 8511 9649
1164 3084 3918 5666 7634 8522 9762
1267 3168 3936 5834 7643 8583 9785
1532 3254 3948 6029 7746 8731
1562 3261 3987 6274 7764 8899
1574 3318 4153 6400 7776 8921
2110 3333 4330 6482 7787 8959
2122 3343 4533 6608 7893 9095

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:12/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 866426
2nd Prize Rs.7000/- 84031
3rd Prize Rs.3500/-
09467 10105 19680 35472 37171
53637 69201 72542 78167 83568
4th Prize Rs.200/-
2395 2664 4110 4931 5377 6112 6770
6794 7412 7433
5th Prize Rs.100/-
0007 0786 2166 3520 4657 5930 6595
7739 8664 9559
6th Prize Rs.50/-
0159 1545 2630 3934 5825 6877 8689
0353 1568 2729 4114 6064 7047 8987
0484 1670 2815 4362 6103 7146 9216
0766 1700 2922 4611 6117 7225 9308
0960 1713 3027 4635 6276 7273 9427
1069 1720 3070 4975 6391 7274 9620
1187 1723 3326 5089 6447 7706 9622
1192 1989 3500 5138 6573 7862 9830
1206 1990 3724 5151 6575 7905 9904
1318 2098 3738 5308 6607 8174 9948
1336 2110 3773 5395 6642 8176
1401 2182 3784 5562 6667 8219
1422 2412 3795 5658 6692 8375
1476 2439 3910 5711 6752 8501
1515 2490 3915 5808 6845 8521

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 781918
2nd Prize Rs.7000/- 35333
3rd Prize Rs.3500/-
14461 18741 32700 39427 46205
59563 79071 91298 91645 98558
4th Prize Rs.200/-
0316 1591 4009 4507 4794 5510 6591
7239 8626 8672
5th Prize Rs.100/-
1745 4104 4271 6715 6755 6900 7630
8584 8798 8947
6th Prize Rs.50/-
0025 1073 2809 3883 5331 6844 8004
0057 1087 2861 3995 5355 6884 8255
0135 1543 2907 4126 5544 7032 8300
0330 1580 2922 4147 5771 7074 8530
0401 1595 2951 4266 5835 7131 8806
0402 1641 2958 4328 5843 7255 9119
0418 1761 3000 4606 5973 7321 9238
0442 1780 3172 4639 5982 7432 9273
0491 2014 3274 4834 5997 7458 9729
0517 2318 3310 4862 6246 7483 9897
0706 2338 3689 4914 6329 7604
0819 2460 3737 5004 6455 7663
0848 2585 3740 5105 6519 7680
0858 2596 3766 5213 6690 7851
0966 2661 3843 5261 6795 7945

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:12/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 743728
2nd Prize Rs.7000/- 34344
3rd Prize Rs.3500/-
35342 47048 53278 57188 66181
74763 89210 94217 95962 96786
4th Prize Rs.200/-
0219 2820 2829 5421 5632 5641 8116
8603 9158 9212
5th Prize Rs.100/-
1291 2392 2809 3833 3961 5268 5408
6384 8169 8618
6th Prize Rs.50/-
0530 1908 3653 5068 6780 7895 9514
0559 1911 3690 5086 6828 7900 9552
0646 1920 3822 5104 6867 7994 9562
1057 2178 3847 5359 7024 8027 9591
1068 2290 3937 5548 7205 8296 9639
1351 2413 3992 5571 7208 8351 9752
1355 2485 4117 5640 7301 8520 9800
1390 2674 4282 5829 7361 8747 9910
1426 2933 4295 5922 7375 8892 9987
1513 3063 4466 6031 7384 8999 9995
1523 3104 4606 6117 7421 9137
1545 3228 4681 6146 7456 9341
1577 3255 4760 6209 7777 9378
1785 3333 4853 6403 7835 9391
1885 3574 4973 6472 7844 9500

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 945124
2nd Prize Rs.7000/- 35819
3rd Prize Rs.3500/-
01954 18731 22738 34672 46354
52624 72469 77629 88205 96630
4th Prize Rs.200/-
1645 1983 2191 2557 4741 6611 7545
7725 7936 8532
5th Prize Rs.100/-
1418 1834 2583 4086 4692 4979 6079
7041 8904 9055
6th Prize Rs.50/-
0031 1699 2881 4467 5987 7057 8784
0129 1729 2991 4703 6098 7136 8803
0269 1835 3016 4707 6255 7279 8946
0616 1847 3140 4880 6407 7281 9065
0620 1849 3143 5085 6489 7283 9199
0776 2168 3456 5173 6572 7307 9281
0790 2230 3750 5230 6579 7467 9440
0791 2459 3825 5259 6624 7692 9480
0851 2534 3828 5274 6681 8023 9831
0861 2566 3868 5300 6682 8095 9927
1142 2660 4071 5380 6688 8202
1245 2665 4148 5452 6738 8249
1425 2721 4244 5541 6761 8371
1428 2825 4394 5556 6931 8514
1534 2833 4464 5587 6941 8739

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:12/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 638841
2nd Prize Rs.7000/- 51183
3rd Prize Rs.3500/-
16606 27101 27519 38116 49247
51914 62705 73310 84690 95436
4th Prize Rs.200/-
0363 1346 1987 2702 3850 5303 6228
6562 6629 7743
5th Prize Rs.100/-
0249 1696 2195 2801 2955 3361 4042
5284 6715 7266
6th Prize Rs.50/-
0086 1347 3111 4954 6114 7272 8445
0216 1447 3133 5098 6138 7318 8539
0359 1459 3440 5132 6142 7354 8540
0388 1835 3537 5197 6244 7415 9026
0415 1984 3628 5391 6267 7665 9082
0479 2015 4004 5473 6336 7794 9186
0737 2062 4074 5479 6370 7884 9225
0927 2074 4089 5675 6508 7977 9281
0961 2236 4140 5754 6642 8076 9353
0992 2274 4177 5767 6674 8101 9607
1006 2403 4305 5820 6703 8134
1033 2490 4603 5880 6787 8355
1049 2503 4619 5957 7127 8383
1103 2644 4850 5991 7205 8392
1193 2856 4863 6006 7229 8422

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 315918
2nd Prize Rs.7000/- 59713
3rd Prize Rs.3500/-
15523 26539 37739 48188 59158
61956 72611 83665 94242 94872
4th Prize Rs.200/-
0260 0637 1082 3204 4936 5623 7607
8578 9049 9435
5th Prize Rs.100/-
0500 3043 3329 3740 3809 4291 4593
6819 7966 8416
6th Prize Rs.50/-
0011 1523 2920 4455 6170 8176 9421
0071 1752 3037 4494 6604 8325 9429
0144 1820 3046 4689 6642 8559 9519
0251 1822 3124 4960 6678 8630 9599
0521 1858 3149 5122 6681 8721 9614
0567 1939 3185 5184 6735 8735 9615
0671 2065 3259 5243 6967 8886 9654
0754 2215 3378 5259 6978 8917 9705
0758 2242 3438 5343 6989 8920 9741
0770 2248 3586 5432 7091 9113 9865
1006 2375 3835 5498 7529 9233
1009 2672 3870 5592 7636 9247
1066 2736 3972 5608 7824 9339
1178 2783 4059 5618 7835 9350
1248 2880 4203 6038 8023 9391

సాహితి గత వారంలోని పై చిత్రాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 102 పేజీలు : 10+4 వెల : 6.50



ఖమ్మం జిల్లా ఆసుపత్రికి బిఎఫ్‌హెచ్ఐ గుర్తింపు 6లో

ఖానాపురంలో పంచాయతి కార్యదర్శి ఆత్మహత్య 7లో


## లిక్కర్ స్కాం

### సిసోడియా జుడీషియల్ కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ, మే 12:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సిబిఐ, ఇడి దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా సిబిఐ కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని కోర్టు పొడిగించింది. జూన్ 2 వరకు కస్టడీని పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇడి విచారిస్తున్న ఎక్సైజ్ కేసులో జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో సిసోడియాను అధికారులు శుక్రవారం రౌస్ అవెన్యూ కోర్టుకు తీసుకొచ్చారు. కోర్టుఎదుట హాజరుపరిచే సందర్భంలో తన న్యాయవాది ఇర్షాద్‌ఖాన్‌తో సమావేశానికి సిసోడియాకు అను ≫2



## ఇమ్రాన్‌ఖాన్‌కు 2 వారాల బెయిల్

### ఇస్లామాబాద్ హైకోర్టు ఆదేశం

**ఇస్లామాబాద్, మే 12:** అల్ ఖదీర్ ట్రస్ట్ కేసులో పాకిస్థాన్ మాజీప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్(పిటిఐ) పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్‌కు ఊరట లభించింది. ఈ కేసులో ఇస్లామాబాద్ హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం ఆయనకు రెండు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. విచారణ సందర్భంగా కోర్టు వద్దకు ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. భారీ బందోబస్తు మధ్య ఆయన్ని కోర్టులో హాజరుపరిచారు. ద్విసభ్య ధర్మాసనం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇదేకేసులో ఇదేకోర్టు ప్రాంగ ≫2

## పరీక్షపత్రం లీకేజి కేసులో మరో 8 మందికి బెయిలు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మరో ఐదుగురు నిందితులకు నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. దీంతో ఈ కేసులో బెయిలు లభించినవారి సంఖ్య ఎనిమిదికి చేరింది. ఈ కేసులో ఎఈ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజిలో కీలక నిందితురాలుగా వున్న రేణుకాతో పాటు ప్రశాంత్, రమేష్‌లకు నాంపల్లి కోర్టు ఇదివరకే బెయిలు మంజూరు చేయడం తెలిసిందే. ఇందులో రేణుక గురువారం విడుదలవగా ప్రశాంత్, రమేష్‌లు శుక్రవారం నాడు విడుదలయ్యారు. కాగా ఇదే కేసులో నీలేష్ నాయక్, కెత్వావత్ శ్రీనివాస్, రాజేందర్ నాయక్‌తో పాటు మరో ఐదుగురికి నాంపల్లి కోర్టు శుక్రవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ పొందిన వారంతా ప్రతీ సోమవారం, బుధవారం, శుక్రవారం సిట్ ఎదుట విచారణకు హాజరు కావాలని, పోలీసుల విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. 50వేల రూపాయల పాస్‌పోర్టుతోపాటు పూచీకత్తు సమర్పించాలని, పాస్‌పోర్టులను పోలీసులకు ఇవ్వాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది.

**ఐదుగురు నిందితుల కస్టడీ కోసం ఇడి పిటిషన్**

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో ఐదుగురు నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు అనుమతించాలని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) అధికారులు శుక్రవారం నాడు నాంపల్లి కోర్టులో మరోసారి పిటిషన్ దాఖలుచేశారు. ఈ కేసులో మనీలాండరింగ్‌కోణంలో విచా ≫2



## కింగ్ ఎవరో!

# కింగ్ మేకర్ ఎవరో?

### కన్నడ నేతల భవిష్యత్తు తేలేది నేడే

### 36 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు

### సాయంత్రానికే మొత్తం ఫలితాల వెల్లడి

**బెంగళూరు,మే 12:** ఓట్లపోలింగ్ పూర్తయిన కర్ణాటక అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్లలెక్కింపునకు సర్వం సిద్ధం అయింది. మొత్తం 224 నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థుల జాతకాలన్నీ ఇవిఎంలలో నిక్షిప్తం అయ్యాయి. ప్రచారంలో పోటాపోటీగా నిలిచిన కాంగ్రెస్, బిజెపిలమధ్యనే పోటీ నెలకొంటూంటే జెడిఎస్ కింగ్‌మేకర్ అవుతామన్న ధీమాతో ఉంది. కింగ్‌మేకర్‌కాదు మేం కింగ్‌లుగానే ఉంటామని జెడిఎస్ అధినేతలుచెపుతున్నా వాస్తవానికి అంతగా లేదని తెలుస్తోంది. ప్రధానపోటీ అంతా కూడా కాంగ్రెస్ బిజెపిల మధ్యనే కొనసాగుతోంది. 140 స్థానాలకుపైబడి తమకు వస్తాయని కాంగ్రెస్ అధినేతలు ఘంటాపథంగా చెపుతున్నారు. ఎగ్జిట్‌పోల్ సర్వేలు తప్పని మాకు అంతకంటే ఎక్కువ సర్వేలు వస్తాయని కెపిసిసి చీఫ్ డికెశివకుమార్ చెపుతుంటే ≫2

### జెడిఎస్‌తో ఎలాంటి 'టైఅప్' లేదు.. ఖర్గే



**న్యూఢిల్లీ, మే 12:** కర్ణాటక ఎన్నికల ఫలి తాలువెలువడటానికి ఒక రోజు ముందే కాంగ్రెస్ తనపంథానుస్పష్టం చేసింది. జెడిఎస్ మరే ఇతర పార్టీతోను చర్చలు ≫2

### కర్ణాటక ఫలితాలపై

## రాష్ట్ర నేతల్లో ఉత్కంఠ

మెజారిటీ వస్తే సరే లేకున్నా అధికారం..

కింగ్ మేకర్ కాదు కింగే అంటున్న జెడిఎస్ 2లో



### జొన్నపంట ప్రభుత్వమే

# కొనుగోలు

### - సిఎం కెసిఆర్ ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** రాష్ట్రంలో జొన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ప్రస్తుత యాసంగి సీజనులో తెలంగాణలో పండించిన జొన్న పంటను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. యాసంగి వ్యవసాయ సీజన్‌లో పండించిన జోన్న పంటను రైతుల నుంచి కనీస మద్దతు ధరలు చెల్లించి పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుక్రవారంనాడు ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ మేరకు ≫2

### గుర్తింపు ప్రక్రియ పూర్తి కాకుండానే

# ఇంటర్ అడ్మిషన్లకు షెడ్యూల్

**15 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు**

**జూన్ 1 నుంచి క్లాసులు ప్రారంభం**

**షెడ్యూల్ విడుదల చేసిన ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్**

**ఇప్పటి వరకు గుర్తింపు ఇచ్చింది 191 కాలేజీలకే**

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు గుర్తింపు ప్రక్రియ పూర్తి కాకముందే ఇంటర్ బోర్డు అడ్మిషన్లకు షెడ్యూల్‌ను జారీ చేసింది. శుక్రవారం సాయంత్రం వరకు ఇంటర్ బోర్డు రాష్ట్రంలోని 12 జిల్లాల్లో కేవలం 191 ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు మాత్రమే అనుమతి ఇచ్చింది. ఇంటర్‌బోర్డు ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు ఇవ్వాల్సిన అనుబంధ గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయకుండానే రాష్ట్రంలో ఇంటర్ అడ్మిషన్లకు షెడ్యూల్‌ను జారీచేసింది. ఈ నెల 15 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను తీసుకోవడానికి షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శుక్రవారం జారీ చేశారు. జూన్ 30వరకు మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించడానికి అనుమతి ఇచ్చారు. జూన్ 1నుంచే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులను ప్రారంభించనున్నట్టు షెడ్యూల్‌లో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, గురుకులాలు, మోడల్ స్కూల్, కేజీబీవీలు, కంపోజిట్ కాలేజీలు అన్ని కూడా ఈ షెడ్యూల్‌ను అమలు చేయాలని నవీన్ మిత్తల్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఆయా కాలేజీల్లో ఎన్ని సెక్షన్లకు అనుమతి ఉంది.. ఎన్ని సీట్లకు అనుమతి ఉందనే విషయాన్ని కాలేజీ ఎంట్రన్స్‌లోస్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ కూడా ఆయా కాలేజీలు ఏఏ కోర్సులో ఎంత మంది చేరారు.. ఇంకా ఎన్ని సీట్లు ఖాళీ ఉన్నాయో తప్పకుండా రాయాలని సూచించారు. కాలేజీలు ప్రతి సెక్షన్‌లో 88మందికి మించి అడ్మిషన్లు తీసుకోరాదని స్పష్టంచేశారు. అదనపు సెక్షన్లకు అనుమతి తీసుకున్న తరువాతనే అడ్మిషన్లను చేపట్టాలని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిం చిన కాలేజీలకు పెనాల్టీలను ≫2

# ధరణి 'లాక్' ఎవరిచేతిలో?

### ఆ స్కీం పేరుతో భూ అక్రమాలకు పాల్పడుతున్న సర్కార్

### ప్రజలకు పెరిగిపోతున్న సమస్యలు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజం



**హైదరాబాద్, మే 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన ధరణి లాకింగ్, అన్ లాకింగ్ ప్రగతి భవన్‌లో ఉందా? ఎవరి చేతిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోమాట్లాడారు. ధరణి పేరుతో ప్రభుత్వ భూ అక్రమాలకు పాల్పడుతుందన్నారు. భూ సమస్యలకు సర్వరోగ నివారణిగా తెచ్చిన ధరణి పోర్టల్‌లో భూ సమస్యలు తగ్గకపోగా పెరిగాయన్నారు. ధరణి సమస్యలను ఒకప్పటిలా స్థానిక అధికారులు తీర్చలేదని పరిస్థితి ఉందన్నారు. ధరణితో ప్రజలు రైతులు అనేక కొత్త రకాల భూ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ధరణి సమస్యలపై దాదాపు 10లక్షల దరఖాస్తులు అధికారుల వద్ద, ప్రగతి భవన్ ముందు పెండింగ్‌లో ఉన్నాయంటే సమస్య తీవ్ర ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు.

పాసు పుస్తకాల్లో నమోదైన తప్పులను సరిదిద్దడానికి సరైన అప్షన్లు, మ్యాడ్యుల్‌లు లేవన్నారు. నిమిషాల వ్యవధిలో మ్యూటేషన్లు జరుగుతుందని, అంత పారదర్శకంగా ఉందని, అవినీతి అక్రమాలు ఉండవని ముఖ్యమంత్రి పదేపదే చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. గతంలో కంటే భూ సమస్యలు పెరిగాయన్నారు. ఒకప్పుడు గ్రామ స్థాయిలో పరిష్కారమయ్యే భూ సమస్యలు, ఈ రోజు ప్రగతి భవన్ చేతిలో ఉందన్నారు. ధరణి పేరుతో అక్రమాలు, దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. ధరణి పేరుతో రెవెన్యూ వ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. వేలాది ఎకరాల భూములను బినామీ కంపెనీలకు, రియల్ ఎస్టేట్ అనుచరులకు దోచి పెట్టడం వాస్తవంకాదా అన్నారు. ధరణి ప్రజల కోసంకాదు, ప్రభుత్వంలో ఉన్న గులాబి నాయకుల కోసం తెచ్చినట్లు ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ≫2



శుక్రవారం లండన్‌లో మంత్రి కెటిఆర్ సమక్షంలో స్టాక్ ఎక్స్ఛేంజి గ్రూప్ ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

### టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్

# తెలంగాణలో ఏర్పాటు

### లండన్ స్టాక్‌ఎక్ఛేంజి గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహణ

### మంత్రి కెటిఆర్ సమక్షంలో ఒప్పందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే12:** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటన విజయవంతంగా ప్రారంభమైంది. హైదరాబాద్ నగరంలో టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని ఏర్పాటు చేసేందుకు లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ (ఎల్ఎస్ఇజి) ముందుకు వచ్చింది. ఈ కేంద్రం ఏర్పాటు ద్వారా సుమారు 1000 మందిని ఈ సంవత్సరాంతానికి నియమించుకోనున్నట్లు సంస్థ తెలిపింది. మంత్రి, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ సిఇఒ ఆంతోనిమేక్ కార్తీతో జరిగిన సమావేశం అనంతరం ఓ ప్రకటన వెలువడింది. హైదరాబాద్‌లో టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు సంబంధించిన ఒక ≫2

### డ్యూటీలకు రాని జెపిఎస్‌ల

# స్థానాల్లో కొత్తవారు!

### ప్రభుత్వ కీలక నిర్ణయం

### వెంటనే జాబితా పంపాలని ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే12:** జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు (జెపిఎస్) అంశంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విధులకు హాజరైన వారి జాబితాను శనివారం మధ్యాహ్నం 12 గంటల లోగా పంపించాలని జిల్లా అధికారులను ఆదేశించింది. సమ్మె విరమించని వారితో ఇక నుంచి ఎలాంటి సంబంధం ఉండబోదని స్పష్టం చేసింది. విధులకు హాజరుకాని వారి స్థానాల్లో కొత్తవారిని తాత్కాలిక కార్యదర్శులుగా నియమించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గతంలో జెపిఎస్ పరీక్ష రాసిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించింది. ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె కొనసాగుతోంది. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అనధికార గైర్హాజరు నేపథ్యంలో ప్రత్యామ్యాయ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. 13వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోగా విధులకు హాజరైన సెక్రటరీల జాబితా పంపాలని జిల్లా కలెక్టర్లను, డిపిఓలను ఆదేశించారు. సెక్రటరీలు విధుల్లో చేరకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సిఎస్ సూచించారు. ఏ గ్రామంలోనైతే సెక్రటరీ విధులకు హాజరు కాలేరో సదరు సెక్రటరీల స్థానంలో అదే గ్రామానికి చెంది డిగ్రీ పూర్తి చేసి, కంప్యూటర్ ≫2

# నాటి గడీలే నేటి ఫాంహౌస్‌లు



చేవెళ్ల నియోజకవర్గంలో పాదయాత్రచేస్తున్న భట్టి విక్రమార్క

### తెలంగాణలో సీలింగ్ యాక్ట్ అమల్లో ఉందా, లేదా?: సిఎల్పీనేత భట్టి విక్రమార్క

**షాబాద్, మే 12. ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఫాంహౌస్‌ల పేరిట నాటి గడీల పునర్నిర్మాణం జరుగుతుందని, ఇది తెలంగాణ పునర్నిర్మాణం ఎట్లా అవుతుందని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క సిఎం కెసిఆర్‌ను ప్రశ్నించారు. శుక్రవారం పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డితో కలిసి సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పాల్గొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం హైతాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... సిఎం కెసిఆర్‌ను మోడల్‌గా తీసుకున్న ఆయన తాబేదారులైన ఎమ్మెల్యే వారి నియోజకవర్గాల్లో వందల ఎకరాల్లో ఫాంహౌస్‌లో పేరిట గడీలు నిర్మాణం చేసుకుని విలాసవంతమైన భవనాలు నిర్మించుకోవడాన్ని చూస్తుంటే.... రాష్ట్రంలో భూసంస్కరణ చట్టం, సీలింగ్ యాక్ట్ అమలులో ఉందా? లేదా? ప్రశ్నార్థకంగా మారిందా అన్న అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హైతాబాద్ మండలం చందన్‌వెల్లిలో పేద ప్రజలు సాగు చేసుకోవడానికి సుమారు లక్ష కోట్ల రూపాయలు విలువైన రెండు వేల ఎకరాల భూములను పంపిణీ చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెజ్ పేరిట ఆ భూములను తిరిగి వెనక్కి తీసుకుని భూమిలేని పేదలుగా మార్చిందని మండిపడ్డారు. గ్రేటర్ హైదరాబాద్‌చుట్టూ అనేక గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు పంపిణీచేసిన లక్షలఎకరాల భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం సెజ్‌ల పేరిట సంపన్నులకు కట్టబెట్టేందుకు బలవంతంగా తీసుకోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

సిఎం కేసిఆర్ దండం పెడుతున్న మీరు ఎవరికి ఏం చేయాల్సిన అవసరం లేదని, గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిన భూములను వాళ్లకు వదిలేస్తే అదే మీరుచేసే మేలుఅని, ఆ భూముల పైన వాళ్లు, వాళ్ల తరాలు బతికే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి భూసంపద ఇచ్చిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూమి విలువ ప్రస్తుతం ఎంతోఉందో కూడా తెలియని అమాయకులైన ప్రజలను బెదిరించి భూములు గుంజుకోవద్దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంపద దోపిడి చేస్తున్న సిఎం కుటుంబమే వెలిగిపోతుందని, నాలుగు కోట్ల ప్రజలు రాజ్యహింసలో నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చందన్‌వెల్లి గ్రామంలో సెజ్ పేరిట సేకరించిన రెండువేల ఎకరాల్లో అధికార పార్టీ నాయకులు, అధికారులు కుమ్మకై రెవెన్యూ రికార్డులను మార్చి అవకతవకలకు ≫2

వార్త

మార్పు చెందడానికి మార్గాలు లేని రాజ్యం జీవన వనరులు లేని రాజ్యం వంటిది.

-ఎడ్మండ్ బర్క్

# 'కల్తీ'కి కాపలాదారులెవరు?

ప్రజాసంక్షేమమని పదేపదే చెప్పుకునే పాలక పెద్దలు కల్తీ వల్ల జరుగుతున్న అరిష్టాలు, అనర్థాలు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దేశవ్యాప్తంగా కేవలం ఈకల్తీ కారణంగానే కోట్లాదిమంది రోగపీడితులు అవుతున్నారు. యేడాదికి లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. ఇంకొందరు ఏళ్ల తరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అయినా ఎందుకోఏమోకానీ ఈ కల్తీని అరికట్టే విషయంలో పాలకులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనే విమర్శలు ఏనాటినుంచో ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయస్థితి నుండి కాపాడే మందుల్లో కల్తీ. అదేకాదు పౌష్టికా హారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ ఇదీఅదీ అనకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. రానురాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదంవాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. ఒకరకంగా చెప్పా లంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటిని విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. మరొకపక్క దీనిని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయలు ప్రజాధనం వ్యయంచేసి పెద్దసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, అధికారులు కానీ ఈకల్తీని నిరోధించలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారేతప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మక పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఇది ఎక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. ఇక్కడా, అక్కడా అని తేడా లేకుండా అన్ని పట్టణాల్లోనూ, నగరాల్లోనూ చివరకు కేంద్రమంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం కల్తీ నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. క్షయ, కేన్సర్ వంటి రోగాలకుగురై కోలుకోలేక ఆర్థికంగా చితికిపోయి కృంగికృశించిపోతున్నారు. వ్యవసాయానికి మూలమైన నకిలీ నాసిరకం విత్తనాలు ఆ రంగాన్నే అతలాకుతలం చేస్తున్నాయి. పోలీసులు పట్టుకొని కేసులు పెడుతున్నారు. అయినా ఇది ఆగడం లేదు. ఇక నకిలీ మందులు విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ముప్పైశాతం వరకు డిస్కౌంట్ పేరుతో పెద్దపెద్ద బోర్డులు పెట్టి నాసిరకం మందులు అమ్మే కార్యక్రమం దక్షిణభారతదేశంలో విపరీతంగా పెరిగిపోయినట్లు వార్తలు అందుతున్నాయి. అప్పుడప్పుడు ఈ నాసిరకం నకిలీ మందులు పట్టుబడుతున్నా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. అంతేకాదు విదేశాలకు ఎగుమతి చేస్తున్న మందుల్లో కూడా నాణ్యతాలోపాలు బయటపడడంతో దేశప్రతిష్ట మసకబారిపోతున్నది. ఇక నిరుపేదల నుండి కోటీశ్వరుల వరకు నిత్యం వాడే టీ,కాఫీపొడుల్లో కూడా కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా దాదాపు నలభైకోట్ల కిలోలకు పైగా టీ,కాఫీ పొడులు వాడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో మూడు, నాలుగు కోట్ల కిలోలు ఉన్నట్లు అధికారవర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇందులో భారీ ఎత్తున కల్తీ జరుగుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా వాడేసిన టీపొడిని సేకరించి తూకం బాగా వచ్చేందుకు ఏకంగా ఇనుపరజను కలుపుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇవేమీ కొత్త విషయాలు కాదు. అప్పుడప్పుడు దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి. ఇక చిన్నపిల్లలు ఇష్టపడే చాక్లెట్లు, బిస్కెట్లల్లో కూడా ఎప్పటికప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. అన్నింటికంటే మించి నూనెల్లో కల్తీ తారాస్థాయికి చేరింది. ఆ మధ్య జంతు కళేబరాలను లారీల్లో తీసుకువెళ్తూ కొందరు పట్టుబడ్డారు. వాటి నుంచి నూనె తీసేందుకు తీసుకువెళ్తున్నట్లు వెలుగుచూసింది. నూనెల్లో కల్తీ కోట్లాది మంది ఆరోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇక పాలల్లో జరుగుతున్న కల్తీమానవ జీవనాన్నే ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. యూరియా లాంటి రసాయనిక ఎరువులు కలిపి పాలను తయారు చేసి అమ్ముతున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో అర్థంచేసుకోవచ్చు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది ఒకసమస్యగా మారిపోయింది. కల్తీ గురించి ఎవరికి ఫిర్యాదు చేయాలో?ఎవరు చర్యలు తీసుకుంటారో సామాన్యులకు తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. సిబ్బంది కొరత, సాంకేతిక పరికరాలు అవసరం మేరకు లేకపోవడం లాంటి కారణాలతో సకాలంలో పరీక్షలు నిర్వహించలేక కల్తీ నిర్ధారణ చేయలేకపోతున్నారు. ఆహార నాణ్యతా సూచీలో దేశంలోని ప్రథమస్థానంలో ఉన్న తమిళనాడులో కొంతమేరకు నియంత్రించగలుగుతున్నారు. ఆ ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. నాణ్య తాపరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. అన్నింటి కంటే మించి నాణ్యతాప్రమాణాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడమేకాక అవసరం మేరకు సిబ్బందిని యుద్ధప్రాతిపదికపై నియమించాల్సిన అవసరం ఉంది. ఇందులో ఎలాంటిజాప్యం చేసినా ప్రజారోగ్యాన్ని కల్తీ కాటు వేయకతప్పదు.

# ఒత్తిళ్ల బలిపీఠంపై విద్యార్థిలోకం!

**తలతాకట్టు పెట్టి, అప్పోసొప్పోచేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలోచెల్లించడం వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకు ఎక్కకపోవ డం, మరోపక్క ఈ వాస్తవ పరిస్థితులను తల్లిదండ్రులకు వివరిం చలేక, ఒప్పించలేక ఇటుబోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలు చెప్పుకోలేక తమలోతాము మానసిక సంఘర్షణకు గురై తనువు చాలిస్తున్నవారు ఎందరో ఉన్నారు. ఇది పాలకులకు కూడా తెలియందికాదు. ఈ విద్యావ్యాపారంలో ప్రభుత్వంలోఉన్న కొందరు పెద్దలు కూడా భాగస్వాములు కావడంతో ఫిర్యాదులు చేసినా ఫలితాలు ఉండడం లేదు. పిల్లుల తప్పులను ఎలుకలకు ఫిర్యాదు చేసినట్లుగా అవుతుందే తప్ప ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. ఉజ్వల భవిష్యత్ ఉన్న భావిభారత పౌరులు అర్థాంతరంగా తనువులు చాలించడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. రాజకీయాలకు అతీతంగా నేతలు, మేధావులు, ప్రజా స్వామ్య వాదులు అందరూ ఆలోచించాల్సి న తరుణమిది.**

దామెర్ల సాయిబాబ


మేధస్సును పంచేవారు మనిషి, మనసును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పెంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎందరో విద్యార్థినీవిద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. మొన్న తెలంగాణలో ఇంటర్మీడియేట్ ఫలితాలు ప్రకటించిన తర్వాత ఎనిమిది మందికిపైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అన్నింటికంటే మొన్న మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పీక్లాతండా శివారులోని బోడగుట్టతండాకు చెందిన గుగులోత్ కృష్ణ ఆత్మహత్య సంఘటన ఆయన తల్లిదండ్రులనే కాదు అందరిని కలచివేసింది. కూలీనాలీ చేసుకొని జీవనం గడిపే ఆ తల్లిదండ్రులు తమ కొడుకును ఎలాగైనా ఉన్నత చదువు చదివించి డాక్టర్ చేయాలనే ఆశలు కన్నారు. కృష్ణకూడా శక్తివంచన లేకుండా రాత్రింబవళ్లు కష్టపడ్డాడు. ఏటూరునాగరంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియేట్ (బైపిసి) పరీక్షలు రాసి ఇంటికొచ్చాడు. ఎందుకోఏమో ఆయనలో ఒక సబ్జెక్టులో ప్రశ్నలకు సమగ్ర జవాబులు రాయలేకపోయాయనే అనుమానం తలెత్తింది. అదే పెనుభూతంగా మారి తల్లిదండ్రుల ఆశలు తాను నెరవేర్చలేకపోతున్నానేమోననే సందేహంతో గతనెల పదకొండు తేదీన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. 'అమ్మా, నాన్న నన్ను క్షమించండి, నాకు ఎంబిబిఎస్‌లో సీటు రాదు. అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ నోట్ రాసి ప్రాణాలు వదిలాడు. కానీ ఇంటర్మీడియేట్ ఫలితాలు మొన్న మంగళవారం రావడంతో అందులో కృష్ణకు 892 మార్కులతో డిస్టింక్షన్‌తో పాస్‌కావడంతో ఆ తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. అన్ని మార్కులు సాధించాడని సంతోషించాల్సి న సమయంలో కుమారుడే లేకపోవడంతో ఈ మార్కులు ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? 'బతికి ఉంటే బాగుండేది కొడుకా' అంటూ కుమారుడి ఫొటోను ముందుపెట్టుకొని కన్నీరుమున్నీరవుతున్న దృశ్యాలు బండరాతి గుండెలను కూడా కరిగించాయి. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. భారత్‌లో 1995–2019 మధ్యకాలంలో లక్షాడెబ్బైరెండువేల అరవై మంది వివిధ కారణాలతో విద్యార్థినీవిద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం (ఎన్‌సిఆర్‌బి) లెక్కలు కలవరపరుస్తున్నాయి. దేశంలో ప్రతిగంటకు ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని జాతీయ నేరగణాంకాల విభాగం పార్లమెంటులో ఇటీవల వెల్లడించింది. పద్నాలుగు, పెద్దనిమిదేళ్ల వయస్సునవారు 2017లో ఎనిమిదివేల మంది, 2018లో ఎనిమిదివేల నూటఅరవై రెండు మంది, 2019లో ఎనిమిదివేల మూడువందల డెబ్భైఏడు మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి రికార్డులు వెల్లడిస్తున్నాయి. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయామనే ఒకే ఒక కారణంతో ఆ మూడేళ్లలో నాలుగు వేల నలభై మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2007లో దేశంలో ప్రతిరోజూ సగటున పదిహేడు మంది విద్యార్థినీ విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటుంటే 2016 నాటికి ఆ సంఖ్య ఇరవైఆరుకు చేరుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి స్పష్టం చేసింది. చదువుల ఒత్తిడిని తట్టుకోలేక సతమతమవుతున్నవారికి మరో చిన్న సమస్య ఎదురైనా ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతుండడం ఆందోళనకర అంశం. మూడు, నాలుగు దశాబ్దాలక్రితం ఈ పరిస్థితి లేదు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుంచి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. విద్యార్థులకు జరుగుతున్న కష్టనష్టాలపై అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షణాయంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. పాఠశాలస్థాయి నుండే ఒత్తిడులు పెరిగిపోతున్నాయి. 'అమ్మా' అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీస్కూళ్ల పేరుతో లక్షలాది రూపాయలు వసూలుచేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఎయిర్‌కండిషన్ గదులు, బస్సులు, తదితర ఆకర్షణలు చూపి మధ్యతరగతి కుటుంబాల నుండి ఒకటో తరగతి చదువులకే లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. కొవిడ్ తర్వాత స్కూళ్ల ప్రారంభం కావడంతో ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు అదనపు ఫీజులు వసూలు చేసే పాఠశాలలు కూడా లేకపోలేదు. పాఠశాల చదువుల నుంచే ఇంజినీరింగ్, మెడిసిన్, చదువులకు పునాదులు వేస్తున్నట్లు నమ్మించి విద్యావ్యాపారాన్ని పెంచుకుంటున్నారు. ఇక ఇంటర్మీడియేట్ విద్య ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. ఇంటర్ విద్య ఉన్నత విద్యకు వారధిగా ఉంటుంది. ఈ స్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. ఈ దశలో పాలకులకు కూడా ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన విధానం ఉండాలి. కానీ గత రెండు మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే అధికారంలో ఉన్నప్పుడే కాదు ముఖ్యమంత్రులు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. ఇంటర్ స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు దీనిని అధిగమించేందుకు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రెండువేల కేంద్రాల్లోపైగా ఇంటర్ పరీక్షలు నిర్వహించి ఎంసెట్ మూడువందలకే పరిమితం చేసి పకడ్బందీ పర్యవేక్షణతో అవకతవకలకు అవకాశం లేకుండా నిర్వహించాలని నిర్దేశించారు. కానీ ఇందులో కూడా ఆనాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. తప్పులతో ప్రశ్నప్రతాలు రూపొందించడం, లీకులు లాంటి ఎన్నో అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత ఇంటర్ మార్కులు కలిపే విధానానికి శ్రీకారం చుట్టారు. దీంతో కొన్ని ప్రైవేట్ కాలేజీలు విజృంభించాయి. ఈ వేయిటేజ్ ఇవ్వడం వల్ల అరకొర వసతులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని, ఎన్ని అభ్యంతరాలు వచ్చినా పాలక పెద్దలకు చెవికెక్కలేదు. ఈ యేడాది ఉన్నట్టుండి ఏమైందోఏమోకానీ వెయిటేజ్ కలిపే విధానానికి మంగళం పాడారు. ఈ విధానం ఎంతకాలం ఉంటుందో ఏమో చెప్పలేం. ఆ సంగతి అలావదిలి పెడితే ఈ పిల్లల ఒత్తిడికి తల్లిదండ్రులు కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. తమ పిల్లలను ఇంజినీరో, డాక్టరో చేయాలనే ఆరాటం, ఆసక్తి తల్లిదండ్రుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. పిల్లల చదువుల కోసమే ఉన్న ఊరును, వ్యవసాయాన్ని పక్కకుబెట్టి పల్లెల నుండి పట్టణాలకు వలసవచ్చి దొరికిన చిన్నాచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చే కొద్దిపాటి జీతంలో పొదుపు చేసి ఫీజులు కడుతున్నారు. మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. కేవలం కార్పొరేట్ కాలేజీలో చదివితేనే తాము కోరుకున్న కాలేజీల్లో నచ్చిన కోర్సు దొరుకుతుందని నమ్మకం రానురాను పెరిగిపోతున్నది. కొన్ని కార్పొరేట్ కాలేజీలు కూడా ఎన్నివేలమంది తమకాలేజీలో చదివితే ఎన్ని ర్యాంకులు వచ్చాయో స్పష్టంగా చెప్పరు. కేవలం పదుల సంఖ్యలో వచ్చిన ర్యాంకుల గూర్చి కొన్ని యాజమాన్యాలు పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నాయి. ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ప్రొఫెషనల్ విద్యను అభ్యసించిన పిల్లలకువెంటనే ఉద్యోగాలు దొరకడమో లేకవిదేశాల్లో జీవనోపాధి దొరకడంచూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలు కూడా అలాంటి జీవన సుఖం పొందాలని ఆరాటపడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కొన్ని కార్పొరేట్ కాలేజీలు తమవంతు ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. పిల్లలపై పెరుగుతున్న ఒత్తిడి అంతా ఇంతా కాదు. ఈ మానసిక ఒత్తిడికి, అశాంతిని భరించలేక అటుతల్లిదండ్రులను ఒప్పించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తలతాకట్టు పెట్టి, అప్పోసొప్పోచేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలోచెల్లించడం వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకు ఎక్కకపోవడం, మరోపక్క ఈ వాస్తవ పరిస్థితులను తల్లిదండ్రులకు వివరించలేక, ఒప్పించలేక ఇటుబోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలు చెప్పుకోలేక తమలోతాము మానసిక సంఘర్షణకు గురై తనువు చాలిస్తున్నవారు ఎందరో ఉన్నారు. ఇది పాలకులకు కూడా తెలియందికాదు. ఈ విద్యావ్యాపారంలో ప్రభుత్వంలోఉన్న కొందరు పెద్దలు కూడా భాగస్వాములు కావడంతో ఫిర్యాదులు చేసినా ఫలితాలు ఉండడం లేదు. పిల్లుల తప్పులను ఎలుకలకు ఫిర్యాదు చేసినట్లుగా అవుతుందే తప్ప ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. ఉజ్వల భవిష్యత్ ఉన్న భావిభారత పౌరులు అర్థాంతరంగా తనువులు చాలించడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. రాజకీయాలకు అతీతంగా నేతలు, మేధావులు, ప్రజా స్వామ్య వాదులు అందరూ ఆలోచించాల్సి న తరుణమిది. ●

## ఒక్క మాట



మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు.

ఇలియెట్



మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు.కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.

సోక్రటీస్

## ప్రజావాక్కు



### విద్యార్థుల ఆత్మహత్యలు విషాదకరం

తెలుగురాష్ట్రాల్లో వెలువడిన ఇంటర్మీడియేట్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరం. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయామనికొందరు, తోటి స్నేహితులు పాసై, తాము ఫేల్ అయ్యామని మరికొందరు బలవన్మరణానికి పాల్పడడంవిషాదాకరం. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు పదిమంది మరణించడం జీర్ణించుకోలేనిది. క్షణికావేశంలో వారు తీసుకున్న నిర్ణయాలు తల్లిదండ్రులకు తీరని కడుపుశోకం మిగిలిస్తోంది. పరీక్షల్లో తప్పినంత మాత్రాన జీవితం అయిపోయినట్టు చదువు అంతటితో ఆగినట్టు కాదని గ్రహించి పిల్లలు ధైర్యంగా ఉండాలి. మరోసారి అవకాశంలో ఉత్తీర్ణత సాధించవచ్చనే మనోస్థైర్యంతో సంసిద్ధులవ్వాలి. ఒకసారి ఫెయిల్ అయినంత మాత్రాన విద్యాజీవితం ముగిసినట్టు కాదని, మరోసారి ప్రయత్నించి విజయం సాధించవచ్చని, తల్లిదండ్రులు, స్నేహితులు సమాజం వారిని వెన్నుతట్టాలి. అదే విధంగా ఇలాంటి సమయంలో వాళ్ల కదలికలను నిత్యం ఓ కంట కనిపెడుతూ ఉండాలి. వారి మనసును బాధించేలా ఇరుగుపొరుగు, తల్లిదండ్రులు ఉత్తీర్ణ సాధించనవాళ్ల హేళన చేసేలా ప్రవర్తించవద్దు. మాట్లాడొద్దు.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన అవసరం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగంలోని ఎస్సీ ఎస్టీ ఆర్టికల్స్, ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేకంగా రూపొందించిన చట్టాలను, జీవోలను ఆయా వర్గాలలోని విద్యావంతులకు శిక్షణ తరగతులు నిర్వహించి వారి ద్వారాఎస్సీ,ఎస్టీ కాలనీలలోని ప్రజలకు ప్రతినెల 30వ తేదీన నిర్వహించే సివిల్ రైట్స్ డే రోజున చట్టాలపై అవగాహన కల్పించాలి.ఎస్సీ,ఎస్టీలపైదాడులు దౌర్జన్యాలు వివక్షత చూపిన వారిపై ఎస్సీ,ఎస్టీ యాక్ట్ ప్రకారం చర్య తీసుకునే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పరిశుభ్రత పాటించని సినిమా హాళ్లు

సినిమా హాళ్లల్లో టికెట్ ధరకు సరిపడా సేవలు అందుబాటులో ఉండడంలేదు. మూత్రశాలలు, మరుగుదొడ్లలో అపరిశుభ్రత తాండవిస్తుంది. కనీసం మంచినీరు ఉచితంగా అందించడం లేదు. లోపలుండే దుకాణాల్లో గరిష్ట చిల్లర ధరకంటే అధిక ధరకు తినుబండారాలు, మంచినీరు సీసాలు, బిస్కెట్లు, విక్రయిస్తున్నారు. ఇలాంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

-డి.జె మోహన్ రావు, శ్రీకాకుళంజిల్లా

### జగనన్నా !వినండి

ముఖ్యమంత్రిగారూ ప్రతిపక్ష నేతగా మీపాదయాత్రలో ఎన్నికల వాగ్దాన పత్రంలోఎన్నికల సభల్లో మీరుచెప్పినవి కొన్ని. కేంద్రం నిధులివ్వకపోతే పోలవరం మనం కట్టుకోలేమా? అమరావతి రాజధానితోపాటు గుంటూరు, విజయవాడ నగరాలను కూడా బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తాం అన్నారు. అమ్మఒడి ఎంతమంది పిల్లలు బడికి వెళితేఅందరికీ ఇస్తామనిచెప్పి ఒక్కరికే కుదించి రకరకాల ఆంక్షలు పెట్టారు. సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి అందుకు భిన్నంగా మద్యం అమ్మకాలు పెంచి తాగుబోతులు భవిష్యత్తులో తాగే దాని మీద కూడా అప్పు తీసుకు వచ్చారు. అందరికీ ఉచితంగా ఇళ్లుకటిస్తామని కొండ గుట్టలపై వాగుల్లో, వంకల్లో సెంటుస్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. రైతులకు చెప్పిన ఏ వాగ్దానం సమగ్రంగా అమలుపరిచింది లేదు.

-ఉప్పలపాటి రాజా, ఏలూరు జిల్లా

### తలసరి ఆదాయం ఎలా పెరిగింది?

రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరిగిందంటూ పాలకులు యధావిధిగా ప్రజల ముందుకు దొంగ లెక్కలు తీసుకువచ్చారు. పలు కారణాలతో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలు అయింది. 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. మరోవైపు కొత్తగా ఉద్యోగాలు వచ్చిందిలేదు. పరిశ్రమలు మూతపడుతున్నాయి. బతుకుతెరువుకోసం ప్రజలు పెద్దసంఖ్యలో రాష్ట్రం వదిలిపోతున్నారు. ఉన్నఉద్యోగుల వేతనాలు పెరగలేదు. దేశమంతా ద్విచక్ర వవాహనాల కొనుగోళ్ల పెరుగుతుంటే మనరాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. మరి తలసరి ఆదాయం ఎలా పెరిగింది. తలసరి ఆదాయం అంటే మంత్రుల ఆదాయమా?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పనుల్లో జాప్యం

ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు, కల్వర్టులపై వంతెనల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. గుత్తేదారులు చాలానిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్మాణపు పనులకు సంబంధించి సంబంధిత అధికారుల నుంచి పనుల వివరాలు తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలి. గుత్తేదారు ఆలసత్వం వీడే విధంగా చూడాలి. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, వంతెనలు సాధ్యమైనంతత్వరగా అందుబాటులోకివచ్చేటట్లు ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలి.

-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

రామకిష్టయ్య సంగనభట్ల

మండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధనం వాడకం నిత్య కృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇష్టారాజ్యంగా, ఇబ్బడిముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. అవసరాలకు మించి వినియోగం చేస్తూ, పొదుపుపై అదుపు లేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సి న సమయం ఆసన్నమైంది. శక్తిరహితంగా ఏ పనీ సాధ్యంకాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియకుండానే మనం ప్రతిక్షణం ఎన్నో రకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. మన ఇంట్లో వాడుకునే లైట్లు, ఫ్యాన్లు, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీగ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు బైక్, విమానం, రాకెట్ ప్రతీది ఇంధనంపై ఆధారపడే ఇలా నడుస్తుంది. ఇంధనం లేకుండా ఒక్క క్షణం కూడా గడవదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్ కట్టెపుల్లలు సహా ఎన్నోరకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు మనకు నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతున్నాయి. అలాంటి ఇంధనాలే లేకపోతే ముందుముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడిముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నది. జనాభా పెరుగుదలతోపాటే పెట్రోల్, డీజిల్, గ్యాసు, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రానురాను ఇంధనాలు సరిపోని



క్లిష్టతర పరిస్థితులు రాబోతున్నాయి. ఒకరకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేదే ఇంధన వనరులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మనదేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. ఫలితంగా సంప్రదాయ ఇంధన వనరులు హరించుకుపోతున్నాయి. ఇలాంటి ఇంధన వనరులను రక్షించడమే నేడు ప్రధాన కర్తవ్యంగా మారింది. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. ప్రస్తుతం మనం చేస్తున్న వృధా, భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగులుస్తుంది. దీనికి మనమే బాధ్యతవహించాలి. అందుకోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, టైడల్, విద్యుత్ వనరులపై ఆధారపడాలి. పెట్రోల్, డీజిల్‌గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను బయోడీజిల్, బయోగ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తుతరాలకు మేలు చేసినవారం అవుతామని ఇకనైనా గ్రహించాలి. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్రమోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేష కృషిచేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటుయోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యంఇస్తున్నది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూతఅందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా అన్ని మంత్రిత్వశాఖల్లో ప్రాజెక్టు అభివృద్ధి విభాగాలను విదేశ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటుచేసింది. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజఇంధనాలను పర్యావరణహితమైన ఇంధనాలను తగినపరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశం చేస్తున్నది. స్వచ్ఛంగాశిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వదృష్టి కేంద్రీకృతమై ఉంది. ●

# మూసీ ప్రక్షాళన నేటి తక్షణ కర్తవ్యం!

డా.పి.నారాయణ

హైదరాబాద్ నగరం నడి మధ్య నుండి పాత, కొత్త నగరాలను వేరు చేస్తూ ఆహ్లాదంగా పారే ఒకప్పటి ముచుకుందా నది నేటి మూసీ నది రసాయన, వ్యర్థాల నిలయంగా మారింది. కృష్ణా నదికి ఉపనదైన మూసీ నది వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో 2,168 అడుగుల ఎత్తులో పుట్టి భాగ్యనగర వాసుల దాహార్తిని తీర్చిన జలాశయం. హుస్సేన్ సాగర్ సరస్సును మూసీ ఉపనదిపై నిర్మించారు. అంటేనే మూసీ నీరు ఎంత స్వచ్ఛంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. మూసీ నదిపై హైదరాబాద్ నగరంలో దాదాపు ఏడు వంతెనలు ఉన్నాయి. వీటిలో పురానాపూల్ అత్యంత పాత వంతెన. హైదరాబాద్ గుండా సుడుల సయ్యాటలు ఆడుతూ సందర్శకులను అలరిస్తూ వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన మూసీ నదిపట్ల అప్పటి ఉమ్మడి పాలకుల స్వార్థపూరిత వైఖరి వలన ప్రజల ఆరోగ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ఏ ప్రభుత్వం వచ్చినా మాటలతో కాలం వెళ్లబుచ్చడమే కానీ మూసీ శుద్ధి కార్యాచరణకి నడుము కట్టలేదు. విపరీతమైన పారిశ్రామిక కారిడార్లకు అనుమతులు ఇచ్చి వాటి నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలకు డంపింగ్ యార్డ్ లాగా మారింది. 1908 సెప్టెంబర్ 28న వచ్చిన వరదల వలన మూసీ ఉగ్ర రూపాన్ని జంట నగరాల ప్రజలు చవిచూశారు. అప్పటి అనుభవాల నుండి కొంత మేరకు ఆధునీకరణ చేసినా ఎక్కడా కూడా ఈ నది ప్రక్షాళన కార్యక్రమం ఎంచుకోలేదు. ఫలితంగా ఇప్పటికీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్వార్థమే పరమావధిగా భావిస్తున్న రాజకీయ నాయకులకు ప్రజల ఆరోగ్యం, ప్రకృతి గమనం గురించిన ధ్యాస ఉండదు అనేది కాలం నిరూపిస్తున్నది. ఈ నది పరివాహక ప్రాంతంలో ప్రజలు, పశుపక్ష్యాదులు అనేక అవస్థలు పడుతున్నారు. విషపు నీళ్లతో, విషపుగాలితో పండిన పంటలు తినడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. జీవవైవిధ్యం దెబ్బతింటున్నది. గత పాలకుల వలనే స్వరాష్ట్ర పాలకులు కూడా మూసీ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. తెలంగాణ వస్తే మూసీకి మునుపటి కళ వస్తుంది అనుకున్న వాళ్లకు నిరాశే మిగిలింది.



మూసీ అంటేనే దుర్గంధాలకు నెలవు అనే భావన నెలకొన్నది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో మన చరిత్ర సంస్కృతి కాపాడుకోవాల్సి న అవసరం ఉందని ఉపన్యసించిన వారికి మూసీ నదీ హైదరాబాద్ చరిత్ర, సంస్కృతిలో విడదీయలేని అనుబంధం అనేది మరిచి గత పాలకుల వలనే పాలన కొనసాగిస్తున్నారు. 68 శాతం ప్రజలు ఆర్థరైటిస్, 79 శాతం ప్రజలు చర్మ వ్యాధులతో, 44 శాతం ప్రజలు డయేరియా బారినపడి అవస్థలు పడుతున్నారు. నవయవ్వనంతో ఉరకలెత్తే మునుపటి మూసీనది లాగా జలకళ ఉట్టిపడేలా ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన గాలి, నీరు అందించాల్సి న బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నది. ఉమ్మడి నల్గొండ ప్రజల బాధలు వర్ణనాతీతం. ఫ్లోరిన్ భూతం పట్టిపీడిస్తున్నది. భూగర్భజలాలు విషపూరితమై స్వచ్ఛమైన జలాలకు బదులు విషపుజలూటల ఊయాలలోనే ఊపిరి వదులుతున్నారు. ఈ విషాలన్నింటి మూలంగా పర్యావరణ కాలుష్యం పెరిగిపోయి శ్వాస సంబంధిత వ్యాధులతో ఇబ్బందిపడుతున్నారు. కిడ్నీ సమస్యలతో సతమతమై ఆర్థిక బాధలకు తాళలేక అటు అనారోగ్యం ఇటు ఆర్థిక కష్టాలతో తట్టుకోలేక ఆత్మహత్యల పాలవుతున్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజ అభివృద్ధి పురోగమిస్తోంది. ఆరోగ్యవంతమైన మానవుడు ఉత్పత్తిలో భాగం అయినప్పుడు ఉత్పాదకత పెరుగుతుంది. సగటు దేశ, వ్యక్తి ఆదాయం పెరుగుతుంది. ఆర్థికవృద్ధిరేటు దూసుకెళ్తుంది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. ఒకప్రొఫెసర్ ముందుగానే మూసీనది ద్వారా వస్తున్న ప్రమాదాన్ని గుర్తించి, ప్రజలు పడుతున్న అవస్థలు చూసి ప్రభుత్వాలు తాము ఇచ్చిన హామీల్లో ఒక్కటైన మూసీ సుందరీకరణను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు సుదీర్ఘ పాదయాత్ర ప్రారంభించారు. అడుగుఅడుగు కదుపుతూ హైదరాబాద్ మహానగరం గుండా సాగుతున్న ఈ పాదయాత్ర చరిత్రలో లిఖించదగినది. తన వ్యక్తి గత పనులకు వెచ్చించే సమయాన్ని ప్రజాప్రయోజనం కోసం వినియోగిస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ ప్రభుత్వానికి తన బాధ్య తను గుర్తు చేస్తూ సాగుతున్న ఈ పాదయాత్రలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, సామాజిక కార్యక్రమాలు భాగస్వామ్యం అవుతున్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడాలి. ప్రజలను, ఇతర జీవజాతిని, ప్రకృతిని బతికించుకో వడం ఇప్పుడు మన ముందున్న తక్షణ కర్తవ్యం. మూసీని శుద్ధిచేసి పర్యావరణపరిరక్షణ, ప్రజల ఆరోగ్యాలు కాపాడాల్సి న బాధ్యత గుర్తెరిగి ప్రభుత్వం మూసీ నది సుందరీకరణ కార్యాచరణకు పూనుకోవాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నార్కోటిక్స్‌బ్యూరో ముంబయిజోన్‌చీఫ్‌పై సిబిఐ కేసు



**న్యూఢిల్లీ, మే 12:** బాలీవుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ఖాన్ కేసును పర్యవేక్షించిన యాంటి నార్కొటిక్స్ అధికారి సమీర్ వాంఖడేపై సిబిఐ అధికారులు శుక్రవారం అవినీతికేసును నమోదుచేసారు. షారూక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ను అరెస్టుచేసిన కేసులో ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. వాంఖడే నివాసం ఇతర కార్యాలయాల్లోను సిబిఐ సోదాలు నిర్వహించింది. వాంఖడే ముంబయి జోన్ నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సిబి)కి జోనల్ చీఫ్‌గా ఉన్నారు. వాంఖడేతో పాటు మరి కొందరు అధికారులే 2021లో నగర కోస్తా తీరంలో ఉన్న వాణిజ్య నౌకపై దాడిచేసి షారూక్ కుమారుడు మరికొందరిని అరెస్టుచేసారు. సరైన ఆధారాలు లేవని నార్కొటిక్ అధి కారులు నమోదుచేసిన అభియోగాల న్నింటినీ కోర్టు కొట్టివేసింది. దీనితో ఆర్యన్‌ఖాన్ నాలుగు వారాల జైలు జీవితం నుంచి విముక్తి పొందారు. గత ఏడాది మేనెలలోనే కోర్టు ఆర్యన్‌ఖాన్‌పై నమోదుచేసిన అభి యోగాలన్నింటినీ సాక్ష్యాధారాలు లేనందున కొట్టివేసింది.

# 68మంది న్యాయాధికారుల పదోన్నతులపై సుప్రీం స్టే!




**న్యూఢిల్లీ, మే 12:** గుజరాత్‌లో 68మంది జ్యుడిషియల్ అధికారులకు కల్పించిన పదోన్నతులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ పదోన్నతులు సీనియారిటీ, నిబంధనలకు అనుగుణంగానూ ప్రతిభ ఆధారంగానూ జరగలేదని సుప్రీం బెంచ్ అభిప్రాయపడింది. జస్టిస్ ఎంఆర్‌షా, జస్టిస్ సిటిరవికుమార్‌లతోకూడిన బెంచ్ ప్రస్తుతం గుజరాత్ హైకోర్టు సిఫారసుల ప్రకారం ఇచ్చిన పదోన్నతులపై స్టేవిధించింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషన్‌పైనా స్టే అమలవుతుందని వెల్లడించింది. ప్రస్తుతం హైకోర్టు సిఫారసులపై సుప్రీంకోర్టులో అప్పీలు విచారణ అనంతరం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని బెంచ్ వెల్లడించింది. పదోన్నతులు పొందిన 68 మంది అధికారుల్లో రాహుల్‌గాంధీకి క్రిమినల్‌పరువునష్టంకేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన సూరత్‌మెజిస్ట్రేట్ హరిష్ హస్ముఖ్‌భాయ్ వర్మకూడా ఉన్నారు. ఆయన్ను జిల్లాజడ్జికేడర్‌కు పదోన్నతి కల్పించారు. ఆయనకు రాజ్‌కోట్‌లో పోస్టింగ్‌కూడా ఇచ్చారు. నియామకాల నిబంధనలు, జిల్లాజడ్జిల పోస్టులు భర్తీ 65శాతం ప్రతిభ సీనియారిటీ ఆధారంగా జరుగుతాయని, అంతేకాకుండా అభ్యర్థులు అర్హత పరీక్షలను కూడా పూర్తిచేయాల్సి ఉంటుందని, వాటిప్రకారం మాత్రమే పదోన్నతులు జరుగుతాయని వాదించారు. ఈఏడాది ఏప్రిల్ 13వ తేదీ ఇందుకు సంబంధించి నోటీసు జారీచేసింది. ఆ తర్వాత మళ్లీ 28వ తేదీ నోటీసులు జారీచేసింది. జస్టిస్ షా, జెబి పార్దీవాలాలు ఈకేసులో రాష్ట్ర పదోన్నతుల ఉత్తర్వులు క్రమబద్ధమైన పద్ధతిలో జరగలేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రప్రభుత్వం తన ఉత్తర్వుల జారీలో నిబంధనలు అతిక్రమించిందని వెల్లడించారు. నోటీసులు జారీచేసిన తర్వాతనే రాష్ట్రప్రభుత్వం పదోన్నతులపై ఉత్తర్వులు జారీచేయడం గర్హనీయమని అన్నారు. ఈపదోన్నతుల ప్రక్రియపెండింగ్‌లో ఉండగా ఇవ్వడంజరిగిందని బెంచ్ గతనెల 28వ తేదీనే స్పష్టంచేసింది. ఉత్తర్వులు జారీచేసేలోపే హడావిడిగా పదోన్నతులు ఉత్తర్వులు జారీచేయడంపట్ల గుజరాత్‌ప్రభుత్వం నిబంధనలు అతిక్రమించిందని సుప్రీం న్యాయమూర్తులు పేర్కొన్నారు. 28వ తేదీ ఇచ్చిన ఉత్తర్వుల్లో సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని వివరణకోరింది. రాష్ట్రం అంత హడావిడిగా పదోన్నతులు జారీచేయడంలో కలుగజేసుకోవాలని పేర్కొంది. ఈనెల 15వ తేదీ జస్టిస్ షా రిటైర్ అవుతుండటంతో సుప్రీం ప్రధాన న్యాయమూర్తి డివైచంద్రచూడ్ మరొక న్యాయమూర్తిని ఈ బెంచ్‌కు కేటాయించాల్సి ఉంటుంది. సీనియర్‌సివిల్‌జడ్జికేడర్‌లో ఉన్న ఇద్దరు న్యాయాధికారులు ఈపిటిషన్ దాఖలుచేసారు. ప్రతివాదులుగా గుజరాత్‌హైకోర్టు ప్రతినిధిగా రిజిస్ట్రార్‌జనరల్, గుజరాత్‌ప్రభుత్వం తరపున న్యాయశాఖ కార్యదర్శిలను చేర్చారు. రవికుమార్, సచిన్‌లు ఇద్దరూ కూడా అర్హత పరీక్షకు హాజరయ్యారు. వాస్తవానికి సచిన్‌కు అందరికంటే ఎక్కువ మార్కులు వచ్చినా వీరిద్దరికీ పదోన్నతులు కల్పించకపోవడంపై తీవ్ర అన్యాయం జరిగిందని వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# అమెరికాలో పెను భూకంపం

**వాషింగ్టన్, మే 12:** అమెరికాలో పెను భూకంపం సంభవించింది. కాలిఫోర్నియాను వణికించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.5గా రికార్డయింది. ఈ భూకంపం వల్ల ప్రాణ హాని సంభవించినట్లు ఇప్పటి వరకు తెలియలేదు. కొంత మేర ఆస్తి నష్టం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. భూకంపం ధాటికి కొన్ని భవనాలు బీటలు వారినట్లు యుఎస్ మీడియా వెల్లడించింది. కాలిఫోర్నియా ఉత్తరప్రాంతంలో ఆ దేశ కాలమానం ప్రకారం సాయంత్రం 4.19 నిమిషాలకు భూమి కంపించింది. కాలిఫోర్నియా ఉత్తర ప్రాంతంలోని సియారా నెవెడా, ఫ్లూమాస్ కంట్రీ, లేక్ అల్మనార్, లాస్సెన్ నేషనల్ పార్క్ సమీపంలోని సుసాన్ విల్లె టౌన్‌ను భూకంప కేంద్రంగా గుర్తించారు. ఉపరితలం నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల లోతున ఫలకాల్లో చోటు చేసుకున్న కదలికల వల్ల భూమి ప్రకంపించినట్లు యుఎస్ జియాలాజికల్ సర్వే తెలిపింది. దీని తీవ్రత సుమారు 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న సాక్రమెంటో సిటీలో కనిపించింది. భూకంపం సంభవించిందంటూ సాక్రమెంటోల నివాసులు ట్వీట్ల ద్వారా తెలియచేశారు. వస్తువుల కదలికలకు సంబంధించిన విడియో క్లిప్పింగ్స్‌ను ట్వీట్ చేశారు. భూమి కంపించిన వెంటనే స్థానికులు రోడ్డు మీదికి పరుగులు తీశారు. ప్రధాన భూకంపం తర్వాత కూడా స్వల్పంగా భూ ప్రకంపనలు సంభవించాయి. వాటి తీవ్రత రిక్టర్ స్కేలుపై గరిష్టంగా 3.1గా రికార్డయినట్లు యుఎస్ జియాలాజికల్ సర్వే పేర్కొంది. భూకంప ప్రభావం సాక్రమెంటో సిటీ, ప్లేసర్, ఎల్ డొరాడో, సాన్ సొవాక్విన్, సొలానో, కొలుస, నెవడా, యోలో, రెనో వంటి ప్రాంతాల్లో కంపించినట్లు తెలిపింది. దీంతో స్థానికులు ఇళ్లల్లోకి వెళ్లడానికి భయపడ్డారు. చాలాసేపటి వరకు రోడ్ల మీదే కాలం గడిపారు.

## లక్షల్లో వ్యూస్ కోసం

# విమానం కూల్చివేస్తూ యూట్యూబర్ సెల్ఫీ

**కాలిఫోర్నియా, మే 12:** యూట్యూబ్‌లో మిలియన్లకొద్దీ వ్యూస్ ఉండాలన్న పిచ్చితో ఒక యువ యూట్యూబర్ తన సింగిల్ ఇంజన్ విమానాన్ని అడవుల్లో కూల్చివేసిన వైనం అధికారుల దృష్టికి వచ్చింది. అంతేకాకుండా చేతిలో సెల్ఫీస్టిక్, పారాచూట్‌డ్రెస్‌తో ఇంజన్‌డ్రైవింగ్‌సీటులోనే కనిపించిన యూట్యూబర్ ట్రెవర్‌జాకబ్ అమెరికా పౌరవిమానయాన నిబంధనలను ఉల్లంఘించాడని, ఆరోపణలు రుజువైతే గరిష్టంగా 20ఏళ్లపాటు జైలుశిక్షపడుతుందని అధికారులు వెల్లడించారు. తన విమానం కూలిపోతున్న విడియోను సుమారు 30 లక్షలమంది వీక్షించారని జాకబ్ విచారణలో అధికారులకుసైతం వెల్లడించిన వైనం చూసి దర్యాప్తుబృందం విస్తుపోయింది. అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ప్రైవేటు పైలట్ సర్టిఫికేట్‌ను రద్దుచేసింది.



29 ఏళ్ల ట్రెవర్‌జాకబ్ యూట్యూబర్‌గా చేస్తున్న సాహసాలు ఒక్కోసారి ప్రాణాపాయానికి దారితీసినా వెనుకాడటంలేదు. ఈ సింగిల్ ఇంజిన్ విమానం కూల్చివేస్తూ తీసుకున్న సెల్ఫీ 2న2021 డిసెంబరు నాటిదని తేలింది. తన విమానాన్ని కాలిఫోర్నియాలోని లాస్‌పాడ్రేస్ నేషనల్ ఫారెస్టులో కూల్చివేసాడని తేలింది. ఈ విడియోకు నేను నావిమానాన్ని కూల్చేసా అన్న టైటిల్‌తో విడుదలచేసాడు. అయితే విచారణలో విమానంలో సాంకేతిక లోపాలున్నాయని అందువల్లనే కూలిపోయిందని చెప్పాడు. ముందు ప్రమాదవశాత్తూ కూలిపోయిందనే భావించిన ఏవియేషన్ అధికారులు నిబంధనల ప్రకారం ముందు సాంకేతికలోపం ఏర్పడితే ఎయిర్‌కంట్రోల్ సిబ్బందిని సంప్రదించాలి, ఇంజన్ రీస్టార్ట్‌కు కృషిచేయాలని, గ్లైడింగ్ రేంజిలో మరికొన్ని సురక్షిత ప్రాంతాలున్నా అటవీప్రాంతంలోనే కూల్చివేసినట్లు తేల్చారు. విమానం కూలిపోయిన తర్వాత యూట్యూబర్ విమానశకలాలను కూడా అక్కడినుంచి తరలించినట్లు వైమానిక అధికారులు గుర్తించారు. యూట్యూబర్ తాను అనుభవజ్ఞుడైన పైలట్, స్కైడైవర్‌నని చెప్పాడు,. తన ఏకైక సింగిల్‌విమానాన్ని దక్షణ కాలిపోర్నియాలోని లాంపాక్ ఎయిర్‌పోర్టునుంచి సియర్రా నెవాడా పర్వతాల్లోని మామ్మూత్ సరస్సులవేపు ఎప్పుడూ వెళ్లలేదన్నాడు. లాస్‌ఏంజెల్స్ కోర్టులో తన అభ్యర్థనలను దాఖలుచేయాలనినిర్ణయించాడు. అయితే నేరం రుజువైతే ఆతనికి 20 ఏళ్ల జైలుశిక్ష ఖాయం అని వైమానిక అధికారులు చెపుతున్నారు.

# మూడునెలలపాటు ఎయిర్‌ఇండియా పైలట్ లైసెన్సు రద్దు

**న్యూఢిల్లీ, మే 12:** పౌరవిమానయానశాఖ డైరెక్టర్‌జనరల్ ఎయిర్ ఇండియా పైలట్ లైసెన్సునుమూడునెలలపాటు సస్పెండ్‌చేసింది. కాక్‌పిట్‌లోకి మిత్రుల్ని అనుమతించినందుకు నిబంధనలు ఉల్లంఘించాడని లైసెన్సును సస్పెండ్‌చేసింది. గత ఫిబ్రవరి 27వ తేదీ ఢిల్లీ దుబాయి విమానంలో పైలట్ తన మిత్రడిని కాక్‌పిట్‌లోకి తీసుకెళ్లాడు. పైలట్ లైసెన్సు సస్పెండ్‌చేయడమేకాకుండా ఎయిర్‌ఇండియాకు సరైన చర్యలు తీసుకోనందుకుగాను 30 లక్షల జరిమానా విధించింది. పాలనాపరమైన చర్యలు తీసుకోవాలని కోప్యాసింజర్‌పైనా చర్యలు తీసుకోవాలని డిజిసిఎ ఆదేశించింది. అలాగే నిర్దిష్టకాలం పాటు ఆమె మేనేజిరియల్ విధులను కూడా సస్పెండ్‌చేయాలని ఆదేశించింది. ఢిల్లీ దుబాయిరూటులో ఎఐ915 విమ3ఆనంలో ఈసంఘటన జరిగింది. విమానం క్రూసిబ్బందిలో ఒకరినుంచి ఎయిర్ ఇండియా సిఇఒకు ఫిర్యాదుకూడా అందింది. అయితే ఇప్పటిఈరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఎయిర్‌ఇండియాకు సైతం జరిమానా విధించింది. చర్యలు తీసుకోవడంలో జాప్యంచేసినందుకుగాను డిజిసిఎకు ఫిర్యాదుచేసారు. దీనిపై స్పందించిన డిజిసిఎ వెంటనే చర్యలుచేపట్టింది.

# రూ.30 వేల ఉద్యోగిని.. రూ.30 లక్షల టివి


## 10 లగ్జరీ కార్లు, 100 పెంపుడు కుక్కలు

## ఒక్క రోజు తనిఖీల్లోనే రూ.7 కోట్ల ఆస్తులు బట్టబయలు

## మధ్యప్రదేశ్‌లో ఓ చిరు అధికారిణి అవినీతి చిట్టా

**భోపాల్, మే 12:** మధ్యప్రదేశ్‌లో ఓ ప్రభుత్వ అధికారిణి(ఒప్పంద ఉద్యోగిణి) భారీ మొత్తంలో అవినీతికి పాల్పడినట్లు అవినీతి నిరోధకశాఖ అధికారులు గుర్తించారు. ప్రభుత్వశాఖలో చిరు ఉద్యోగిగా చేరిన ఆమె దశాబ్దకాలంలోనే కోట్లాది రూపాయాలు అక్రమంగా కూడబెట్టింది. ఆమె ఇంట్లో 20 వాహనాలుండగా, వాటిలో 10వరకూ లగ్జరీ కార్లు. రూ.30 లక్షల విలువచేసే 98 అంగుళాల అత్యాధునిక టివి సెట్‌తోపాటు ఇతర ఆస్తులు, 100 వరకూ పెంపుడు కుక్కల్ని అధికారులు కనుగొన్నారు. ఒక్కరోజు తనిఖీల్లోనే దాదాపు రూ.7 కోట్ల విలువైన ఆస్తుల్ని గుర్తించారు. భోపాల్‌కు చెందిన హేమామీనా(36) మధ్యప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌లో 2011లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగంలో చేరారు. ప్రస్తుతం ఆమె ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నెలకు రూ.30 వేల జీతం తీసుకునే మీనా..ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారని అవినీతి నిరోధకశాఖకు 2020లో ఫిర్యాదు అందింది. ఈ క్రమంలోనే లోకాయుక్త స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగానికి చెందిన బృందం గురువారం సాధారణ దుస్తుల్లో మీనా ఇంటికి వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడికి చేరుకోగానే గేట్ దగ్గర అధికారులను వాచ్‌మెన్ తొలుత అడ్డుకోగా..సోలార్ ప్యానెల్స్ రిపేర్ చేసేందుకు వచ్చామని చెప్పి లోపలికి వెళ్లారు. ఇంట్లోకి వెళ్లగానే మీనాను తమ కస్టడీలోకి తీసుకొని తనిఖీలు ప్రారంభించారు. మీనాకు వచ్చే ఆదాయంకన్నా ఆమె ఆస్తుల విలువ 232 శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఆమె తొలుత 20 వేల చదరపు అడుగుల వ్యవసాయ భూమిని ఆమె తండ్రి పేరుమీద కొనుగోలు చేశారు. ఆ తర్వాత ఆ స్థలంలో రూ.కోటితో లగ్జరీ విల్లాను నిర్మించారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చేపట్టే ప్రాజెక్టుల కోసం తీసుకొచ్చిన నిర్మాణ మెటీరియల్‌ను మీనా తన ఇంటి కోసం వినియోగించినట్లు అధికారులు గుర్తించారు. ఆమె ఇంట్లో 100 పెంపుడు కుక్కలు, 20కి పైగా మేలుజాతి పశువులు, అత్యంత ఖరీదైన ఆధునిక వ్యవసాయ పరికరాలువంటి వాటిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కుక్కలకు రొట్టెలు తయారు చేయడానికి ఓ రోటీ మిషన్ ఆమె ఇంట్లో ఉంది. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన విలువైన పరికరాలను ఆమె ఇంట్లో గుర్తించారు. రైసెన్, విదిశ జిల్లాల్లోనూ ఆమెకు వ్యవసాయ భూములు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె ఆస్తులపై తనిఖీలు ఇంకా కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.

# ది కేరళ స్టోరీ ప్రదర్శన నిలిపివేతపై బెంగాల్, తమిళనాడు ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు




**న్యూఢిల్లీ, మే 12:** ది కేరళ స్టోర్ఈ సినిమా ప్రదర్శనను నిలిపివేసిన విషయంలో సుప్రీంకోర్టు పశ్చిమబెంగాల్‌తోపాటు తమిళనాడు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. బెంగాల్‌లో ఈ సినిమాపై అక్కడి టిఎంసి ప్రభుత్వం నిషేధం విధించింది. కాగా, తమిళనాడులో మాత్రం అక్కడి స్టాలిన్(డిఎంకె) ప్రభుత్వం ఈ సినిమాపై నిషేధం విధించలేదు. కానీ, శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదమున్నదని భావించిన అక్కడి థియేటర్ యజమానులు ఈ సినిమాను ప్రదర్శించొద్దని నిర్ణయించారు. దాంతో, ఈ సినిమా నిర్మాతలు ఈ రెండు రాష్ట్రాల్లో తమ సినిమా ప్రదర్శనపై ఉన్న ఆంక్షల్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. ఈ సినిమా దేశవ్యాప్తంగా ప్రదర్శితమవుతోంది. అలాంటపుడు మీ ప్రభుత్వం దీనిని ఎందుకు నిషేధించింది..? దాని వెనుక ఉన్న హేతుబద్ధత ఏమిటి..? అని బెంగాల్ ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. తదుపరి విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఈ నెల 16 వరకెల్లా ఆ రెండు ప్రభుత్వాలు తమ స్పందన తెలియజేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

# ప్రపంచదేశాల్లో 68.82 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.73 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 12:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ సుడులు తిరుగుతూనే ఉంది. చిన్నచిన్నదేశాలు ఈవైరస్ తాకిడికి ఆందోళన చెందుతున్నాయి. శుక్రవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 68.82 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.73 లక్షలమందిచనిపోయారు. మరో 39,052 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికికరోనా సోకి వారిలో 20.56 లక్షలమందిచనిపోయారు. మరో 6329 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.50 కోట్లకుపైగా ఉంటే మరో 20.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా సోకివారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6310 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకపైగా నమోదుకాగా మరో 25.50 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.70కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,651 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమందిపరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,17,489 మందిపరిస్థితి మరింత ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకు పైగాబాధితులుంటే వారిలో 2,58,750 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,78,194 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 27,611 మందిచనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,722 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది.

# మోడీ మన్ కీ బాత్ వినలేదని 36 మంది నర్సింగ్ స్టూడెంట్లపై చర్యలు


**ఛండీగఢ్, మే 12:** ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ వందో ఎపిసోడ్ వినలేదని కాబోయే నర్సులపై కాలేజ్ మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకుంది హాస్టల్‌లో ఉంటున్న సదరు విద్యార్థులు వారం పాటు బయటకు వెళ్లేందుకు వీల్లేదంటూ ఆదేశాలు జారీచేసింది. పదే పదే చెప్పినా, మన్ కీ బాత్ వినకుంటు చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా సదరు విద్యార్థులు వినలేదని ఆరోపించింది. దీంతో చర్యలు తీసుకోక తప్పట్లేదని 36 మంది నర్సింగ్ స్టూడెంట్లకు నోటీసులు పంపించింది. ఛండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ ఈ చర్యలు తీసుకుంది. ఏప్రిల్ 30న ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమం వినేందుకు మెడికల్ కాలేజీ ఏర్పాట్లు చేసింది. విద్యార్థులంతా తప్పకుండా ఈ కార్యక్రమం వినాలని ఆదేశించింది. కాలేజ్ సెమినార్ హాలులో ఏర్పాట్లు చేశామని, తప్పకుండా హాజరుకావాలని పదే పదే సూచించింది. హాజరుకాని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు కాలేజ్ హాస్టల్‌లోనూ వార్డెన్ స్టూడెంట్లకు తెలిపారు. అయినప్పటికీ, నర్సింగ్ స్టూడెంట్లు 36 మంది మన్ కీ బాత్ వినే కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. దీంతో తాజాగా వారిపై చర్యలు తీసుకుంటూ కాలేజ్ మేనేజ్‌మెంట్ నోటీసులు పంపించింది. వారం పాటు కాలేజ్ హాస్టల్ నుంచి బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని అందులో పేర్కొంది. మరోపక్క మెడికల్ కాలేజ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎంపీ మహువా




మొయిత్రా ఈ ఘటనపై స్పందిస్తూ, మోడీ మన్ కీ బాత్‌ను తాను కూడా ఎప్పుడూ వినలేదని, మరి తనపైనా చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించారు.
తాను కూడా తన ఇంట్లో నుంచి వారం పాటు బయటకు వెళ్లకుండా నిషేధిస్తారా? అని ఆలోచిస్తుంటే భయమేస్తోందని వ్యంగ్యంగా ట్వీట్ చేశారు.
ఛండీగఢ్ మెడికల్ కాలేజీ తీరుపై సోషల్ మీడియాలోనూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# సుడులు తిరుగుతున్న మోఖా తుఫాన్ చిత్రీకరించిన ఇన్ శాట్ ఉపగ్రహం

**న్యూఢిల్లీ, మే 12:** బంగాళాఖాతంలో ఏర్పడిన మోఖా తుఫాన్ మరింత బలపడి శుక్రవారం ఉదయం అతి తీవ్ర తుఫాన్‌గా మారింది. మధ్య ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న మోఖా తుఫాన్



ఉత్తర దిశగా గంటకు 13 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. కాగా మోఖా తుఫాన్‌ను అంతరిక్షం నుంచి భారత వాతావరణ ఉపగ్రహం ఇన్ శాట్-3 డిఆర్ చిత్రీకరించింది. వందల కిలోమీటర్ల దూరం నుంచి గాలులను, మేఘాలను బలంగా ఆకర్షిస్తూ, సుడులు తిరుగుతున్న మోఖా తుఫాన్ వలయాన్ని ఇన్ శాట్ ఉపగ్రహంలోని అత్యాధునిక కెమెరాలు బంధించాయి. ఇందులో సైక్లోన్‌ఐ స్పష్టంగా ఏర్పడిన వైనం వెల్లడవుతోంది. ఇక మోఖా తుఫాన్‌పై భారత వాతావరణ సంస్థ (ఐఎండి) తాజా బులెటిన్ విడుదల చేసింది. పోర్టుబ్లెయిర్‌కు పశ్చిమ వాయవ్య దిశగా 530 కిలోమీటర్ల దూరంలోనూ, బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్‌కు దక్షిణ నైరుతి దిశగా 950 కిలోమీటర్ల దూరంలోనూ, మయన్మార్‌లోని సిట్వే తీరానికి దక్షిణ నైరుతి దిశగా 870 కిలోమీటర్ల దూరంలోనూ కేంద్రీకృతమై ఉంది. ఇది మరింత బలపడి ఉత్తర ఈశాన్య దిశగా పయనిస్తుందని, మే 14 మధ్యాహ్నం నాటికి కాక్స్ బజార్ (బంగ్లాదేశ్), క్యాక్ ప్యు (మయాన్మార్) మధ్య తీరం దాటనుందని ఐఎండి అంచనా వేసింది. దీని ప్రభావంతో ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు, ఎపి, తెలంగాణ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మోఖా తీరం చేరితే బంగ్లాదేశ్, మయన్మార్‌లో విలయం తప్పదని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు. భూభాగంపైకి చేరే సమయానికి మోఖా తీవ్ర తుఫాన్‌గానే ఉంటుందని, గంటకు 75 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులకు, కుంభవృష్టి వర్షాలకు పేద దేశాలైన బంగ్లాదేశ్, మయన్మార్ అల్లకల్లోలం అవుతాయని అంచనా వేస్తున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1575, మృతులు 12

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,78,179

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1575 కేసులు నమోదయ్యాయి. మృతి 12 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,78,179కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,28, 417మంది కోలుకోగా 18 ,009మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,753చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,096కి చేరగా,80,18,345మంది వరకు కోలుకున్నారు.1,48,541మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,02,618కి చేరింది.అందులో 68,25,613మంది కోలుకున్నారు. 71,890 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,604కి చేరింది.అందులో 40,46,794మంది కోలుకున్నారు. 40,353 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,10,177కి చేరింది. అందులో 35,71,463మంది కోలుకున్నారు. 38, 075మంది మరణించారు.

# కోర్టు ఆదేశాలను కేంద్రం ధిక్కరిస్తోంది: సుప్రీంకు కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మే 12:** కేంద్రం కోర్టు ధిక్కరణకు పాల్పడుతోందంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తీర్పు ప్రకారం తాను తీసుకుంటోన్న చర్యలకు అడ్డుతగులుతోందని, ఢిల్లీ ప్రభుత్వ సేవల విభాగం కార్యదర్శి ఆశీషన మోరె బదలీని అమలు చేయడం లేదంటూ తన పిటిషన్‌లో ఆరోపించారు. ఐఎఎస్‌లు సహా ఇతర అధికారుల బదలీలు, నియామకాలపై ఢిల్లీ ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని గురువారం సుప్రీం తీర్పు వెలువరించిన విషయం విదితమే. దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చర్యలు ప్రారంభించారు. అభివృద్ధికి ఆటంకం కలిగించే అధికారుల భరతం పడతానని హెచ్చరించిన ఆయన, ఆశీష్‌ను విధుల నుంచి తప్పించారు. ఇదే ప్రస్తుత వివాదానికి కారణమైంది. ఈ విషయాన్ని ఢిల్లీ ప్రభుత్వం తరపున ఏఎమ్ సింఘ్వీ సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. మేం ఎవరిని బదలీ చేయమని వారు చెబుతున్నారు. కోర్టు తీర్పు ప్రకారం నేను ధిక్కరణ పిటిషన్ వేయొచ్చే. కానీ దానికి సమయం పడుతుంది. అందుకే మీరు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను అని సింఘ్వీ కోర్టుకు వెల్లడించారు. వచ్చే వారం దీనిపై వాదనలు వినేందుకు ప్రధాన న్యాయమూర్తి అంగీ కరించారు. అందుకే ఓ బెంచ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే ఆప్ ప్రభుత్వం ఆశీష్ మోరెను బదలీ చేసి, ఆయన స్థానంలో ఢిల్లీ జల్ బోర్డు మాజీ సిఇం ఎ.కె.సింగ్‌ను నియమించింది.

# అవసరమైతే మళ్లీ సుప్రీంకు వెళ్తా: ఉద్ధవ్



**ముంబై, మే 12:** శివసేన వర్సెస్ శివసేన వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సిఎం ఏక్ నాథ్ షిండే, బిజెపికి మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే సవాలు విసిరారు. ఎన్నికలకు వెళ్దాం రమ్మంటూ ఛాలెంజ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలకు వెళ్దాం రండి. ప్రజలే అంతిమ నిర్ణయం తీసుకుంటారు. నేను రాజీనామా ఇచ్చినట్టే, నైతిక బాధ్యత వహించి సిఎం కూడా రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. గత యేడాది తిరుగుబాటు చేసి, తన ప్రభుత్వం పడిపోవడానికి కారణమైన శివసేన ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీనిపై నిర్ణీత సమయంలోగా తగిన నిర్ణయం తీసుకోకుంటే మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం స్పీకర్ విదేశాల్లో ఉన్నారు. ఆయన తిరిగి రాగానే ఎమ్మెల్యేపై అనర్హత వేటుపై నిర్ణయం తీసుకోవాలి అని ఉద్ధవ్ డిమాండ్ చేశారు. దేశంలో నిస్సిగ్గు వ్యవహారాలు జరుగుతున్నాయని, వాటిని ఆపాలని ప్రధాన మంత్రితని కోరుతున్నా. మహారాష్ట్ర పేరు ప్రతిష్టలను దిగజార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలాంటివి జరగడానికి వీల్లేదు అని అన్నారు. గతేడాది మహారాష్ట్రలో రాజకీయ సంక్షోభం సమయంలో మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టిన విషయం విదితమే. ఈ నేథప్యంలో కోష్యారీపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఉద్ధవ్ డిమాండ్ చేశారు. ఒకరిపై చర్యలు తీసుకుంటే, ఇంకెవరూ ఇలాంటి చట్టవిరుద్ధమైన పనులు చేయరని అన్నారు.

# ఎన్‌ఆర్‌ఐ అకాడమీపై ఇడి నజర్ - రూ.306 కోట్ల ఆస్తుల జప్తు

**న్యూఢిల్లీ, మే 12:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక వైద్యకళాశాల పాలకవర్గ ప్రతినిదుల కార్యాలయంకు చెందిన 307 కోట్లరూపాయల ఆస్తులను ఇడి జప్తుచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిదిలో కేసులునమోదుచేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఈ ఆస్తులను జప్తు చేసినట్లు ప్రకటించారు. కొవిడ్‌రోగులనుంచిమాత్రమేకాకుండా కళాశాలల్లోప్రవేశం పొందగోరే విద్యార్థులనుంచి కూడా భారీ మొత్తాలువసూలుచేసి వాటిని మొత్తం ఇతర ఖాతాలకు బదలాయిస్తున్నట్లు ఇడి ఆరోపించింది. గుంటూరుజిల్లాలోని ఎన్‌ఆరః అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంస్థకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్‌లు నిమ్మగడ్డ ఉపేంద్రనాద్, మణి అక్కినేని అనే వారిపైనా చర్యలు తీసుకుంటున్నట్లుప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 15.61 కోట్ల బ్యాంకు ఖాతాల నగదును కూడా స్తంభింపచేసినట్లు ఇడి వివరించింది. భూములు,భవనాలు ఈ సంస్థకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లలోకూడా ఉన్నాయని ఇడి వివరించింది. మొత్తం జప్తుచేసిన ఆస్తుల విలువ మనీలాండరింగ్ నిరోధకచట్టం కింద మదింపుచేస్తే రూ.307.61 కోట్లవరకూ ఉన్నట్లు ఇడి ప్రకటించింది. ఎన్‌ఆర్‌ఐఅకాడమి అధికారులు, సభ్యులు అక్రమపద్దతుల్లో సొసైటీ భారీ మొత్తాలను వారి వ్యక్తిగతలబ్ధికోసం మళ్లించారని ఆరోపించింది. కొవిడ్‌రోగులకు భారీ మొత్తాలు ఛార్జిచేసారని, ప్రభుత్వం సిఫారసుచేసిన రేట్లకు రెట్టింపు వసూలుచేసినట్లు ఇడి ఆరోపించింది. అయితే వీటిని ఎక్కడా రికార్డుల్లోచూపించలేదని, అలాగే ఎంబిబిఎస్, పిజి విద్యార్థులనుంచి మేనేజ్‌మెంట్ కోటా కింద భారీ మొత్తం నగదు వసూలుచేసారని ఇడి వెల్లడించింది.

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
హనుమకొండ జిల్లా, కార్యనిర్వాహణ ఇంజనీర్, ఇరిగేషన్ డివిజన్ నంబర్ 3, వరంగల్ పరిధిలో ఊర చెరువు కట్ట, తూము మరియు మత్తడి మరమ్మతులు. అమ్మవారిపేట గ్రామము, కాజీపేట మండలము, హనుమకొండ జిల్లా నందు టెండర్ కొరకు టెండర్ నోటీసు నం.01/2023-24 తేది: 10.05.2023 లలో అంచనా విలువ మొత్తం రూ.2.586 లక్షలకు, కాజీపేట్ మండలంకు గాను టెండర్లు (1) మొదటిసారి ఆహ్వానించడమైనది. టెండర్లు లభ్యమగు తేది: 16.05.2023, ఉ.11.00 నుండి 23.05.2023 మ.3.00 వరకు లభించును. గమనిక: మిగతా వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in లో చూడగలరు.
సం/- కార్యనిర్వాహణ ఇంజనీర్, ఇరిగేషన్ డివిజన్ నంబర్ 3, వరంగల్
DIPR.No.1664-PP/CL/Advt/1/2023-24, తేది: 12.05.2023

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపాలిటీ కార్యాలయం మహబూబాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
E1/MHBD/MPLTY/EPROC-03/2023-24 తేది: 01.05.2023
1) ఇ-ప్రొక్యూర్‌మెంట్ యొక్క మొత్తం పనులు : 08 నం.లు. 2) పనుల రకం: సివిల్ పనులు మరియు ఇతరములు వగైరా, 3) బిడ్ ప్రారంభం మరియు ముగింపు : 12.05.2023 (మ.02.00గం.) నుండి 18.05.2023 (సా.05.00గం.). 4) ప్రైస్ బిడ్ తెరచు తేది: 18.05.2023 (సా.05.10గం.). మొత్తం విలువ : రూ. 43.47 లక్షలు. సంప్రదించు పేరు మరియు చిరునామా : M.A.E (9849302581) మరియు http://tender.telangana.gov.in.
సం/-. కమిషనర్, మహబూబాబాద్ మునిసిపాలిటీ.
DIPR.No.1607-PP/CL/Advt/1/2023-24 తేది: 12.05.2023

# వచ్చే యేడాది జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

## టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 12, ప్రభాతవార్త:** వచ్చే యేడాది కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని టిపిసిసి కాంగ్రెస్ చీఫ్ అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని రాజీవ్ గాండియన్ ఐడియాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ బిడ్డ రాహుల్ సిప్లిగంజ్‌కు ఆస్కార్ అవార్డు వచ్చినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం సన్మానం కూడా చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున రాహుల్ సిప్లిగంజ్‌కు రూ. 10 లక్షల నగదు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కోటి రూపాయలు ఇస్తామన్నారు. జూన్ 2న జరిగే క్విజ్ ప్రోగ్రాం బహుమతుల ప్రదానోత్సవానికి ప్రియాంకగాంధీ వస్తారన్నారు. ఆ రోజున రాహుల్ సిప్లిగంజ్‌కు పెద్దఎత్తున సన్మానం చేస్తామ న్నారు. పేద కుటుంబం నుంచి ఆస్కార్ స్థాయికి వెళ్లిన రాహుల్‌ను రాష్ట్ర ప్రభు త్వం గుర్తించకపోవడం శోచనీయమన్నారు. రాహుల్‌కు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పు డు అండగా ఉంటుందన్నారు. తెలంగాణలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి యువత పెద్దసంఖ్యలో తరలివచ్చి క్విజ్ పోటీల్లో పాల్గొనాలన్నారు. మహిళలకు స్కూటీలు, యువతకు ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లతోపాటు పలురకాల బహుమతులు అందజేస్తామన్నారు.



# హన్మకొండలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ప్రారంభం

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** జీవన శైలికి సరితూగే షాపింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తమ 30వ రూమ్‌ను హన్మకొండలో శుభారంభం చేశారు. పలువురు ప్రజాప్రతినిధుల సమక్షంలో పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం ఈ షోరూంను ప్రారంభించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. అంతేకాకుండా సినీతార పూజా హెగ్డే జ్యోతి ప్రజ్వలన చేశారు. తదుపరి పూజా హెగ్డే వైవిధ్య భరితమైన వస్త్రాను సందర్శించి అభినందనలు తెలిపారు. సంప్రదాయ శైలి మొదలుకుని, అత్యంత అధునాత జీవన శైలిని ప్రతిబింబిస్తూ అన్నితరాల వారి అభిరుచులకు సరితూగే కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. రాబోయే పెళ్లిళ్ల సీజన్‌కు సరిపోయే వస్త్రాభరణాలలో ఎన్నో వెరైటీలు లభించడం ప్రత్యేకతగా పేర్కొన్నారు. సౌత్ ఇండియా షాపింగ్ డైరక్టర్ సురేశ్‌సీర్ణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అగ్రస్థానంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ కొనసాగుతోందన్నారు. దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాల ప్రధాన నగరాలలో సైతం అతి త్వరలో షోరూమ్స్‌ను ప్రారంభించబోతున్నట్లు తెలి పారు. ఆరంభ ఆఫర్‌గా అన్ని వస్త్రాలను కాస్ట్ టు కాస్ట్ సేల్ ప్రాతిపదికన విక్రయిస్తున్నట్లు చెప్పారు. డైరక్టర్ అభినయ్ మాట్లాడుతూ కంచి, ధర్మవరం, అరణి, ఉప్పాడ, పోచంపల్లి, గద్వాల్‌కు చెందిన నాణ్యమైన పట్టు వెరైటీలు తమ షోరూమ్‌లో ఉన్నాయన్నారు. మరో డైరక్టర్ రాకేశ్ మాట్లాడుతూ అతి తక్కువ తరుగుతో, మజూరీ చార్జీలు లేని నగలను రాబోయే పెళ్లిళ్ల సీజన్‌లో అందుబాటులోకి ఉంచినట్లు తెలిపారు.

# మైనింగ్‌పై స్టార్టప్‌లు దృష్టి సారించాలి

## మైనింగ్ శాఖ కార్యదర్శి భరద్వాజ్

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** స్టార్టప్‌లు మైనింగ్ రంగంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర మైనింగ్ మంత్రిత్వ శాఖ వివేక్ భరద్వాజ్ తెలిపారు. మైనింగ్ రంగంలో అధికంగా వ్యాపారానికి మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తొలిసారిగా ఈ నెల 29వ తేదీన ముంబైలో నిర్వహించనున్న స్టార్టప్ సమ్మిట్‌కు సంబంధించిన లోగోను శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా భరద్వాజ్ మాట్లాడుతూ మైనింగ్ రంగంలో సాంకేతికంగా పలు సవాళ్లు ఉన్నాయని, ఇది స్టార్టప్‌లకు మంచి అవకాశం అవుతుందన్నారు. ఈ అవకాశాలను స్టార్టప్‌లు అందిపుచ్చుకోవాలని సూచించారు. వర్షాలు పడే సమయంలో, పొగ మంచు కమ్మినప్పుడు మైనింగ్ చేయడం కష్టతరమవుతుందని, అలాంటప్పుడు మైనింగ్ వర్కర్లతో కమ్యూనికేషన్ కూడా సాధ్యమవదని చెప్పారు. ఇలాంటి సవాళ్లను అవకాశాలుగా స్టార్టప్ కంపెనీలు మలచుకోవచ్చని సూచించారు. ఇటువంటి సవాళ్లకు సరైన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పరిష్కరించవచ్చని వెల్లడించారు.

# మోటార్‌బైక్, డిసిఎం ఢీ

## భార్యభర్తలిద్దరు దుర్మరణం.. అనాథలైన ఇద్దరు పిల్లలు

**నర్సాపూర్, మే 12, ప్రభాతవార్త:** బైక్‌పై బంధువుల వివాహానికి వెళ్తుండగా బైక్‌ను డిసిఎం ఢీకొనగా భార్య భర్తలిద్దరు మృతి చెందిన సంఘటన ఉదయం నర్సాపూర్ మెదక్ జాతీయ రహదారిలో రెడ్డిపల్లి సమీపంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం.. చిలిపిచెడ్ మండలంలోని రహీంగుడా తండాకు చెందిన నునావత్ రవిందర్(38) శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం స్వంత గ్రామమైన రహీంగుడా తండా నుండి భార్య అమృత (33)తో కలిసి ఎపి 23 ఏఎఫ్8810 నెంబర్ గల మోటార్ బైక్‌పై నర్సాపూర్‌లో జరిగే బంధువుల వివాహానికి బయిలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో రెడ్డిపల్లి సమీపంలోకి రాగానే ఎదురుగా నర్సాపూర్ వైపు నుండి వస్తున్న టీఎస్ 05 యుఈ9153 నెంబర్‌గల డిసిఎంను డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా రాంగ్‌రూట్‌లో నడుపుకుంటూ వచ్చి రవిందర్ బైక్‌ను ఢీ కొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో రివందర్ దంపతులకు తలకు తీవ్రంగా గాయాలు కావడంతో వారు అక్కడికక్కడే మృతి చెందా రని తెలిపారు డిసిఎం డ్రైవర్ సయ్యద్ రియాద్ మెదక్ పట్టణంలోని సుభాష్‌నగర్ వాసిగా తెలిసింది. మృతులకు కూతురు కృష్ణప్రియ 5వ తంగతి, కుమారుడు సాయిధనుష్ 3 తరగతి చదువుతున్నారు. దంపతుల మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరిలిం చారు. తల్లిదండ్రులిద్దరు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఇద్దరు పిల్లలు అనాధలుగా మిగిలిపోయారు. చిన్నారులను ఓదార్చేందుకు అక్కడున్నావెవరి వల్ల కాలేకపోయింది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

### మృత్యువులోనూ వీడని భార్యభర్తల బంధం

నర్సాపూర్ మండల పరిదిలోని రెడ్డిపల్లి గ్రామ బస్టాప్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయులు రవిందర్ అతడిభార్య అమృత ఇద్దరు మృతి చెందిడం పలువురిని కంటతడి పెట్టించింది. కాగా మృత్యువులోను వీరిద్దరు భార్యభర్తలు బంధం వీడలేదని పలువురు చర్చించుకుంటన్నారు.

### అనాధలైన పిల్లలు

రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ అతడి భార్య అమృత మృతి చెందడం వల్ల వారిద్దరు పిల్లలు అనాధలయ్యారు. మృతులు రవిందర్, అమృతలకు ఇద్దరు పిల్లలు కూతురు కృష్ణప్రియ,(11) కుమారుడు సాయిధనుష్)8) తల్లిదండ్రులు ఇద్దరు ఒకేసారి మృతి చెందడంతో ఈ పిల్లలు అనాధలయ్యారు.

# ఖమ్మం జిల్లా ఆసుపత్రికి బిఎఫ్‌హెచ్‌ఐ గుర్తింపు

## రాష్ట్రంలో 6వ దవాఖానగా గుర్తింపు

## దేశంలోనే అత్యధిక అక్రెడిటేషన్లతో తెలంగాణ జాతీయ రికార్డు

## వైద్య సిబ్బందికి మంత్రి హరీశ్‌రావు అభినందనలు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా దవాఖానకు బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్ గుర్తింపు దక్కింది. ముర్రుపాలు అందించడం, 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించేలా అవగాహన కల్పించే దవాఖా నలకు బేబీ బెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్ ఇనిషియేటీవ్ (బీఎఫ్‌హెచ్‌ఐ)లో భాగంగా ఈ సర్టిఫికెట్‌ను అందజేస్తారు. ఖమ్మం ఆసుపత్రితో కలిసి రాష్ట్రంలో 6 హాస్పిటల్స్ బీఎఫ్‌హెచ్‌ఐ గుర్తింపును పొందాయి. ఖమ్మం జిల్లా ఆసుపత్రికి బీఎఫ్‌హెచ్‌వో అక్రిడేషన్ రావడం హర్షణీయమని, దవాఖాన సిబ్బందికి వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 6 ప్రభుత్వ దవాఖానాలు ఈ గుర్తింపు సాధించడం గొప్ప విషయమన్నారు. సీఎం కేసీఆర్ సారధ్యంలో రాష్ట్ర ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని చెప్పడానికి ఇది మరో నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి ప్రత్యేక కార్యాచరణ ఫలితంగా రాష్ట్రంలో నవజాత శిశు మరణాలు, ఐదేండ్లలోపు పిల్లల మరణాలు తగ్గుముఖం పట్టాయని మంత్రి తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో బాన్సువాడలోని ఎంసీహెచ్ మొదటి బీఎఫ్‌హెచ్‌ఐ సర్టిఫికెట్‌ను సాధించింది. తరువాత జనగాం ఎంసీహెచ్, గజ్వేల్ ఏరియా హాస్పిటల్, సూర్యాపేట ఎంసీహెచ్, జహీరాబాద్ ఏరియా హాస్పిటల్స్ ఈ గుర్తింపును పొందాయి. ఇప్పుడు ఖమ్మం ఆసుపత్రి కూడా బీఎఫ్‌హెచ్‌ఐ గుర్తింపు లభించింది. దీంతో దేశంలోనే అత్యధిక బీఎఫ్‌హెచ్‌ఐ అక్రిడేటెడ్ ప్రభుత్వ దవాఖానాలున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సాధించింది. బిడ్డపుట్టిన అరగంటలోపే ముర్రుపాలు తాగించాలని, బిడ్డకు 6 నెలలపాటు తల్లిపాలు మాత్రమే తాగించాలని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. తద్వారా ఐదేండ్లలోపు పిల్లల మరణాలను 22 శాతం నివారించవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తల్లిపాల వినియోగం, శిశు మరణాల నివారణకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది.

# రాష్ట్రంలో గాలివాన బీభత్సం

- ధాన్యం, మొక్కజొన్న నీటిపాలు
- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, విరిగిపడిన చెట్లు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** తెలంగాణలో గాలివాన బీభత్సం సృష్టించింది. వివిధ జిల్లాల్లో వర్షంతో కూడిన గాలి వానతో విద్యుత్ స్తంభాలు నేలకొరకగా, చెట్లు విరిగిపడ్డాయి. పలు చోట్ల పిడుగులు పడ్డాయి. భారీ వృక్షాలు రోడ్ల మీదకు పడిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అంతేకాకుండా విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఆరబోసిన వరి ధాన్యం, మిర్చి, మొక్కజొన్న రాశులు నీటి పాలయ్యాయి. కల్లాలు, రోడ్లు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. గురువారం రాత్రి నుండి శుక్రవారం తెల్లవారు జాము వరకూ వీచిన గాలులు, వర్షానికి రాష్ట్రంలోని ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో పలు చోట్ల భారీగా గాలి దుమారంతో కూడిన వర్షం కురిసింది. రఘునాధపాలెం మండలంలో కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొచ్చిన మొక్కజొన్న పూర్తిగా తడిసిపోయింది. కొత్తగూడెం జిల్లా లో పలు చోట్ల భారీగా వర్షం కురిసింది. చర్ల, కరకగూడెం, దుమ్ముగూడెం, అశ్వారావుపేట్, చంద్రుగొండ మండలాల్లో గాలి వాన విరుచుకుపడింది. రంగారెడ్డి జిల్లా యాచారం, ఆమనగల్లు తదితర మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. భారీ వర్షానికి ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరబోసిన వరి ధాన్యం నీటిపాయింది. నల్లగొండ జిల్లా డిండి మండలంలో వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. పలు గ్రామాల్లో మామిడి కాయలు నేలరాలి రైతులు నష్టపోయారు. రంగారెడ్డి జిల్లా తక్కళ్లపల్లి, నానక్‌నగర్ తదితర గ్రామాల్లో ఆరబోసిన వడ్లు నీటిలో కొట్టుకు పోయాయి. ఖమ్మం వ్యావసాయ మార్కెట్‌లో దాదాపు 5 వేల మిర్చి బస్తాలు నీటి పాలయ్యాయి. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడ్డాయి.

# జూన్ 2 నుండి తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

## 10 రోజులపాటు నిర్వహణ

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రం అవతరించి ఈ ఏడాదితో పదేళ్ల వుతున్న సందర్భంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించింది. మరి కొద్ది రోజుల్లో పదవ సంవత్సరంలోకి అడుగు పెట్టబోతోంది. దీన్ని పురష్కరించుకుని జూన్ 2వ తేదీ నుండి 10 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా రాష్ట్ర ఆవిర్భావం నుండి ఇప్పటి వరకూ జరిగిన ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ ప్రగతిపై విస్తృతంగా ప్రచార కార్య క్రమాలను నిర్వహించనుంది. ప్రధానంగా దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా ఎదగడం, అభివృద్ధి, సంక్షేమ పథకాల అవసరం ఉందనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేయడంపై నిమగ్నమయ్యారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జిల్లా, మండల స్థాయిల్లోనూ దశాబ్ది వేడుకలను నిర్వహించేందుకు ప్రతిపాదనలను రూపొందించే పనిలో ఉన్నారు.

# ఒక్కరి పోరాటం వల్లే తెలంగాణ రాలేదు..

# సకల జనుల భాగస్వామ్యం వల్లే సాకారం

## ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 12, ప్రభాతవార్త:** ఒక వ్యక్తి పోరాటం వల్ల తెలంగాణ రాలేదని, సకలజనుల భాగస్వామ్యం వల్లే సాకారమైందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి(విఆర్ఏ జేఏసీ) ఆధ్వర్యంలో ఉద్యోగ, కార్మిక, సామాజిక సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం జేఏసీ సెక్రటరీ జనరల్ ఎస్‌కె.దాదేమియా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ విఆర్ఏలకు అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు, అర్హత ఉన్న వారికి పదోన్నతులు, 80 రోజుల సమ్మెకాలం వేతనం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలా ప్రభుత్వం స్పందించకుంటే తెలంగాణ పోరాటంలో విస్తృత ప్రజామద్దతుతో తెలంగాణ సాధించుకున్నట్లు విఆర్ఏలు కూడా గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలతో కలిసి ప్రజా ఉద్యమంగా విఆర్ఏలు మరో పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. మే 18న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కుటుంబ సభ్యులతో ప్రదర్శనలు చేసి, స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయాలని, మే 25న అన్ని కేంద్రాల్లో భారీ ప్రదర్శనలు చేసి కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించాలని, అన్ని ఉద్యోగ, ప్రజా, సామాజిక, కార్మిక సంఘాలను ఆహ్వానించాలని, మే 30న ఛలో హైదరాబాద్ సీసీఎల్‌ఏ కార్యాలయం వద్ద ధర్నా చేయాలని, అన్ని జిల్లాల్లో ఉన్న విఆర్‌ఏలంతా పెద్దసంఖ్యలో హాజరు కావాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, సిఐటియు ఉపాధ్యక్షుడు భూపాల్, జేఏసీ కోకన్వీనర్ వంగూరు రాములు, టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఎం.ప్రసాద్, ఏఐయుటియుసి రాష్ట్ర నేత ఆంజనేయులు, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శోభన్‌నాయకలన, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సుధాకర్, విఆర్ఏ కోకన్వీనర్‌లు మాధవ్ నాయుడు, రఫీ, వెంకటేశ్‌యాదవ్, బి.రాములు, చందు, వెంకటేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

# సిబిఎస్‌ఇ 10వ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** సీబీఎస్‌ఈ-2023 10వ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం సృష్టించింది. శ్రీచైతన్య స్కూల్ 498 టాప్ మార్క్‌తో ఆలిండియా నంబర్1గా మరోసారి రికార్డు సృష్టించింది. 497 మార్కులతో ఇద్దరు. 497 మార్కులు ఆపైన ముగ్గురు, 495 మార్కులు ఆపైన 5 మంది, 490 మార్కులు ఆపైన 46 మంది, 480 మార్కులు ఆపైన 442 మంది, 470 మార్కులు ఆపైన 1136 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సాధించారు. ఓవరాల్‌గా శ్రీచైతన్యలో 89 శాతం బ్రాంచీలు 100 శాతం పాస్ సాధించాయని శ్రీచైతన్య స్కూల్ డైరక్టర్ సీమ తెలిపారు. ఓవరాల్ శ్రీచైతన్య స్కూల్ పాస్ పర్సంటేజ్ 99.2 శాతం. మొత్తం శ్రీచైతన్య విద్యార్థులకు 500గాను యావరేజ్ మార్క్ 401 సాధించారని తెలిపారు. 496 మంది శ్రీచైతన్య విద్యార్థులు సబ్జెక్టుల వారీగా 100/100 మార్కులు సాధించారని చెప్పారు. శ్రీచైతన్య స్కూల్ కలిగిన మెజారిటీ రాష్ట్రాల్లో స్టేట్ టాప్ మార్కులతో పాటు అత్యధిక యావరజ్ మరియు పాస్ పర్సంటేజ్‌తో ఆలిండియాలోనే కాదు ఆయా రాష్ట్రాల్లో కూడా తామే నంబర్ 1గా ఉన్నామని సీమ తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరానికి దేశవ్యాప్తంగా సీబీఎస్‌ఈ నిర్వహించిన 10వ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్ టాప్ మార్క్‌లో గాని, సబ్జెక్టుల వారీగా నూటికి నూరు మార్కులతో అత్యధిక సంఖ్యలో ఫలితాలను సాధించి సంచలనాత్మక రికార్డు సృష్టించిందని చైతన్య స్కూల్ డైరక్టర్ సీమ తెలిపారు. ఐఐటీ-జేఈఈ, నీట్, ఒలింపియాడ్ వంటి జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్ష ఫలితాల్లో టాప్ ర్యాంకులతో నంబర్1గా నిలుస్తూ అటు స్టేట్ ఎస్ఎస్‌సీలోనూ, ఇటూ సీబీఎస్‌ఈలోనూ ఇంతటి సంచలనాత్మక ఫలితాలతో శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్ పాఠశాల విద్యకి అసలైన నిర్వచనంగా నిలిచిందని సీమ తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియంటెడ్ టీచింగ్ మెథడాలజీ, సీ-ఐపీఎల్, ఎంపీఎల్, సీ-బ్యాచ్, సివిల్స్, మెడికాన్ మరియు టెక్నో వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్ మరియు అంకిత భావంతో పనిచేసే అధ్యాపకుల వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని సీమ తెలిపారు. ఇంతటి అనితర సాధ్యమైన విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ బీఎస్‌రావు అభినందనలు తెలిపారు.

# ఎంసెట్ ఇంజినీరింగ్ పరీక్షలో మాల్‌ప్రాక్టీస్ కేసు

- మొదటి రోజు 94 శాతం మంది హాజరు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023 పరీక్షలో భాగంగా శుక్రవారం ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించారు. మొదటి రోజు ప్రారంభమైన పరీక్షలో ఉదయం సెషన్‌లో ఒక విద్యార్థిపై అధికారులు మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా మొబైల్ ఫోన్‌ను పరీక్షా కేంద్రంలోనికి తీసుకెళ్లడంతో విద్యార్థిపై అధికారులు మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశారు. శనివారం, ఆదివారం కూడా పరీక్షలు కొనసాగనున్నాయి. శుక్రవారం ప్రారంభమైన పరీక్షకు ఉదయం సెషన్‌లో 94.64 శాతం మంది.. మధ్యాహ్నం సెషన్‌కు 94.80 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 95 పరీక్షా కేంద్రాల్లో.. ఆంధ్రప్రదేశ్‌లో 18 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. పరీక్షను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. శుక్రవారం జరిగిన పరీక్షలో ఉదయం సెషన్‌లో తెలంగానలో 95.28 శాతం ఏపీలో 92.45 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌కు తెలంగాణలో 95.27 శాతం మంది.. ఏపీలో 93.24 శాతం మంది హాజరయ్యారు. మొత్తంగా రెండు సెషన్‌లకు కలిపి 68,749 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 65,120 మంది పరీక్షలకు హాజరయ్యారు. శనివారం జరిగే పరీక్షకు 69,017 మంది దరఖాస్తు చేసుకోగా.. ఆదివారం జరిగే పరీటలకు 67,588 మంది దరఖాస్తు చేసుకున్నారు.

### ఒక విద్యార్థిపై మాల్‌ప్రాక్టీక్ కేసు నమోదు

శుక్రవారం జరిగిన ఎంసెట్ ఇంజనీరింగ్ పరీక్షల్లో ఉదయం జరిగిన సెషన్‌లో ఒక విద్యార్థిపై మాల్‌ప్రాక్టీస్ కేసు నమోదు చేసినట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి తన వ్యక్తిగత ప్రదేశంలో మొబైల్ ఫోన్‌ను దాచుకొని పరీక్షా కేంద్రంలోనికి వెళ్లాడని.. అనంతరం పరీక్ష జరుగుతున్న సమయంలో అతను సెల్‌ఫోన్‌ను ఉపయోగిస్తున్న సందర్భంలో ఇన్విజిలేటర్/అబ్జర్వర్ గుర్తించి అతనిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# పాల రేట్లు ఇప్పట్లో తగ్గవు

## ఇండియన్ డెయిరీ అసోసియేషన్

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** దేశంలో పాల రేట్లు ఇప్పట్లో కిందికి దిగివచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఇండయన్ డెయిరీ అసోసియేషన్ వెల్లడించింది. ఈ మేరకు అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు రూపేందర్ సింగ్‌సోధీ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తగినంత దాణా దొరక్కపోవడంతో పాల ఉత్పత్తిలో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ఇదే సమయంలో పాలు ఇచ్చే పశువుల సంఖ్య కూడా వివిధ కారణాలతో తగ్గిపోయిందని చెప్పారు. పాల రేట్లు తగ్గడానికి బహుశా దీపావళి వరకూ వెయిట్ చేయాల్సిందేనన్నారు. గత 15 నెల్లో పాల రేట్లు 13 నుండి 15 శాతం వరకూ పెరిగాయని తెలిపారు.

# భార్య గొంతుకోసి హత్య చేసిన కసాయి

- నిందితుడు ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్

**హైదరాబాద్ (వనస్థలిపురం), మే 12, ప్రభాతవార్త:** మరో యువతితో వివాహేతర సంబంధం పెట్టుకుని, విడాకుల పత్రంపై సంతకం పెట్టమని భార్యను వేధింపులకు గురిచేస్తూ.. చివరకు కొడుకుల ముందే ఆమెను కత్తితో గొంతుకోసి హత్య చేశాడు ఓ కసాయి కానిస్టేబుల్. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గౌతమినగర్‌లో శుక్రవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మునగాల మండలం, నర సింహులుగూడేనికి చెందిన కుంచపు రాజ్‌కుమార్ (41) ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్. నగరంలోని హైకోర్టులో విధులు నిర్వర్తిస్తూ గౌతమినగర్‌లో నివాసముంటున్నాడు. 17 సంవత్సరాల క్రితం జనగామ జిల్లా దేవరుప్పలకు చెందిన శివరాత్రి ఇంద్రయ్య కుమార్తె శోభ (38)ను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు సాత్విక్(14), నితిన్(9). శోభ ఇంట్లో టైలరింగ్ చేసుకుంటూ భర్తకు చేదోడుగా ఉండేది. కొంతకలాంగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. రాజ్‌కుమార్ భువనగిరిలో విధులు నిర్వహిస్తున్న సందర్భంలో శోభ కుటుంబసభ్యులు రాజ్‌కుమార్ ప్రవర్తన సరిగాలేదని, తమ కుమార్తెను విడా కులు ఇవ్వమని వేధింపులకు గురి చేస్తున్నాడని కోర్టును ఆశ్రయించారు. అల్లుడు రాజ్‌కుమార్ ప్రవర్తనపై ఎస్‌పిఎస్ డిజిపికి సైతం ఫిర్యాదు చేసారు. అయినప్పటికీ రాజ్‌కుమార్ ప్రవర్తనలో మార్పు రాలేదు. రెండు రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాజ్‌కుమార్ గురువారం రాత్రి విధులు ముగించుకుని శుక్రవారం ఇంటికి వచ్చి పిల్లల ముందే భార్య శోభను ముఖంపై గుద్దాడు. దాంతో ఆమె భయపడి మొదటి అంతస్తు నుండి మెట్లపైనుండి కిందకు వస్తుండగా గేటువద్దకు రాగానే భర్త రాజ్‌కుమార్ ఆమె మెడపై కాలుపెట్టి కత్తితో గొంతు కోసాడు. ఆ సమయంలో పెద్దకొడుకు సాత్విక్ అడ్డురావడంతో అతనిపై కూడా కత్తితో దాడికి పాల్పడగా స్వల్పగాయాలతో అతడు వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జరిగిన సంఘ టనను గురించి పోలీసులు తెలిపాడు. సంఘటనా స్థలాన్ని వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి, ఇన్‌స్పెక్టర్ జలంధర్‌రెడ్డి పరిశీలించారు. కొనఊపిరితో ఉన్న శోభను అంబులెన్స్‌లో ఎక్కించగా ఆమె అప్పటికే మృతి చెందింది. మృతురాలి కుమారుడు సాత్విక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటుచేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



హత్యకు గురైన శోభ (ఫైల్)

### అక్రమ సంబంధమే హత్యకు కారణమా?

తమ కుమార్తెను హత్య చేసిన రాజ్‌కుమార్‌కు మరో యువతితో అక్రమ సంబంధం ఉందని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిం చారు. పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన నిర్వహించారు. రాజ్‌కుమార్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోక పోవడం మూలంగానే తమ కుమార్తె బలైందని మృతురాలి తండ్రి ఇంద్రయ్య ఆవేదన వ్యక్తం చేసారు.

## సోదరుడి మృతదేహాన్ని ముక్కలుచేసి.. గోనెసంచిలో కుక్కి..

# ఫుట్‌పాత్‌పై పడేసిన అన్నాచెల్లెలు

## దహన సంస్కారానికీ డబ్బులు లేకే ఇలా చేశాం!

**హైదరాబాద్ (మెహిదీపట్నం), మే 12, ప్రభాతవార్త:** మానవత్వం మంట కలిసింది. కుటుంబ కలహాలైనా.. ఆర్థిక లావాదేవీలైనా నేడు హత్యలకు దారి తీస్తున్నాయి. లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి వెలుగు చూసిన సంఘటన స్థానికులను ఒక్కసారిగా ఆందోళనకు గురిచేసింది. ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజేందర్‌నగర్ కాళిమందిర్ ఎన్‌ఎఫ్‌సిఎల్ కాలనీకి చెందిన అశోక్ (45) కొంతకాలంగా మద్యానికి బానిసై అనారోగ్యంతో బాధపడుతుండడంతో అతని అన్న రాజు, చెల్లి స్వరూప ఆసు పత్రిలో చూపించారు. కాగా, బాధితుడు అశోక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అయితే దహనసంస్కాలకు సైతం డబ్బులు లేకపోవడంతో అశోక్ మృతదేహాన్ని అన్నా, చెల్లెలు ముక్కలుగా చేసి గోనెసంచిలో కుక్కి ఆటోలో తీసుకొచ్చి లంగర్‌హౌస్ మిలటరీ ఏరియాలోని ఫుట్‌పాత్‌పై పడేశారు. ఈ క్రమంలో ఆటోలో తీసుకొచ్చిన గోనె సంచిని గమనించిన స్థానికులు వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా వారు అక్కడినుంచి పారిపోయారు. గోనె సంచి నుంచి రక్తం కారుతుండడాన్ని గమనించిన స్థానికులు వెంటనే లంగర్‌హౌస్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరు కొని గోనెసంచిని విప్పి చూశారు. గోనె సంచిలో ముక్కలుగా చేసిన శరీర భాగాలు కనిపించడంతో వాటిని శవపరీక్ష కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. సీసీ పుటేజిల ద్వారా రాజు, స్వరూపలను అదుపులోకి తీసుకొని విచారించామని, వారిద్దరి మానసిక పరిస్థితి సరిగా లేదని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య



బైరి సోని (ఫైల్)

**ఖానాపురం, మే 12, ప్రభాతవార్త:** పురుగుల మందుతాగి పంచాయతీ కార్య దర్శి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఖానాపురం మండలంలోని రంగాపురంలో శుక్రవారం జరిగింది. బైరి సోని(29) పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తి స్తున్నది. కొన్ని రోజులుగా సమ్మెలో ఉండి విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శి సోని శుక్రవారం ఎప్పటి మాదిరిగానే గ్రామ పంచాయతీకి వచ్చారని, తన కార్యాలయంలోనే పురుగులమందు తాగి ఆపస్మారకస్థితికి చేరుకోవడంతో గమనించిన స్థానికులు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతురాలికి ఒక పాప ఉంది. పంచాయతీ కార్యదర్శి మృతి విషయం తెలు సుకున్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భర్త వేధింపులతోనే చనిపోయినట్లు మృతురాలి తండ్రి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చినట్లు తెలిసింది. మృతురాలు సోని కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనివ్వాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నర్సంపేటలో పోస్టుమార్టం ప్రాంతం వద్ద ధర్నాను నిర్వహించారు.

## జైలుకెళ్లొచ్చిన రేవంత్‌రెడ్డి మా జాతులను విమర్శిస్తాడా?

### ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 12:** మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, గొల్ల కురుమ జాతులను ఉద్దేశించి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం టిఆర్ఎస్ఎల్‌పీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి రేవంత్‌రెడ్డి తీరును ఎండ గట్టారు. రేవంత్‌రెడ్డి గొల్ల కురుమ జాతులను అవమానపరిచారని మండిపడ్డారు. నీతి, నిజాయితీతో బతికే మా జాతుల గురించి రేవంత్‌రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లా డటం విచారకరమని ఎంపీ బడుగుల అన్నారు. రేవంత్‌రెడ్డి గతంలో కూడా కుల దురహంకారంతో మాట్లాడారని విమర్శించారు. తన కులం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ పాలన ఎలాగో తమ కులానికే తెలుసు అన్నట్లుగా సంకుచిత వ్యాఖ్య లు చేశారని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి తన నీచ రాజకీయాల కోసం కులాలను కించపరచడం తగదని హితవు పలికారు. రేవంత్ లాగా శ్రీనివాస్‌యాదవ్‌కు నేర చరిత్ర లేదని, ఓటుకు నోటు కేసులో దొంగ రేవంత్‌రెడ్డి అని మండిపడ్డారు. బడుగు, బలహీన వర్గాలకు కెసిఆర్ చేయూతనందిస్తే రేవంత్‌రెడ్డి కించపరుస్తు న్నాడని ఆరోపించారు. జైలులో చిప్పకూడు తిన్న రేవంత్‌రెడ్డి మా జాతులను విమర్శిస్తాడా అని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి గొల్ల కురుమలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ క్షమాపణ చెప్పకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని, ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని, తన బ్లాక్ మెయిలింగ్ పద్ధతిని మానుకోవాలని అన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్ష పదవిని డబ్బులు పెట్టి కొనుక్కున్నాడని ఆయన సొంత పార్టీ వాళ్లే చెబుతున్నారని విమర్శించారు. బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు సంపాదించడం రేవంత్ ప్రవృత్తి అని ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం ఆరోపించారు. శ్రీనివాస్ యాదవ్ రాజకీయాల్లో సీనియర్ అని చూడకుండా రేవంత్ కులం పేరుతో దూషించారని, రేవంత్ తక్షణమే గొల్లకుర్మలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ యాదవ్‌తో రేవంత్‌కు పోలికే లేదని ఆయన ఎద్దేవా చేశారు. గొల్ల కురుమలకు సిఎం కెసిఆర్ ఎంతో చేశారని చెప్పారు.



రేవంత్‌రెడ్డికి సంస్కారం లేదని వచ్చే ఎన్నికల్లో ఆయన ఎక్కడ పోటీ చేసినా గొల్లకురుమలు కంకణం కట్టుకుని ఓడిస్తారని అన్నారు. రేవంత్ దురహంకారానికి మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

## లైగర్ నష్టంపై న్యాయం చేయాలి

### ఫిల్మ్ ఛాంబర్ ఎదుట

### తెలంగాణ ఎగ్జిబిటర్స్ అండ్ లీజర్స్ అసోసియేషన్ ధర్నా

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** లైగర్ సినిమా విషయంలో తమకు జరిగిన నష్టానికి తగిన న్యాయం చేయాలని కోరుతూ ఫిల్మ్ ఛాంబర్ ఎదుట తెలంగాణ మూవీ ఎగ్జిబిటర్స్ అండ్ లీజర్స్ అసోసియేషన్ నిరవధిక దీక్షకు దిగింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఫిల్మ్ ఛాంబర్ వద్ద శుక్రవారం లైగర్ సినిమాకు సంబంధించిన డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబ్యూటర్లు పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి లైగర్ సినిమా డిస్ట్రిబ్యూషన్ తీసుకున్నామని, అయితే తమకు ఈ సినిమా వల్ల భారీ నష్టాలు వచ్చాయని తెలిపారు. సినిమాపై ఉన్న హైప్ కారణంగా అధిక ధరకు కొన్నామని, తీరా చూస్తే మూవీ డిజాస్టర్ కావడంతో తాము పెట్టిన ఖర్చులో సగం కూడా రాలేదని వాపోయారు. ఈ నష్టాల నుండి తమను గట్టెక్కించాలని డిమాండ్ చేస్తూ రోడ్ల మీదకు రావాల్సిన పరిస్థితి తప్పలేదన్నారు. గతంలో లైగర్ సినిమా డైరక్టర్ పూరీ జగన్నాథ్ తమను ఆదుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు. కాగా లైగర్ మూవీ 2022లో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ డిజాస్టర్‌గా నిలిచింది. విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ఈ సినిమా 200 కోట్ల రూపాయల బడ్జెట్‌తో పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కింది. కానీ విడుదల తరువాత ఈ సినిమాకు మినిమమ్ కలెక్షన్స్ కూడా రాలేదు. దీంతో చాలా చోట్ల ఎగ్జిబిటర్లు నష్టపోవాల్సి వచ్చింది.

## పెట్టుబడులకు అత్యంత ఆకర్షణీయ గమ్యస్థానం తెలంగాణ

### లండన్‌లో ఇన్వెస్ట్‌మెంట్ రౌండ్‌టేబుల్ సమావేశంలో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 12:** లండన్‌లోని భారత హై కమిషనర్ విక్రం కె. దురై స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇన్వెస్ట్‌మెంట్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ సమావేశానికి హాజరైన పలు కంపెనీల ప్రతినిధులు, ఇతరులకు తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక సమస్యలన్నింటిపైన దృష్టి సారించి, వాటి పరిష్కారానికి ప్రయత్నించామన్నారు. అనంతరం ఇన్నోవేషన్, మౌలిక వసతుల సదుపాయాల కల్పన వంటి అంశాలపై 9 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.



తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించి వ్యవసాయ రంగము, ఐటీ నుంచి మొదలుకొని అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికీకరణ వేగవంతమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో అనుమతుల విధానం గురించి ప్రత్యేకంగా మంత్రి కెటిఆర్ ప్రస్తావించారు. అత్యంత వేగంగా, పారదర్శకంగా పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే ఈ విధానం ఇప్పటికే అనేక ప్రశంసలను అందుకుందని, ఫలితాలను ఇచ్చిందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో టెక్నాలజీ ఆధారిత కంపెనీల పెరుగుదల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్, మొబిలిటీ, టెక్స్‌టైల్ వంటి రంగాలలో ఉన్న పెట్టుబడి అవకాశాలను మంత్రి కెటిఆర్ వివరించారు. హైదరాబాద్ నగరంలో ఉన్న ఇన్నోవేషన్ ఈకో సిస్టం, పరిశోధనా సంస్థలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు వలన ఆయా రంగాల్లో అభివృద్ధి వేగంగా కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుకె విద్యాసంస్థలు కింగ్స్ కాలేజ్, క్రాన్ ఫీల్డ్ యూనివర్సిటీ వంటి ప్రసిద్ధ సంస్థలతో చేసుకున్న భాగస్వామ్యాల ఏర్పాటును ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులతో ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి ముందుకు వచ్చి సంస్థలకు సహకరించేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాట్లాడిన ఇండియన్ హై కమిషనర్ విక్రమ్ కె. దురై స్వామి హెవీ మిషనరీ, ఏవియేషన్, డిఫెన్స్, ఎంటర్‌టైన్ మెంట్, ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో యూకే కంపెనీలతో భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలను వివరించారు. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, విభిన్న సంస్కృతుల సమ్మేళనమైన పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ ఒక అద్భుతమైన గమ్యస్థానమని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం గత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన అద్భుతమైన ప్రగతిని బ్రిటిష్ భారత వ్యాపారవేత్త కరంట్ బిల్లీ మోరియో ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేసిన నూతన సచివాలయం, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహం వంటి వాటిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రం గత 9 సంవత్సరాలలో సాధించిన ప్రగతి, ముఖ్యంగా ఆర్థిక ప్రగతి, సంపద సృష్టి వంటి అంశాలను వివరించారు. లండన్‌లో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ తెలంగాణ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ ఎన్నారై అఫైర్స్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 13

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 12:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 13 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,003పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4736 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,55,564మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,725మంది కోలుకోగా (99.49శాతం) శుక్రవారం 33 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 167కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో 8 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.

## 15న అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు

### తరుగు పేరుతో క్వింటాలుకు 10 కిలోల దోపిడీ

### రాష్ట్రకిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యాన్ని, తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం, తరుగు పేరు మీద క్వింటాలుకు 10కిలోల వరకు తీయడాన్ని ఆపాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట మండిపడ్డారు. మొక్కజోన కొనుగోలు కేంద్రాలను వెంటనే మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 15న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ పిలుపునిచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తడిసిన ధాన్యం, మక్కలు కొంటామని ప్రకటనలు గుప్తిస్తున్నారు. తప్ప లిఖితపూర్వక ఆదేశాలు ఇవ్వలేదన్నారు. మొక్కజొన్న పంట కొనుగోలు చేస్తామన్నారు. కానీ ఎక్కడా కొనుగోలు చేయడం లేదన్నారు. ఇప్పటి వరకు 19లక్షల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారని, ఆరు బయట వర్షానికి తడిసి పాడువుతుందని, కొనుగోలు కాక, ధాన్యాన్ని వర్షం నుంచి కాపాడుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. రుణాలీను రీ షెడ్యూల్ చేయాలని, రుణమాఫీ అమలు చేయాలన్న డిమాండ్‌లతో ఈ నెల 15న సచివాలయాన్ని ముట్టడిస్తామన్నారు.



శుక్రవారం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కూనంనేని

## బిఆర్ఎస్‌తో పొత్తు కుదరకపోతే 119 సీట్లలో పోటీ

### ఎమ్మెల్సీ సీట్లకు అంగీకరించేది లేదు..

### చర్చల తర్వాత నిర్ణయం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** బీఆర్ఎస్‌తో పొత్తు కుదరని పక్షంలో తెలంగాణలో 119 సీట్లలో పోటీకి వెనుకాడబోమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్సీ సీట్లకు అంగీకరించే ప్రసక్తే లేదని కుండబద్దలు కొట్టారు. శుక్రవారం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులు ఎవరి మెప్పు కోసమో మోకరిల్లే ప్రశ్న తలెత్తదని స్పష్టం చేశారు. అవసరమైతే తల ఇస్తాం తప్ప తలదించుకోమని ఉద్ఘాటించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టుల పోటీ ఖాయమని ఇందులో ఎలాంటి సందేహాలకు తావులేదని అన్నారు. బీజేపీని అధికారంలోకి రాకుండా చేసేందుకు బీఆర్ఎస్ నమ్మకమైన పక్షంలో పోరాడుతుందని, ఆ పార్టీతో కలిసి వెళ్లాలని తెలంగాణలో సిపిఐ, సిపిఎం పార్టీలు నిర్ణయించుకున్నాయన్నారు. బీఆర్ఎస్‌తో పొత్తుకు తాము సిద్ధం అని చెప్పాం. అదే మాటకు కట్టుబడి ఉన్నాం. ఇప్పుడు అదే చెబుతున్నాం. అదే సందర్భంలో పొత్తు అంటే గౌరవప్రదంగా ఉండాలి తప్ప ఒకరు ఆదేశించేవిధంగా ఉండకూడదని పేర్కొన్నారు. చర్చలు జరుపుదామని బీఆర్ఎస్ నుంచి కబురు వచ్చిందని చర్చల్లో తమ ప్రతిపాదనలు వారి ముందు ఉంచుతామని అన్నారు. చర్చలు గౌరప్రదంగా ఉంటే మంచిదని అభిప్రాయపడ్డారు. కొందరు తమకు బీఆర్ఎస్‌కు మధ్య పొత్తు కుదిరిందని కేసీఆర్ తమకు ఎమ్మెల్సీ సీట్లు, రాజ్యసభ సీట్లు ఇస్తామని చెప్పారని అందుకు తామ అంగీకరించినట్లు వార్తలు వచ్చాయని అసలు తాము కలవకుండానే కలిసినట్లు, ఎమ్మెల్సీలకు అంగీకరించినట్లు వార్తలు రావడం బాధాకరమని సాంబశివరావు పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఓట్లు వేయండి.. సిఎం అవుతా

### ఎన్నికల్లో త్రిముఖ పోటీకి దిగి బలికాలేను

### వ్యూహం నేను వేస్తా, పార్టీ బాధ్యత మీది

### మండల, డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్

**విజయవాడ,మే12, ప్రభాతవార్తప్రతినిధి:** ఓట్లు వేయకుండా సీఎం ఎలా అవుతానని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తన పార్టీ శ్రేణులను ప్రశ్నించారు. సీఎం, సీఎం అని కేకలు వేస్తే ముఖ్యమంత్రిని కాలేనన్నారు. రాష్ట్రంలో డిసెంబరులో ఎన్నికలు పెట్టే అవకాశముందని, జూలై నుంచి రాష్ట్రంలోనే ఉంటానని స్పష్టం చేసారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన జనసేన మండల, డివిజన్ అధ్యక్షుల సమావేశంలో పవన్ కల్యాణ్ తీవ్ర ఉద్వేగంతో మాట్లాడుతూ క్రేన్లతో గజమాలలు వేసే కన్నా, ఓట్లు వేయాలని, అలా చేస్తేనే తాను సీఎం అవుతానన్నారు. తాను మరో సారి ఎన్నికల్లో త్రిముఖ పోటీకి దిగి ఓడిపోవడానికి సిద్ధం లేనన్నారు. సిఎం అనే పదవి రావాలంటే సముచిత స్థానంలో గెలిపించాలన్నారు. తాను మానవతావాదిని, దేశభక్తుడిని, ఏటా కార్యకర్తల ఆరోగ్యం కోసం రూ.కోటి ఖర్చు చేస్తున్నానన్నారు. నేను సర్వస్వాన్ని వదిలి మీ కోసం 2014 మద్దతిచ్చామన్నారు. తప్పులు ఎండగట్టామన్నారు. ఫ్యూడలిస్టిక్ సిద్ధాంతాలతో రాష్ట్రాన్ని వైకాంగ్రెస్ పార్టీ నలిపేస్తోందన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న వైకాంగ్రెస్ పార్టీని గద్దె దించేయాల్సిందేనన్నారు. వ్యూహాలు నాకు వదిలి పార్టీ బాధ్యతలు మీరు తీసుకోండన్నారు. జూన్ నుంచి కార్యాచరణ రూపొందించి ముందుకెళ్దామన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా జనసేన, తెలుగుదేశం, బిజెపిల పొత్తు ఉంటుందన్నారు. ఏం చేసినా చెప్పి చేసానన్నారు. పొత్తుల ప్రభుత్వాన్ని గద్దెను ఎక్కిన తరువాత బలాబలాలను చూసి సీఎం అభ్యర్థిని నిర్ణయించుకోవాలన్నారు.

## గుజరాత్ టైటాన్స్‌పై ముంబయి ఇండియన్స్ సూపర్ విక్టరీ

### 27 పరుగులతో టైటాన్స్ ఓటమి.. సెంచరీతో అజేయంగా సూర్యకుమార్

**ముంబయి, మే 12:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 57వ మ్యాచ్‌పై అందరి దృష్టి ఎక్కువపడింది. రెండు దిగ్గజజట్లు హోరాహోరీపోరుకోసం వాంఖడే వేదిక అయింది. ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ భారీ స్కోరు లక్ష్యం విధించింది ఐదు వికెట్ల నష్టానికి 218పరుగులుచేసి ప్రత్యర్థికి 219 పరుగుల లక్ష్యం విధించింది. కానీ చివరి వరకూ పోరాడినా గుజరాత్ టైటాన్స్ ఎనిమిది వికెట్ల నష్టానికి 191 పరుగులుమాత్రమే చేయగలిగింది. చివరకు 27 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ విజయం సాధించింది. మరోపక్క వరుస విజయాలతో దూసుకుపోతున్న గుజరాత్ టైటాన్స్‌కు ముంబయిలో బ్రేక్‌పడింది. జీటీ జట్టు నిర్ణీత 20 ఓవర్లల ఎనిమిది వికెట్లకు 191 పరుగులుచేసింద.ఇ రషీద్‌ఖాన్ 32 బంతుల్లో 79 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. పదిసిక్స్‌లు, మూడు ఫోర్లతో వీర విహారంచేసాడు. డేవిడ్ మిల్లర్ 24 బంతుల్లో 41 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు, రెండుసిక్స్‌లు కూడా బాదాడు. విజయ్‌శంకర్ 14 బంతుల్లో 29 పరుగులుచేసి ఆరుఫోర్లుకూడా రాబట్టి మ్యాచ్‌లో రాణించాడు. వీరు మినహా మిగిలిన బ్యాటర్లు అందరూ విఫలం అయ్యారు. ఆకాశ్‌మధ్వల్ మూడు వికెట్లతో రాణించాడు. పియూష్ చావ్లా కార్తికేయ చెరో రెండు వికెట్లుసాధించారు. ఈ విజయంతో ముంబయి ఖాతాలో 14 పాయింట్లుచేరాయి. లీగ్ టేబుల్‌లో మూడోస్థానానికి చేరింది.



ఈ మ్యాచ్‌లో ఓడినా గుజరాత్ లీగ్ టాపర్‌గా తన స్థానం నిలబెట్టుకోగలిగింది. భారత లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు ఆరంభంలోనే వికెట్లు కోల్పోయింది. సాహా రెండు, హార్ధిక్‌పాండ్యా నాలుగు, శుభమన్‌గిల్ నాలుగు పరుగులతోనే ఈ మూడు వికెట్లుకోల్పోయింది. విజయ్‌శంకర్, డేవిడ్‌మిల్లర్ ముంబయి బౌలర్లను కాసేపు ఆడుకున్నారు. విజయ్‌శంకర్‌ను పియూష్‌చావ్లా ఔట్‌చేసాడు. అభినవ్‌మనోహర్‌రెండు, రాహుల్ తెవాటియా 14 పరుగులతోనిరాశపరిచారు. మిల్లర్ ఎల్బీ అయ్యాడు. అయితే చివరిలో రషీద్‌ఖాన్ సిక్సర్లతో గుజరాత్ విజయం కోసం పోరాడాడు. అయితే చేయాల్సిన లక్ష్యం ఎక్కువగా ఉండటంతో రషీద్‌ఖాన్ పోరాటం వృథాగా మిగిలింది. అంతకుముందు సూర్యకుమార్‌యాదవ్ 49 బంతుల్లో 103 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 11 ఫోర్లు, ఆరుసిక్స్‌లుసాధించి అజేయసెంచరీతో పోరాటంచేసాడు. దాంతో తొలుత బ్యాటింగ్‌చేసిన ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 218 పరుగుల భారీస్కోరుసాధించింది. వినోద్ 20 బంతుల్లో 30 పరుగులుచేసాడు. రెండుఫోర్లు, రెండు సిక్స్‌లుసాధించారు. ఇషాన్‌కిషన్ 20 బంతుల్లో 31 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు ఒకసిక్స్ సాధించాడు. రషీద్‌ఖాన్ నాలుగు వికెట్లతో మెరిసాడు. నేహాల్ వధేరా, సూర్యకుమార్‌యాదవ్‌లు జట్టును ఆదుకున్నారు. ఆరంభంనుంచే సూర్యకుమార్ యాదవ్‌క్రమేపీ రెచ్చిపోయాడు. మరో ఎండ్‌లోని వధేరా హిట్టింగ్‌చేసాడు. దాంతోముంబయి స్కోరుసాఫీగా సాగింది. మరోసారి బౌలింగ్‌కు వచ్చి రషీద్‌ఖాన్ వధేరాను ఔట్‌చేసాడు. మరో యువప్లేయర్ వినోద్‌కూడా మెరిపించాడు. వినోద్ ఔట్ అయ్యాకమ్యాచ్‌ను తనచేతుల్లోకి తీసుకున్న సూర్యకుమార్‌యాదవ్ చెలరేగిపోయాడు. దొరికినబంతిని దొరికినట్లు స్టాండ్స్‌లోకి పంపించాడు. ఈ క్రమంలో సూర్యకుమార్‌యాదవ్ 19వ ఓవర్‌ముగిసేసరికి 87పరుగులకుచేరాడు. చివరిఓవర్ తొలిబంతికి గ్రీన్‌సింగిల్‌తీయగా స్ట్రైకింగ్‌ఎండ్‌లోని సూర్యకుమార్ యాదవ్ వచ్చాడు. సెంచరీకి ఐదు బంతుల్లో 13 పరుగులు అవసరం అయింది. తొలినాలుగుబంతులకు పదిపరుగులు చేసాడు. చివరి బంతికి సిక్సర్‌బాదిన సూర్యకుమార్‌యాదవ్ ఐపిఎల్ కెరీర్‌లో తొలిశతకం బాదేశాడు.

## ముందస్తు అరెస్టు.. ఆపై పోలీసులు కాళ్లతో తన్నారు

### ప్రశ్నిస్తే జైలు, ఆస్పత్రి పాలు: ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 12, ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడంతోపాటు పోలీసులు విచక్షణారహితంగా కొట్టారని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ ఆరోపించారు. పోలీసుల దాడిలో గాయపడిన ఝాన్సీ దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్యాయాన్ని ప్రశ్నిస్తే జైలుపాలు, ఆస్పత్రిపాలు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి ఓ తంతుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనిధి, గురునానక్ ఇంజినీరింగ్ కళాశాల అనుమతులు రద్దు చేయాలంటూ ఎబివిపి ఆధ్వర్యంలో హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చామని ఝాన్సీ తెలిపారు.


ముందస్తుగా అరెస్టు చేసి ఎవరికి తెలియకుండా పోలీస్‌స్టేషన్‌కి తరలించడమే కాకుండా అక్కడ ఓ గదిలో బంధించి, నలుగురు కానిస్టేబుళ్లు తన్నడం, పరుష పదజాలాన్ని ఉపయోగించారని తెలిపారు. విధుల్లో ఉన్న ఎసిపి తమను కొట్టమని అక్కడున్న సిఐకి చెప్పి వెళ్లారని అన్నారు. విధుల్లో ఉన్న పోలీసులను అసలు టచ్ చేయలేదని, వారే తప్పుగా మాట్లాడు తున్నారని, పోలీసులు నన్ను కొట్టిన గదిలో సీసీ కెమెరాలు లేవని, నేను అనుకోకుండా చేసిన దానికి క్షమాపణ కోరినా కావాలని సీసీ కెమెరాలను ఆధారంగా చూపించి నాపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇది తెలంగాణ విద్యార్థులపై జరిగిన దాడి అని పేర్కొన్నారు.

పోలీసుల దాడిలో గాయపడి దిల్‌సుఖ్‌నగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, పలువురు బీజేపీ, ఏబీవీపీ నాయకులు పరామర్శించారు. కేసీఆర్ పోలీసులను అడ్డుపెట్టుకొని విద్యార్థులపై భౌతిక దాడులకు పాల్ప డుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల తీరుపై వారు మండిపడ్డారు.

## వైఎస్ వివేకా హత్య కేసులో కీలక ప్రక్రియ

### వివేకా లేఖకు నిన్ హైడ్రేట్ పరీక్షకు సిబిఐ కసరత్తులు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** ఉమ్మడి ఏపి మాజీమంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక ప్రక్రియ నిర్వహించేందుకు సిబిఐ సన్నద్ధమవుతోంది. హ త్యకు ముందు వివేకానంద రెడ్డి రాసినట్లుగా వున్న లేఖపై ఎవరెవరి వేలిముద్రలు వున్నాయో...? గుర్తించేందుకు సిబిఐ కసరత్తులు చేయసాగింది. ఇందుకు సంబంధిం చిన నిన్ హైడ్రేట్ పరీక్ష నిర్వహించేందుకు సిబిఐ సన్నాహాలు మొదలు పెట్టింది. ఇందుకు సంబంధించి అనుమతించాలని కోరుతూ సిబిఐ అధికారులు నాంపల్లి సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై నిందితులు అభిప్రాయాలను తెలపాలని కోర్టు ఆదేశించింది. వివేకానంద రెడ్డి హత్య జరిగిన ఆయన ఇంట్లో లభించిన లేఖను సిబిఐ అధికారులు 2022 ఫిబ్రవరి 11వ తేదీన సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపడం తెలిసిందే. ఇదే సమయంలో దీనిపై రెండు అంశాలపై వివరాలు తెలి యచేయాలని కోరడం విదితమే. ఇందులో మొదటిది ఈ లేఖను వివేకానంద రెడ్డి ఇష్టంతోనే రాశారా...? లేదా ఎవరైనా ఒత్తిడి చేస్తే రాశారా...? తేల్చాలని సిబిఐ అధికారులు తేదీన సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌ను కోరారు. దీనిపై విస్తృతంగా పరిశీలించిన తేదీన సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్ అధికారులు అంతకు ముందు వివేకా రాసిన ఇతర లేఖలను పరిశీలించి ఒత్తిడితోనే ఆయన ఈ లేఖను రాసినట్లు తేల్చారు. అప్పట్లో ఈ అంశం సంచలనం రేపగా తాజాగా ఇదే లేఖలో వున్న ఇతరుల వేలిముద్రలను గుర్తించేందుకు సిబిఐ నిర్ణయించింది. దీనిపై నిన్ హైడ్రేట్ పరీక్ష నిర్వహించాలని సిబిఐ అధికారులు ఇటీవలే సెంట్రల్ ఫోరెనిక్ ల్యాబ్ అధికారులను కోరారు. ఇందుకోసం సిబిఐ కోర్టులో అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. కాగా ఈ పరీక్ష ద్వారా వివేకా రాసినట్లుగా వున్న లేఖపై చేతిరాత, ఇంకు దెబ్బతినే అవకాశం వుందని సెంట్రల్ ఫోరెనిక్ ల్యాబ్ అధికారులు చెబుతున్నారు. సిబిఐ అధికారులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయసాగారు. వివేకా హత్య కేసులో ఆయన రాసినట్లుగా వున్న లేఖ కీలక సాక్ష్యంగా మారింది. ఒకవేళ నిన్ హైడ్రేట్ పరీక్షలో లేఖ దెబ్బ తిన్నట్లయితే కేసు విచారణతోపాటు ట్రయల్‌పై ఇబ్బంది వుంటుందనే ఉద్దేశంతోనే సిబిఐ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఈ లేఖ కలర్ జిరాక్స్ కాపీని భద్ర పరిచి అసలు ప్రతిని నిన్ హైడ్రేట్ పరీక్ష నిర్వహించేందుకు అనుమతించాలని సిబిఐ అధికారులు కోర్టును కోరారు. ఇదే సమయంలో కోర్టు విచారణలో కలర్ జిరాక్స్ కాపీని సాక్ష్యంగా పరిగణిం చాలని వారు కోరారు. వివేకాతో ఈ లేఖను బలవంతంగా రాయించినట్లుగా దస్తగిరి వాంగ్మూలంలో పేర్కొన్నారని సిబిఐ అధికారులు కోర్టుకు తెలిపారు. దీనిపై సిబిఐ కోర్టు జూన్ 2న విచారణ జరపనుంది.





## సిబిఎసిఇ 12వ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన నారాయణ

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** సీబీఎస్ఈ-2023కి సంబంధించి 12వ తరగతి ఫలితాల్లో నారాయణ జైత్రయాత్ర కొనసాగింది. మరోసారి అత్యుత్తమ మార్కులతో నంబర్ 1 స్థానాన్ని నిలుపుకుంది. 500 మార్కులకు గానూ 492 మార్కులను ఆఫాన్ అలిఫాకీ, 491 మార్కులను ఏఎల్ శంకర్, 491 మార్కులను అక్షత్ పాండే, 491 మారుకలను రింఝింమ్ గోరై, 490 మార్కులను ఎంవివి హర్షవర్తన్, 489, 488, 487 మార్కులను నలుగురు, 486 మార్కులను నలుగురు, 485 మార్కులను ఏడుగురు సాధించి రికార్డుల చరిత్రను కొనసాగించిందని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఈ రికార్డును నారాయణ 4 సంవత్సరాలు ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ద్వారా సాధించినట్టు తెలిపారు. 98 శాతం ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 22 మంది, 96 శాతం ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 51 మంది, 95 శాతం ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 138 మంది, 90 శాతం ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 429 మంది ఉన్నారన్నారు. ఇలాంటి రికార్డు దక్షిణ భారతదేశంలో మరే ఇతర విద్యాసంస్థ సాధించలేదని పేర్కొన్నారు. నారాయణకు సంబధించిన అత్యధిక బ్రాంచీల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. సీబీఎస్ఈ 12 వ తరగతి ఫలితాల్లో అత్యధిక శాతం విద్యార్థులు ఏ1, గ్రేడ్‌లు సాధించడం నారాయణ పటిష్ట ప్రణాళికకు, ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. అదే సమయంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను తమ రోజువారీ బోధనా ప్రణాళికలో భాగంగా బోధించడం ద్వారా నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నా రన్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను నారాయణ విద్యా సంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ కె పెనీత్ ప్రత్యేకంగా అభినందించారు.

# సూపర్ హీరో కాన్సెప్ట్‌తో 'ఏ మాస్టర్ పీస్'

తెలుగులో సూపర్‌హీరోస్ తరహా చిత్రాలు తక్కువే.. కానీ సరిగ్గా హ్యాండిల్ చేస్తే కచ్చితంగా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆ చిత్రాలూ ప్రూవ్ చేశాయి.. త్వరలోనే తెలుగులో మరో సూపర్ హీరో సినిమా రాబోతోంది.. ఈసినిమాకు ఏ మాస్టర్ పీస్.. అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. శుక్ర, మాటరాని మౌనమిది. అంటూ బ్యాక్ టు బ్యాక్ కమర్షియల్ హిట్స్‌తో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న సుకు పూర్వాజ్ డైరెక్షన్‌లో సినిమా బండి బ్యార్‌పై శ్రీకాంత్ కండ్రాగుల ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రెండో చిత్రమిది.. మొదటి చిత్రం సైఫై ..ఇతివృత్తంగా షూటింగ్ జరుపుకుంటుంది.. ఇపుడు లేటెస్ట్‌గా ఈ బ్యానర్ నుంచి వచ్చే రెండో మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఏ మాస్టర్ ఫీస్ అనేటైటిల్‌కు తగ్గట్టుగానే ఓ మాస్టర్ పీస్ లాంటి సూపర్ హీరో సినిమా రాబోతోందని ఈ పోస్టర్‌ను చూడగానే అర్ధమవుతోంది.. ఇప్పటి వరకు హాలీవుడ్‌లో వచ్చిన సూపర్ హీరోస్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా ఉంది లుక్. ఇప్పటి వరకు విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకున్న అరవింద్ కృష్ణ సూపర్‌హీరోగా నటిస్తున్నారు. ఈ మూవీని పోస్టర్‌లోనే అనేక విశేషాలు కన్పిస్తున్నాయి.. టైటిల్ లోని ఏ అక్షరం నిప్పులు చిమ్ముతూ వలయాకారంలో ఉంది. ఆ వలయం లోని శక్తి హీరోకూ ఉందనే అర్ధం వచ్చేలా అతని కుడిచేతికి సైతం అదే కన్పిస్తుంది.. అతని వెనుక శివలింగంతో పాటు, నెలవంక నుంచి పౌర్ణమి వరకూ చంద్రుడి పరిణామక్రం, కూడ ఉంది.. పోస్టర్‌లో ఎక్కువ ఆసక్తి కల్గిస్తున్న అంశంకూడ ఇదే. సిం పుల్‌గా కన్పిస్తున్నా.. చాలా పవర్‌ఫుల్ పాత్రనే డిజైన్ చేసినట్టున్నారు దర్శకుడు.. హాలీవుడ్ రేంజ్ కంటెంట్‌తో వస్తున్నారని అర్ధం అవుతోంది. పెద్దలతోపాటు పిల్లలకు కూడ నచ్చేలా ఈ సూపర్‌హీరో పాత్రను డిజైన్ చేశారు. అరవింద్‌కృష్ణ, అషురెడ్డి, స్నేహగుప్తా, జ్యోతిరాయ్, అర్చనా అనంత్, జయప్రకాష్



# 'అన్‌స్టాపబుల్' త్వరలో రాబోతోంది

'పిల్లా నువ్వులేని జీవితం', 'ఈడోరకం, ఆడోరకం' వంటి హాస్యభరిత ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలోరూపొందుతున్న హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'అన్‌స్టాపబుల్'.. బిగ్‌బాగ్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నక్షత్ర, ఆక్సా ఖాన్ హీరోయిన్లు.. ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో




రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన అన్‌స్టాపబుల్ టీజర్,పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను ఖరారుచేశారు. తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు. జూన్ 9న ఈచిత్రం విడుదల కానుంది.. హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. బ్లాక్‌బస్టర్ ధమాకా కంపోజర్ బీమ్స్ సిసిరోలియో ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు..

# నిఖిల్ నేషనల్ థ్రిల్లర్ 'స్పై'

నిఖిల్ పాన్-ఇండియన్ మూవీ, నేషన్‌థ్రిల్లర్ 'స్పై'.. (మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను) అనే నినాదం ఇచ్చిన సుభాష్ చంద్రబోస్ యొక్క రహస్యాల ఆధారంగా రూపొందించబడిందని మేకర్స్ ఇటీవల విడుదల చేసిన వీడియో ద్వారా సూచించిన సంగతి తెలిసిందే.. ఢిల్లీలో చారిత్రా త్మకం ఈవెంట్ చోటుచేసుకో నుంది. స్పై టీజర్ మే15న కర్తవ్య పథ్ (రాజ్‌పథ్)లో విడు దల కానుంది.. ఈ ఐకానిక్ ల్యాండ్ మార్క్‌లో మూవీ టీజర్ లాంచ్ కావటం ఇదే తొలిసారి.. కౌంట్ డౌన్ ఇపుడు ప్రారంభమవుతున్నందున మీ క్యాలెండర్‌లను మార్క్‌చేసుకోండి. అందరితోపంచుకోండి.. అద్భుతమైన ఘట్టం ఒకటి తెరపైకి రాబోతోందని అందరికీ తెలియజేయండి అంటూ మేకర్స్ ప్రకటించారు.. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు . ఈ చిత్రాన్ని ఈడీ ఎంటర్‌టైన్ మెంట్స్ పై కె.రాజశేఖర్‌రెడ్డి, సిఇఒగా చరణ్‌తేజ్ ఉప్పలపాటి నిర్మించారు.. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా కన్పించనుంది.. సన్యా ఠాకూర్ సెకండ్ ఫీమేల్ లీడ్‌లో పవర్‌ఫుల్ రోల్ పోషి స్తోంది.. ఆర్యన్ రాజేష్ తన కమ్‌బ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో నటిస్తున్నారు. కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈ ఏడాది జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.





స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ దర్శకురాలు నందినిరెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ నటించిన కంప్లీట్ ఫ్యామిలీ మూవీ అన్నీ మంచి శకునములే.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. మే 18న ఈచిత్రం విడుదల కానుంది.. చిత్రంలో కీలకపాత్రలో నటించిన ప్రముఖ సీనియర్ నటి **గౌతమి** మీడియాతో మాట్లాడారు.

# గౌరవంగా భావిస్తున్నా

**ఇది మీకు సెకండ్ ఇన్నింగా?.. థర్డ్ ఇన్నింగా?**

ఎలా అయినా అనుకోవచ్చు.. ఇన్నింగ్ ఉండటమే సంతోషం (నవ్వుతూ)

**ఇప్పటికీ షూటింగ్, సినిమాను ఎంజాయ్ చేయగలుగుతున్నారా?**

ఎంజాయ్ చేయగలుగుతున్నాను కాబట్టే ఇంకా చేయగలుగుతున్నాను.. ఈ విషయంలో సంతోషపడుతున్నాను. ఒక రకంగా గర్వపడతున్నాను.. సినిమా నా ఫస్ట్ లవ్ అనే అనొచ్చు... సినిమా అనేది ఎండ్ లెస్.. నటిగా కాకుండా సినిమాకు సంబంధించిన చాలా విభాగాల్లో పనిచేశాను.. కానీ ఇప్పటికీ అదే ఎక్స్ యిట్‌మెంట్ .నేర్చుకోవటానికి చాలా ఉంది. ఇపుడు ఫిల్మ్ మేకింగ్ ఇంకా ఆసక్తికరంగా ఉంది.. యంగ్‌స్టర్స్ చాలా ఇంపాక్ట్ ఫుల్ సినిమాలు చేస్తున్నారు.



> నా కెరీర్ ప్రారంభంలో రాజేంద్రప్రసాద్‌గారితో నటించాను.. మళ్లీ ఇపుడు అదే జోడీలో చేయటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇప్పటికీ తను ఉండే సన్నివేశంపై అందులో కన్పించే నటీనటులపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహించటం నాకు చాలా ముచ్చటేసింది. నిజంగా అలాంటి అంకితభావం ఉండాలి..

**'అన్నీ మంచి శకునములే' చిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర పేరు మీనాక్షి... చాలా లవ్లీ క్యారెక్టర్. ఒక డ్రీమ్ మదర్.. వైఫ్, ఫ్రెండ్ ఎలా ఉండాలని ఉంటుందో మీనాక్షి పాత్ర అలా ఉంటుంది. తను ఫ్యామిలీని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా చెప్పాల్సింది నా కెరీర్ ప్రారంభంలో రాజేంద్రప్రసాద్‌గారితో నటించాను.. మళ్లీ ఇపుడు అదే జోడీలో చేయటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇప్పటికీ తను ఉండే సన్నివేశంపై అందులో కన్పించే నటీనటులపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహించటం నాకు చాలా ముచ్చటేసింది. నిజంగా అలాంటి అంకితభావం ఉండాలి

**ఈచిత్రంలో మీ ప్రయాణం ఎలా మొదలైంది.?**

స్వప్నగారు ఫోన్‌చేశారు. గౌతమిగారు ఇందులో ఒక పాత్ర ఉంది. మీరు తప్ప ఎవరూ కన్పించటం లేదు. ఒకసారి వింటారా? అని అడిగారు. విన్నాను.. చాలా నచ్చింది. అలా జర్నీ మొదలైంది.

**మహిళా దర్శకురాలు మహిళా నిర్మాత, అంతా ఫీమేల్ డామినేషన్ కన్పింసుంది కదా?**

మంచిదే కదండి.. (నవ్వుతూ).. నేను ఎపుడూ జెండర్‌ని బట్టి ప్రతిభ, సామర్ధ్యాన్ని జడ్జ్ చేయను.. ఒక లక్ష్యం ఉంటే దాని కోసం ఎవరైనా ప్రయత్నించాల్సిందే.. ఈ విషయంలో అయితే అద్భుత మైన ప్రొడ్యూసర్, అద్భుతమైన డైరెక్టర్ నందినిరెడ్డి గోల్డెన్ హార్ట్ డైరెక్టర్.. తను ఎపుడూ ప్రశాంతంగా ఉంటుంది. స్వయం నియంత్రణ ఉన్న దర్శకురాలు..స్వప్నగారు విషయానికొస్తే. ఒక గొప్ప నిర్మాతకు ఉండాల్సిన లక్షణాలన్నీ తనలోకన్పించాయి.. నేను ఎక్కడో చెన్నైలో ఉంటే వెదికి పట్టుకుని మరి కథని ఆపాత్రని చెప్పించారు.. ఒక దర్శకుడి విజన్‌కి తగ్గట్టు పనిచేసే, వారికి ఏం సమకూర్చాలో తెలిసి నిర్మాత ప్రియాంక.. స్వప్న ఇద్దరూ వండర్‌ఫుల్ ప్రొడ్యూసర్స్.. ఈ విషయం లో అశ్వనీదత్ గారికి నిజంగా హ్యాట్సఫ్ . ఇద్దరు పిల్లల్ని ఎంతో చక్కగా ప్రోత్సహించి ఇంత గొప్ప స్థితికి తీసుకొచ్చారు.

**కొత్త సినిమాల గురించి?**

బోయపాటిగారి సినిమా చేస్తున్నాను. అలాగే ఒక వెబ్‌సిరీస్ పూర్తయింది.. అలాగే మరోఅమెజాన్ వెబ్‌సిరీస్ చేస్తున్నాను. ఇంకా కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి..

**మీ ప్రాజెక్టులు చూస్తుంటే వచ్చిన గ్యాప్‌ను ఫిల్‌చేయటానికి ప్రయత్నిస్తున్నారని అనుకోవచ్చా?**

నేను వర్క్ హాలిక్ . ఏదో పని ఉండాల్సిందే.. ఇన్నాళ్ల తర్వాత కూడా ఇలాంటి మంచి పాత్రలు వెతుక్కుంటూ రావటం ఒక గౌరవంగా భావిస్తున్నాను.

**మీ అమ్మాయికి నటనపై ఆసక్తి ఉందా?**

మా అమ్మాయి ఫిల్మ్ మేకింగ్ చదువుతోంది..తనకు కెమెరా వెనుక ఉండటం ఇష్టం.

# సత్యదేవ్ 'జీబ్రా'




టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జీబ్రా.పద్మజ ఫిలింస్ ప్రై.లి ,ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ సినిమాలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ప్రముఖ నటుడు సత్యరాజ్ కీలకపాత్రలో కన్పించనున్నారు. సత్య, సునీల్ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ 80 శాతం పూర్తయింది.. మేకర్స్ తాజాగా శుక్రవారం పోస్ట్‌ప్రొడక్షన్ పనులను ప్రారంభించారు. త్వరలోనే ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఇదివరకు ఎన్నడూ చూడని ఆర్థిక నేరాల నేపథ్యంలో యదార్ధ సంఘటన స్ఫూర్తితో ఈచిత్రం రూపొందనుంది.. ఈచిత్రానికి కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. సుమన్ ప్రసార బాగే సహనిర్మాతగా ఉన్నారు. ఈచిత్రం తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా విడుదల కానుంది.

# 'నేను స్టూడెంట్ సార్' రిలీజ్ డేట్

'స్వాతిముత్యం' సినిమాతో సక్సెస్‌ఫుల్‌గా అరంగేట్రం చేసిన యంగ్ హీరో బెల్లంకొండ గణేష్. ఇపుడు 'నేను స్టూడెంట్ సార్' తో థ్రిల్ ఇవ్వటానికి రెడీ అవుతున్నారు.. ఈచిత్రానిక రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై 'నాంది' సతీష్ వర్మ నిర్మించారు. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం టీజర్‌పై మంచి అంచనాలు నెలకొల్పాయి.. ఫస్ట్ సింగిల్‌కు మంచి ఆదరణ లభించింది.. కాగా, ఈచిత్రం కొత్త విడుదల తేదీకి సంబంధించి అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. నేను స్టూడెంట్ సార్ జూన్ 2న విడుదల కానుంది.. జూన్ రెండో వారంల తర్వాత విద్యాసంస్థలకు వేసవి శెలవులు ముగుస్తాయి కాబట్టి ఇది అనువైన డేట్‌గా తెలిపారు. గణేష్, అవంతిక దస్సాని సహా ప్రముఖ తారాగణం ఉన్న ఈ పోస్టర్‌ద్వారా మేకర్స్ అనౌన్స్‌చేశారు. రిలీజ్ డేట్ ఎంతోదూరంలో లేదు కాబట్టి ప్రమోషన్స్ జోరు పెంచనున్నారు. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో కన్పించనున్నారు. కృష్ణచైతన్య కథ అందించారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..



# 'సుడిగాలి' సుధీర్ కొత్త చిత్రం


సుడిగాలి సుధీర్, దివ్య భారతి హీరోహీరోయిన్లుగా 'పాగల్' ఫేమ్ దర్శకుడు నరేష్ కుప్పిలి దర్శకత్వం వహిస్తున్న చిత్రం ఎస్ఎస్4.. నిర్మాతలు చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల , బెక్కం వేణు గోపాల్.. లక్కీమీడియా , మహారాజా క్రియేషన్స్ బ్యానర్స్ ఈచిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. శుక్రవారం ఈసినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ప్రముఖ నిర్మాతలు డి.సురేష్‌బాబు, కెఎస్ రామారావు, సూర్యదేవర రాధాకృష్ణ, కెఎల్ దామోద ప్రసాద్ ఈ




పూజాకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. చదలవాడ శ్రీనివాసరావు క్లాప్ ఇచ్చారు. జెమిని కిరణ్ కెమరా స్విచ్చాన్ చేశారు.. నిర్మాత చంద్ర శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమా స్క్రిప్టు ఏడాది క్రితం ఫైనల్ అయ్యిందని, 4,5 నెలల నుంచి ప్రీప్రొడక్షన్ గట్టిగా చేశామన్నారు.. ఈసినిమాకు సంబంధించి బెక్కం వేణుగోపాల్‌గారే కర్త,కర్మ, క్రియ అన్నారు. ఈసినిమాకు లియో మ్యూజిక్ అందిస్తున్నారని తెలిపారు. మాచిత్రాన్ని అందరూ సపోర్ట్‌చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు నరేష్ కుప్పిలి మాట్లాడుతూ, సుధీర్‌గారికి ఈ కథను ఒక గంట నెరేట్ చేయగానే ఆయనకు బాగా నచ్చి ఒప్పుకున్నారని అన్నారు. మా ప్రొడ్యూసర్స్ ఈసినిమా విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా అన్నీ చేసి పెట్టారన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్, హీరో సుడిగాలి సుధీర్ తదితరులు మాట్లాడారు.

# 'చక్రవ్యూహం' టీజర్ రిలీజ్

విలక్షణ పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు అజయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'చక్రవ్యూహం'.. చెట్కూరి మధుసూధన్ దర్శకత్వం వహిస్తున్నారు. సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత శ్రీమతి సావిత్రి నిర్మిస్తున్నారు. ఈసినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్ 2న విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా టీజర్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈచిత్ర దర్శకుడు మధుసూధన్ మాట్లాడుతూ, మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను దివంగత సూపర్‌స్టార్ కృష్ణగారు విడుదల చేశారని



గుర్తుచేసుకున్నారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. యూనిట్ బాగా సహకరించిందన్నారు. ప్రముఖ నటుడు అజయ్ ఈచిత్రంలో పవర్‌ఫుల్ పోలీసు రోల్‌లో కన్పించనున్నారని తెలిపారు. విడుదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. అద్భుతమైన విజువల్స్ చాలా బాగున్నాయి.. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్ని జూన్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకులముందుకు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. అజయ్,జ్ఞానేశ్వరి, వివేక్‌త్రివేది, ఊర్వశి పరదేశి, ప్రజ్వా నయన్, శుభలేఖ సుధాకర్, రాజీవ్‌కనకాల, ప్రియ, శ్రీకాంత్ అయ్యంగార్, కిరీటి, రాజ్ తిరందాసు, రవితేజ, మోహన్ తదితరులు నటిస్తున్నారు.

# మండుటెండల్లో.. చల్లగా !

వేసవిలో కాలానుగుణంగా లభించే పండ్లతో సలాడ్లు చేసుకుని తింటే ఆరోగ్యానికి మంచిది. ఈ కాలంలో వచ్చే కీరా, బొప్పాయి, కర్బూజాల్లో నీటిశాతం ఎక్కువగా ఉండటంతోపాటు పోషకాలు, పీచు సమృద్ధిగా ఉంటాయి. వీటితో వేసవిలో చల్లగా గడిపెయ్యండి మరి.

సలాడ్ల వల్ల శరీరానికి పోషకాలు లభి స్తాయి. అంతేకాదు మధ్య మధ్యలో తీసు కోవడం వల్ల ఆకలి వేయదు. బరువూ నియంత్రణలో ఉంటుంది.



ఈ సలాడ్లను పచ్చిగా, పప్పు, అన్నం కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు. ఇవి పొట్టను తేలికగా, బరువును అదుపులోనూ ఉంచు తాయి. తేలిగ్గా చేసుకోగలిగే రెండు సలాడ్లను చూడండి..

**పుచ్చపండుతో..**

**కావాల్సినవి:** పుచ్చకాయ ముక్కలు – నాలు కప్పులు, కీరా – రెండు (గుండ్రంగా చక్రాల్లా తరగాలి), నిమ్మకాయ–ఒకటి (రసం తీసి పెట్టుకోవాలి), నల్ల ఉప్పు, చాట్ మసాలా– తగినంత యాపిల్, కమలాపండు ముక్కలు– రెండు కప్పులు

**తయారీ :** పెద్ద గిన్నెలో పుచ్చపండు, కీరా, యాపిల్, కలా పండు ముక్కలు వేసి కలపాలి. దీనికి నల్ల ఉప్పు, చాట్ మసాలా, కాస్తంత నిమ్మరసం కలిపి కాసేపటి తర్వాత తింటే చాలా బాగుంటుంది.

**కీరాతో..** వేసవిలో అధికంగా దొరికే కీర దోసకాయ శరీరానికి చలువ చేస్తుంది. దీంట్లో నీరు సమృద్ధిగా ఉండటం వల్ల తీసుకంటే దాహం తగ్గుతుంది, కడుపు నిండినట్టని పిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు దీన్ని ఎక్కువగా తీసుకోవాలి.



**కావాల్సినవి :** కీరా – రెండు, నిమ్మకాయ – ఒకటి, వేయించిన జీలకర్ర పొడి – అర చెంచా, ఉప్పు తగినంత

**తయారీ :** కీరాను శుభ్రంగా కడిగి పొట్టు తీయాలి. చక్రాల్లా కోసం పెద్ద గిన్నెలో వేయాలి. దీంట్లో వేయించిన జీలకర్ర పొడి, ఉప్పు వేసి, నిమ్మరసం చల్లి బాగా కలపాలి. అంతే చల్లచల్లని కీరా సలాడ్ సిద్ధం. ❑

# ఎంతో మంది మహిళలకు జీవనోపాధి..

**కుటుంబాన్ని పోషించుకోవడం కోసం రోడ్డువారన చిరు వ్యాపారాలు చేసిన నేపథ్యం ఆమెది. భవిష్యత్తులో కూడా రోడ్డువార వ్యాపారానికే పరిమితం కావాలనుకోలేదామె! మరో అడుగు ముందుకేసింది. మసాలాల వ్యాపారంలో విజయం సాధించి 30 మందికి జీవనోపాధినీ, లక్షల టర్నోవర్‌నీ సొంతం చేసుకుంది కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన వర్మని సుచరిత.**



జాతర్లు, ఉత్సవాల సమయంలో రోడ్డు వారన చిన్నచిన్న దుకాణాలు పెట్టి వస్తువులు అమ్ముతుంటారు గమనించారా? సుచరిత కూడా మొదట్లో అలా జాతర్లలో కుంకుమ అమ్మి కుటుంబాన్ని నెట్టుకొచ్చేది. భర్త రమేష్ ఓ ప్రైవేట్ కంపెనీలో ఎలక్ట్రీషియన్. చాలీచాలని ఆదాయం. ఇద్దరు ఆడపిల్లల్ని పెంచి పెద్దచేయాల్సిన బాధ్యత. ఇంతలో భర్త పనికోసం బెంగళూరు వెళ్లాల్సి వచ్చింది. మరో వైపు తనూ మేడారంలాంటి జాతర్లకి వెళ్లాల్సి వస్తే కొన్ని రోజులపాటు ఇంటికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి. ఇలాకాదు. ఊళ్లోనే ఉండి సొంతంగా ఏదైనా చేద్దామనుకుంది. పెట్టుబడి కోసం ఎంతమందిని అడిగినా నిరాశే ఎదురయ్యింది. వీళ్ల ఆర్థిక పరిస్థితి చూసి రుణం ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు. భర్త నుంచి రూ.10వేలు తీసుకుని.. దాంతోనే 2019లో మసాలాల విక్రయం ప్రారంభించింది సుచరిత. హైదరాబాద్, వరంగల్ నుంచి మసాలా దినుసులు తెచ్చి భర్త, కుమార్తెతో కలిసి వాటిని చిన్న ప్యాకెట్లలో నింపి కీర్తన అనే పేరుతో స్థానికంగా ఉన్న చిన్న దుకాణాల్లో అమ్మేది. వాటి నాణ్యత బాగుండటంతో కొద్దికాలానికే రోజుల్లోనే వీటికి డిమాండ్ పెరిగినా, ప్రారంభించిన కొద్దిరోజులకే కొవిడ్ దెబ్బ తాకింది.

**రుణం దొరకడంతో...**

సవాళ్లని తట్టుకుని ముందుకు సాగుతున్న సుచరిత పట్టుదలని గమనించిన మెప్మా అధికారులు రుణం ఇచ్చి ప్రోత్సహించారు. దీంతో మరో ఇద్దరు మహిళలకు మసాలా ప్యాకెట్ల తయారీలో శిక్షణ ఇచ్చి వ్యాపారాన్ని విస్తరించారామె. వ్యాపారం ఊపందుకోవడంతో బ్యాంకులో రూ.లక్ష రుణం తీసుకొని ప్యాకెట్ల రవాణాకు వ్యాన్ కొనుకోలు చేశారు. భర్త రమేశ్ కూడా ప్రైవేట్ ఉద్యోగాన్ని వదిలేసి.. సుచరిత వ్యాపారానికి అండగా నిలిచారు. మసాలా దినుసుల ప్యాకెట్లను వ్యాన్‌లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా వరంగల్, పెద్దపల్లి సిద్ధిపేట, జయశంకర్ భూపాల పల్లి, జనగాం ప్రాంతాలకు తీసుకెళ్లి వ్యాపారులకు విక్రయించేవారు. వ్యాపారం పెరగడంతో నాణ్యత, ప్యాకింగ్‌పై మరింత దృష్టి పెట్టారు.

హుజూరాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సుచరిత స్టాల్‌నీ.. ఉత్పత్తులని పరిశీలించిన ఉన్నతాధికారులు పిఎంఈజిపి కింద రూ.5 లక్షల రుణాన్ని మంజూరు చేశారు. దీంతో సుచరిత మరో అడుగు ముందుకేసి ప్యాకింగ్ యంత్రాలని కొనుగోలు చేశారు. జమ్మికుంట పరిసర ప్రాంతాలకు చెందిన 30 మంది మహిళలకు మసాలాల ప్యాకింగ్‌పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వీళ్లలో కొంతమంది తమ ఇంటి వద్దే తీరిక సమయాల్లో మసాలా ప్యాకింగ్ చేస్తూ డబ్బు సంపాదిస్తున్నారు. 'కేరళ, హైదరాబాద్, వరంగల్ తదితర ప్రాంతాల నుంచి హోల్‌సేల్‌గా నాణ్యమైన మసాలా దినుసులని తీసుకొచ్చి ఇక్కడ ప్యాకెట్లు తయారు చేస్తుంటాం. బగారా మసాలాలు, హోలీ, బతుకమ్మ పండుగలకు అవసరం అయిన రంగుల ప్యాకెట్లు కూడా తయారుచేసి విక్రయిస్తున్నాం. ఇలా స్వయం ఉపాధి పొందుతూ మరికొందరికి పని ఇవ్వడం ఎంతో సంతృప్తిగా ఉంది. ప్రభుత్వం చేయూతనిస్తే పరిశ్రమను విస్తరించి మరింత మంది మహిళలకు ఉపాధినివ్వాలని ఉంది' అంటున్న సుచరిత ఏడాదికి రూ.40 లక్షల వ్యాపారం చేస్తున్నారు.❑



## చెలి చిట్కా



దుస్తులపై పడిన గ్రీజు మరకలపై సుద్దముక్క (చాక్‌పీస్)తో రుద్ది ఆ తర్వాత మామూలుగా ఉతికితే మరకలు పోతాయి. ❑

# మెరిసే పైథానీ చీరెలు

మెరుపులతో జిగేల్‌మనిపిస్తూ.. ముచ్చటైన మోటిఫ్‌లతో మనసు దోచేస్తూ.. పడతులను ఆకట్టుకుంటున్న పైథానీ వస్త్రశ్రేణి చీరెలు



## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో మలబద్ధకం - 2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

వ్యాధి కారణాన్ని బట్టి మలబద్ధకాన్ని మళ్లీ 2 రకాలుగా విభజించవచ్చు.


**ఆర్గానిక్ మలబద్ధకం :** ఇది అరుదుగా వస్తుంది. ఇది సీలియాక్ డిసీజ్, థైరాయిడ్, డయాబెటిస్, వంటి వ్యాధుల వల్ల, వ్యాధి తీవ్రత వల్ల పిల్లల్లో మలబద్ధకం ఏర్పడుతుంది.

**ఫంక్షనల్ మలబద్ధకం :** గ్యాస్ట్రో ఇంటెస్టయినల్ ఇన్ఫెక్షన్స్ తర్వాత, వైరల్, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ తర్వాత మలబద్ధకం ఏర్పడితే దీన్ని పోస్ట్ ఇన్ఫెక్షయస్ ఫంక్షనల్ మలబద్ధకం అంటారు. అలాగే కొందరి పిల్లల్లో మలం ఎక్కువగా పేరుకొని ఉండడం వల్ల విరేచనాలుగా రావడాన్ని ఎంకోప్రెసిస్ అని అంటారు.

**వ్యాధి లక్షణాలు:** పొట్టలో నొప్పి, ఆసనంలో ఇబ్బంది, నొప్పి ఫిషర్స్, రక్తం పడడం, మలం కష్టంగా, గట్టిగా రావడం. ఆసనం కండరాలు సరిగా వ్యాకోచించకపోవడం, బరువు తగ్గడం, ఆకలి సరిగా లేకపోవడం, జ్వరం, వాంతులు, పొట్ట ఉబ్బరం, వికారం కడుపులో అనీజీ, తలనొప్పి, నోరు దుర్వాసన వంటి లక్షణాలుంటాయి.

**కాంప్లికేషన్స్ :** మొలలు, ఫిషర్స్, రెక్టల్ ప్రొలాప్స్, రాత్రిళ్ళు ప్రక్కతడపడం, ఫీకల్ ఇంఫాక్షన్, డైవర్టి క్యులైటిస్ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ:** రక్త, మూత్ర, మల పరీక్షలు, సిగ్మయి డోస్కోపీ, కోలనో స్కోపీ, డిజిటల్ రెక్టల్ ఎగ్జామినేషన్, అబ్డామినల్ ఎక్స్ రే, బేరియం ఎనీమా, అనోరెక్టల్ మానోమెట్రీ, రెక్టల్ బయాప్సీ, కోలోరెక్టల్ ట్రాన్సిట్ స్టడీ ద్వారా మలబద్ధకం కారణాల్ని నిర్ధారించవచ్చు.



**జాగ్రత్తలు- చికిత్స:** పిల్లల్లో మలబద్ధకం వారి వయస్సు, ఇతర ఆరోగ్య సమస్యలు, లైఫ్ స్టయిల్ హాబిట్స్, ఒరల్ హాబిట్స్‌పై ఆధారపడి ఉంటుంది. 2-3 వారాల పైన మలబద్ధకం ఉంటే డాక్టర్ని సంప్రదించాలి. పోతపాలు త్రాగే పిల్లల్లో కొంచెం పంచదార ఎక్కువగా కలిపితే మలబద్ధకం బాధ తగ్గిపోతుంది. మలం గట్టిపడి మలవిసర్జన జరగక బాధపడుతుంటే వేజలైన్ పూసుకొన్న వేలు కొద్ది ఆసనంలో పెడితే తేలికగా విరేచనం అవుతుంది. వేసవి కాలంలో పిల్లలకి పండ్లు, పండ్ల రసాలు, నీళ్ళు ఎక్కువగా త్రాగించాలి (1-2 లీటర్లు) ఆహారంలో రోజుకి 8-10 గ్రాముల ఫైబర్ ఉండేట్లు చూడాలి. ఆకుకూరలు, పండ్లు, కాయగూరలు, పప్పు పదార్థాలు ఇవ్వాలి. విరేచన మందుల్ని అవసరమైతే తప్ప ఇవ్వరాదు. ఆముదం త్రాగించరాదు. రెగ్యులర్‌గా టాయిలెట్‌కి పోయేటట్లు ట్రైనింగ్ ఇవ్వాలి. టాయిలెట్‌లో కూర్చోనే విధానంలో, పొజిషన్‌లో మార్పులు చేయవచ్చు.

పిల్లలు ఆడుకోవడం వల్ల కూడా శరీరానికి వ్యాయామం జరిగి మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. ఫాస్ట్‌ఫుడ్, ఐస్‌క్రీమ్స్, బ్రెడ్ పొటాటో చిప్స్, కాండీ, ఛీజ్ జింక్, ప్రాసెస్డ్ ఫుడ్, పడని వస్తువులు పెట్టరాదు.

**చికిత్స - సెలీషియా :** మలాశయ కండరాల బలహీనత వల్ల మలం గట్టిపడి ఎంత ముక్కినీ విరేచనం కాదు. బైటికి వచ్చి లోపలికి పోతుంది.

అబ్రోటినం- మలబద్ధకం విరేచనాలు మార్చి మార్చి కన్పిస్తాయి. పొట్ట ఉబ్బరం, పిల్లలు ఎండిపోయి చర్మం ముడతలు పడి ఉంటుంది.

బ్రయోనియా- బద్ధకం వల్ల మలవిసర్జనకు వెళ్ళాలనిపించదు. మలం గట్టిపడి పేగుల్లో అవరోధంగా మారుతుంది. తరుచు తలనొప్పి దప్పిక ఉంటుంది.

**సల్ఫర్ :** మలం గట్టిపడి విసర్జన బాధకరంగా ఉంటుంది. ఫిషర్స్, రక్తం పడడం, క్రానిక్ మలబద్ధకానికిది మంచి మందు. ఇవేగాక నేట్రంమూర్, సెపియా, ఒపియం, లైకో, ప్లంబమ్, ఆర్స్ ఆల్బ్ మందుల్ని వాడవచ్చు. ❑

# పెద్దవాళ్లని అనుకరిస్తారు!

పిల్లల్ని ఫోన్ ఎక్కువగా వాడొద్దని చెబుతూ ఉంటాం. కానీ అసలు వాళ్లకా అలవాటు మాన్పించాలంటే.. ముందు మీరూ మారాలని ఎప్పుడైనా గుర్తించారా? లేదంటే దీర్ఘకాలంలో ఎన్నో అనర్థాలను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.


పిల్లలు ఎప్పుడూ పెద్దవాళ్లని అనుకరిస్తారు. కాబట్టి మీరు ఫోన్ ఎక్కువగా వాడితే, మీ పిల్లలు కూడా దానికి బానిసలవుతారు. 'ఫోన్ పక్కన పెట్టి చదువుకో అని కసిరితే' మీరూ వాడుతున్నారుగా అని ఎదురు ప్రశ్న వేస్తారు. అందుకే వాళ్ల ముందు ఎక్కువగా ఫోన్ వాడకండి.



**ఆకర్షితులవుతారు..** అమ్మానాన్నలు స్మార్ట్ ఫోన్లు వాడే సమయంలో పిల్లలను ఒడిలో ఉంచుకుని ఆపరేట్ చేస్తుంటారు. అలాంట ప్పుడు ఫోన్ ఆపరేట్ చేసే విధానం, సమాచారాన్ని ఏకాగ్రతతో చూడటంవల్ల ఆ గాడ్జెట్‌కు ఇట్టే ఆకర్షితులవుతారు. దాంతో ఫోన్ ఇవ్వకపోతే గోల చేస్తారు. వీలైనంతవరకూ పిల్లలతో ఆడేటప్పుడు దాన్ని దగ్గర ఉంచుకోవద్దు. మీరూ కొన్ని నియమాలు పాటిస్తేనే. వారినీ అదుపు చేయగలరు.

**దూరం పెడతారు :** మీరు ఫోన్‌లో మునిగిపోయి పిల్లల్ని పట్టించుకోకపోవడం, వాళ్లతో సరిగా సమయాన్ని గడపకపోవడంతో వారి ప్రవర్తనలో కూడా మార్పు వస్తుంది. మీ ప్రవర్తనతో వాళ్లలో అసహనం, చిరాకు, కోపంవంటివి పెరుగుతాయి. అప్పట్నుంచే మిమ్మల్ని దూరం పెట్టడం మొదలుపెడతారు. కాబట్టి మీరు చిన్నారులతో ఉన్న ప్పుడు ఫోన్ పక్కన పెట్టి వాళ్లతో సమయాన్ని గడపండి. మార్పు మీరే చూస్తారు. ❑

# రామనామం



శ్రీరాముని అవతారంలో రాముడు సూర్యవంశంలో జన్మించడం.. ఆయన జాతకంలో సూర్యుడు మేషంలో ఉచ్ఛక్షేత్రంలో ఉండటం.. ఇవన్నీ ధర్మస్థాపన కోసం రామావతారం ప్రాధాన్యతను తెలుపు తున్నాయి. మనిషి జీవితంలో ఎలా నడుచు కోవాలి? ఎలా ప్రవర్తించాలి? ఎలా ఉండాలనే అంశాలు రామాయణం ద్వారా తెలుసుకుంటారు. శ్రీరామచంద్రమూర్తి పితృవాక్య పరిపాలన, ఉత్తమ రాజు లక్షణం, ఉత్తమ సోదరుడి కర్తవ్యం. ఇలా అనేక విషయాలన్నీ రామ అవతారంలో చూసి నేర్చుకోవాల్సిన గొప్ప సుగుణాలు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన శ్రీరాముడిని సనాతన ధర్మంలో పూజించడం వల్ల విజయాలు కలుగు తాయని పురాణాలు పేర్కొంటున్నాయి. రామాయణంలో రామచంద్రమూర్తికి వశిష్ట మహర్షి పేరు పెట్టారు. రామాయణం ప్రకారం.. రామ రహస్యోపనిషత్తు ప్రకారం రామ నామానికి అనేక రకాలైన అర్థాలు ఉన్నాయి. అందులో రమంతే యోగినో యత్ర రామ అని ఒక అర్థం. అనగా.. యోగీశ్వరులు ఏ భగవంతుని యందు ఆస్వాదన చెందుతారో అతనే రాముడు అని అర్థం. రామ అనే దానికి అర్థం రాక్షస యేన మరణం యాంతి – రామ. అంటే ఎవరిచే రాక్షసులు మరణించెదురో అతడే రాముడుఅని. శ్రీరామ నవమి రోజు రామనామస్మరణం చేయడం అనేక రెట్ల పుణ్యఫలం. రామ నామమును తారకమంత్రమని, తారకమంత్రమంటే తేలికగా దాటించేది అని అర్థం. ఏ మంత్రము చెప్పినా దానిముందు ఓం అని తర్వాత నమః అని కచ్చితంగా వాడాలి కానీ రామ నామానికి రామ అనే మంత్రానికి ఇవి వాడాల్సిన అవసరం లేదు. శ్రీరామ, శ్రీరామ అనుకుంటూనే విష్ణులోకాన్ని పొందవచ్చని పురాణాలు తెలుపుతున్నాయి. పూర్వం శివుడు పార్వతీదేవికి శ్రీరామ నామ గొప్పతనాన్ని తెలియజేస్తూ శ్రీరామ రామరామేతి రమే రామే మనోరమే సహస్ర నామ తత్తుల్యం రామ నామ వరాననే అనే శ్లోకాన్ని పార్వతీదేవికి తెలియజేశాడు. విష్ణు సహస్రనామం పారాయణం తర్వాత ఈ శ్లోకంతోనే దాన్ని ముగిస్తారు. శ్రీరామ.. శ్రీరామ.. శ్రీరామ అని మూడు సార్లు అంటే ఇందులోనే వెయ్యి నామాలు ఉన్నాయని.. సకలదేవతలూ ఇందులోనే ఉన్నారని శివుడు పార్వతికి తెలియ జేసినట్టు పురాణాలు చెబుతున్నాయి. ❑



ఆధ్యాత్మికం

# అందంగా కనిపించాలా..

ఆడపిల్లకీ అందానికీ అవినా భావ సం బంధం ఉంది. గృహి ణుల దగ్గర్నుంచీ డాక్టర్లూ, ఇంజినీర్లూ, శాస్త్రవేత్తల వరకూ అందరూ ఆకరణీయంగా కనిపించాలనుకుంటారు. అయితే ప్రత్యేక మేకప్ లేకుండానే సౌందర్య రాశిలా కనిపించవచ్చు. ఎలాగంటారా.. ఈ చిన్న సూత్రాలు పాటిస్తే చాలు..

- పరగడుపున గ్లాసు నీళ్లతో మొదలుపెట్టి.. రోజంతా ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగండి. దీనివల్ల సగం ఆరోగ్యం మీ సొంతమైనట్టే, ఆరోగ్యం ఉందంటే అందం ఉన్నట్టే. చర్మం పొడిబారదు. ముఖంలో కాంతి వస్తుంది.
- కాఫీ, టీలు వీలైనంత తగ్గించండి. బదులుగా గోరువెచ్చటి నీళ్లలో కొన్ని సబ్జా గింజలు, చెంచా తేనె వేసుకుని తాగండి. ఫలితాన్ని మీరే చూడండి. 3. వీలైతే సాయంత్రమూ స్నానం చేయండి. కుదరకపోతే ముఖం వరకూ చల్లటి నీళ్లతో కడుక్కోంటి. సూక్ష్మక్రిములన్నీ తొలగిపోయి ముఖం తేటగా, చూడముచ్చటగా ఉంటుంది.
- రోజూ స్నానం చేసినా.. చర్మం మీద మృతకణాలు కొన్ని మిగిలే ఉంటాయి. వాటివల్ల చాయ తక్కువగా కనిపిస్తుంది. ఒకేరకంగాలేకుండా షేడ్స్ వస్తాయి. తేటదనం ఉండదు. ఇవన్నీ పోవాలంటే వారానికోసారి సున్నిపిండితో నలుగు పెట్టుకోండి.
- బయటకు వెళ్లేటప్పుడు సన్‌స్క్రీన్ తప్పక రాయండి. చర్మం సురక్షితంగా ఉంటుంది. పరోక్షంగా అందానికి కారణమవుతుంది. ❑



# లక్నోతో కీలకపోరుకు ఆరెంజ్ ఆర్మీ రె'ఢీ'

## నేడు ఉప్పల్‌లో ఎల్ఎస్‌జి వర్సెస్ సన్‌రైజర్స్



**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో కీలకపోరుకు సిద్ధం అవుతోంది. శనివారం ఉప్పల్ వేదికగా లక్నోసూపర్ జెయింట్స్‌తో ఆరెంజ్ ఆర్మీ ఢీకొనేందుకు సిద్ధం అయింది. రాజస్థాన్ రాయల్స్‌తో గత మ్యాచ్‌లో చివరి బంతికి నోబాల్‌తో ఓటమిని తప్పించుకున్న సన్‌రైజర్స్ అదేజోరు కొనసాగించేపట్టుతో ఉంది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే సన్‌రైజర్స్ ఆడే చివరినాలుగు మ్యాచ్‌ల్లో ప్రతీదీ గెలవాలి. ఈ క్రమంలోనే లక్నో సూపర్‌జెయింట్స్‌తో మ్యాచ్ సన్‌రైజర్స్‌కు చాలా కీలకం.

మరోవైపు లక్నో సూపర్‌జెయింట్స్ సైతం ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే చివరిమూడు మ్యాచ్‌ల్లో కనీసం రెండు భారీ విజయాలందుకోవాలి. దాంతో ఉప్పల్‌వేదికగా జరిగే పోరు హోరాహోరీగా ఉంటుంది. రాజస్థాన్‌తో మ్యాచ్‌కు జట్టులోకీలక మార్పులుచేసిన ఆరెంజ్ ఆర్మీ అదే కాంబినేషన్‌తో లక్నోతో పోటీకి వస్తోంది. అయితే బ్యాటింగ్ బలోపేతం చేయాలనుకుంటే 13.25 కోట్ల హ్యారీబ్రూక్‌కు మరో అవకాశం ఇస్తే ఓవర్‌సీస్‌బౌలర్ మార్కో జాన్సెన్‌పై వేటుపడుతుంది. గత మ్యాచ్‌లోబ్రూక్‌స్థానంలో బరిలోకి దిగిన గ్లెన్‌ఫిలిప్స్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఏడు బంతుల్లోనే మూడు సిక్సర్లతో 25 పరుగులుచేసి విజయానికి బాటలువేసాడు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా బరిలోకివచ్చిన అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ గత మ్యాచ్‌లోసత్తాచాటాడు. అభిషేక్‌శర్మకు తోడుగా మంచి ఆరంభం ఇచ్చాడు. మరోసారి ఇదే ఓపెనింగ్‌కాంబినేషన్ కొనసాగించే అవకాశం ఉంది.

వన్‌డౌన్‌లో రాహుల్‌త్రిపాటి మిడిలార్డర్‌లో హెన్రిచ్‌క్లాసెన్, ఎయిడెన్ మార్క్‌రమ్, గ్లెన్‌ఫిలిప్స్ రానున్నారు. అబ్దుల్ సమద్‌ఫినిషర్‌గా వస్తాడు. బ్రూక్‌జట్టులోకివస్తేమాత్రం మార్కోజాన్సెన్‌తోపాటు వివ్రాంత శర్మపై వేటుతప్పదు. భువనేశ్వర్ కుమార్ పేస్ బాద్యతలు పంచుకోనుండగా మాయాంక్ మార్కండే స్పిన్నర్‌గా ఆడనున్నాడు. నటరాజన్‌కు ఇంపాక్ట్‌ప్లేయర్‌గా ఉంటాడు. ఇక జట్టులో అన్‌మోల్‌ప్రీత్‌సింగ్, అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, హెన్రిచ్ క్లాసెన్, ఎయిడెన్‌మార్క్‌రమ్, గ్లెన్‌ఫిలిప్స్, అబ్దుల్‌సమద్, మార్కో జాన్సెన్, హ్యారీబ్రూక్, వివ్రాంత్‌శర్మ, ఉమ్రాన్‌మాలిక్ మయాంక్ మార్కడే భువనేశ్వర్‌కుమార్‌లు ఉంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా నటరాజన్ వ్యవహరిస్తాడు



# హిట్‌మ్యాన్ సిక్సర్ల రికార్డు

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హిట్‌మ్యాన్ రోమిత్‌శర్మ అరుదైన రికార్డుసాధించాడు. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌ను ముంబయి ఇండియన్స్ దూకుడుగా ఆరంభించింది. రోహిత్‌శర్మ సీజన్‌లో తొలిసారి కాన్ఫిడెంట్‌గా బ్యాటింగ్‌చేస్తున్నాడు.

పవర్‌ప్లే ముగిసేసరికి ముంబయి ఇండియన్స్ స్కోరు 61 పరుగులు దాటింది. ఈ క్రమంలోనే హిట్‌మాన్ మరోరికార్డుసాధించాడు. చరిత్రలో అత్యధిక సిక్సర్లు నమోదుచేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్‌శర్మ రెండోస్థానానికి చేరాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో షమీ వేసిన చివరి బంతిని కవర్స్ దిశగా సిక్సర్‌కొట్టాడు. రోహిత్‌కు ఇది ఐపిఎల్‌లో 252వ సిక్సర్‌కావడం విశేషం. ఈనేపథ్యంలో డివిలియర్స్ 251 సిక్సర్ల రికార్డును రోహిత్ అధిగమించాడు. ఇక అత్యధిక సిక్సర్లు బాదిన జాబితాలోక్రిస్‌గేల్ 357 సిక్సర్లతో టాప్‌లో నిలిచి ఎవరికి అందనంత ఎత్తులో ఉన్నాడు.

252 సిక్సర్లతో రోహిత్‌శర్మ, 251 సిక్సర్లతో ఎబిడివిలియర్స్, 239 సిక్సర్లతో మహేంద్రసింగ్ ధోనీ టాప్‌ఐదుస్థానాల్లో ఉన్నారు. ఇక ముంబయి ఇండియన్స్ తరపున రోహిత్ శర్మ 200 సిక్సర్లు పూర్తిచేసుకుని మరో రికార్డు తనఖాతాలో వేసుకున్నాడు.

# దిగ్గజాలనుంచి ఎంతో నేర్చుకున్నా

## ఆటతీరుపై రాజస్థాన్ బ్యాటర్ యశస్వి జైస్వాల్



**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌పేరే ఇపుడు క్రికెట్‌లో ఎవరినోటఅయినా వినిపిస్తోంది. అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటున్న ఈయువ కిశోరం కోల్‌కత్తాతో జరిగిన మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. బ్యాట్‌తో వీరవిహారం చేసాడు ఐపిఎల్ చరిత్రలో వేగవంతమైన అర్ధశతకం నమోదుచేసాడు. ఇక ఆట తీరు మెరుగుపరుచుకునేందుకు కోహ్లీ రోమిత్‌శర్మ, ధోనీలాంటి దిగ్గజాలే కారణ మని చెపుతూ తన వినయవిధేయతలు కూడా చాటుకున్నాడు. నాచుట్టూ ఎంతోమంది దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు. నాకు ఛాన్స్ దొరికినపుడల్లా ధోనీభాయ్, విరాట్ భాయ్, రోహిత్ భాయ్, సంజూశాంసన్‌భాయ్, జోస్‌బట్లర్లనుంచే నేర్చుకుంటా అని చెప్పాడు. నామన సును ఎలాప్రశాంతంగా ఉంచుకోవాలి. ఎలా ఆలోచించాలి అనే విషయాలపైనే వారితో మాట్లాడతానని యశస్విచెప్పాడు. నేను ఎప్పుడూ నేర్చుకోడానికేప్రాధాన్యం ఇస్తానని, ఎక్కడ మెరుగుపడాలో అక్కడ మెరుగవుతానని, ఎలా కంట్రోల్‌లో ఉండాలోకూడా నేర్చుకుంటానని, ఈ ఆటభౌతికం కంటే పూర్తిగామనసుకు సంబంధించినదని, ఆజోన్‌లో ఉండేందుకు మనమెప్పుడూ ప్రయత్నించాలని జైస్వాల్ అన్నాడు. కాగాజైస్వాల్ ఐపిఎల్‌లో అత్యధిక పరుగులుచేసిన బ్యాట్‌మన్ జాబితాలో రెండోస్థానంలో ఉన్నాడు. 575 పరుగులుచేసాడు. ఈసీజన్‌లో నాలుగుసార్లు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచన అందుకున్న ఏకైక క్రికెటర్ జైస్వాల్.



# గురువు రికార్డు సమం చేసిన చాహల్

**జైపూర్:** ఐపిఎల్ టోర్నీలో రాజస్థాన్ బౌలర్ యుజ్వేంద్రచాహల్ తన గురువురికార్డును సమంచేసాడు. ఐపిఎల్ గురవౌఐన లసిత్‌మలింగపేరిట ఉన్న ఓరికార్డును చాహల్ సమంచేసాడు. అత్యధికసార్లు అంటే ఏడుసార్లు నాలుగు వికెట్లచొప్పున తీసిన బౌలర్లలో మలింగ రెండోస్థానంలో ఉంటే కోల్‌కత్తా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో చాహల్‌ప్రదర్శనతో గురువుసరసనచేసాడు. ఐపిఎల్ చరిత్రలో అత్యధికాసర్లు నాలుగు వికెట్లు తీసిన రికార్డు కెకెఆర్ స్పిన్నర్ సునీల్‌నరైన్‌పేరిట ఉంది. ఎనిమిదిసార్లు ఆతడు నాలుగు వికెట్లుచొప్పున తీసాడు. ఈసీజన్‌లో అన్నీ అనుకూలిస్తే చాహల్‌మరో ఐదు మ్యాచ్‌లు ఆడతాడు. దీంతో చాహల్ మరెన్ని రికార్డులు బ్రేక్‌చేస్తాడో చూడాలి. చాహల్ ఫామ్‌నుచూస్తే ఈసీజన్‌లోనేఎవరికీ సాధ్యంకాని 200 వికెట్ల క్లబ్‌లోకిచేరే అవకాశం ఉంది. కెకెఆర్‌తో నిన్న జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన కెకెఆర్ చాహల్ ధాటికి నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెటన లనష్టానికి 149 పరుగులకే పరిమితం అయింది. ఈ మ్యాచ్‌లో చాహల్ 25 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు. నిన్నటిమ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసిన చాహల్ క్యాష్‌రిచ్ లీగ్‌ల్లో అత్యధికవికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డుసాధించాడు. 143 మ్యాచ్‌ల్లో 187 వికెట్లు తీసాడు. ఈ సీజన్ టాప్ వికెట్‌టేకర్‌గా 12 మ్యాచ్‌ల్లో 21 వికెట్లుతీసి మరో రికార్డునుసాధించాడు.

# ఆసియాకప్ టోర్నీపై పాకిస్థాన్ బెదిరింపులు!



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 ఆతిథ్యంపై ఇంకా స్పష్టత రాలేదు. ఆతిథ్య హక్కులు ప్రస్తుతం పాకిస్థాన్‌వద్ద ఉండగా భారత్‌జట్టుని పాక్‌గడ్డపైకి పంపేందుకు బిసిసిఐ విముఖంగా ఉంది. దాంతో తొలుత బుజ్జగించినా పాకిస్థాన్ ఆ తర్వాత బెదిరింపులకు దిగుతోంది. చివరికి ప్రత్యామ్నాయంగా భారత్‌తో ఆడే మ్యాచ్‌లను పాకిస్థాన్‌లోకాకుండా యుఎఇలో నిర్వహిస్తామని చెప్పింద.ఇ కానీ బిసిసిఐ మాత్రం ఆసియాకప్ 2023ని పాకిస్థాన్ వెలుపలే నిర్వహించాలని పట్టుబట్టింది. ఈమేరకు ఆసియాలోని మిగిలిన క్రికెట్‌దేశాల మద్దతును కూడా కూడగట్టింది. ఆసియా క్రికెట్‌కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆసియాకప్ జరగనుండగా ఇటీవల జరిగిన ఎసిసి సమావేశంలో ఆసియాకప్ 2023ని శ్రీలంక వేదికగా నిర్వహించాలని నిర్ణయించారని వినికిడి. భారత్‌కి మద్దతుగా ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాల క్రికెట్‌బోర్డులు నిలిచాయి. దాంతో ఏకాకి అయిన పాక్‌బోర్డు ఇపుడు మళ్లీ బెదిరింపులకు దిగుతోంది. ఆసియాకప్ ఆతిథ్యాన్ని తమకు దూరంచేస్తే ఏసిసినుంచి వైదొలుగుతామని చెప్పింది. భారత్ ఆడే మ్యాచ్‌లు పాక్ వెలుపల జరిగినా పాకిస్థాన్ వర్సెస్‌నేపాల్, ఆఫ్ఘనిస్తాన్ వర్సెస్ బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వర్సెస శ్రీలంక, శ్రీలంక వర్సెస్ బంగ్లాదేశ్‌మ్యాచ్‌లను తమదేశంలోనిర్వహించాలని ఎసిసిని పాక్‌కోరుతోంది. కానీ భారత్‌తో జరిగే మ్యాచ్‌లను యుఎఇలో ఆడేందుకు కొన్ని దేశాలునిరాకరిస్తున్నాయి. సెప్టెంబరులో యుఎఇలో అత్యధిక ఉష్ణోగ్రతలుంటాయని వారు బెదిరిపోతున్నారు. ఈనెలలోనే ఆసియాకప్ ఆతిథ్యంపై ఎసిసి అధికారికంగా ఒకనిర్ణయం తీసుకోనుంది పాకిస్థాన్ స్పందన ఎలా ఉంటుందో చూడాలి.

# కార్ల పంపిణీల్లో 13% వృద్ధి: సియామ్

**న్యూఢిల్లీ, మే 12:** దేశీయంగా ఏప్రిల్ నెలలో ప్రయాణికుల వాహన సరఫరాలు 13శాతం పెరిగాయని వాహన తయారీదార్ల సమాఖ్య (సియామ్) వెల్లడించింది. గతేడాది అన్ని విభాగాల్లో మెరుగైన డిమాండ్ కారణంగా వృద్ధి నమోదైందని తెలిపింది. 2022 ఏప్రిల్‌లో 2,93,303 యూనిట్ల వాహనాలు సరఫరా అవ్వగా, ఈ యేడాది ఏప్రిల్‌లో ఆ సంఖ్య 3,31,278గా నమోదైందని సియామ్ తెలిపింది. కార్ల తయారీలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఈ యేడాది ఏప్రిల్‌లో 1,37,320 యూనిట్లను డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ పేర్కొంది. కార్ల తయారీలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఈ యేడాది ఏప్రిల్‌లో 1,37,320 యూనిట్లను డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ పేర్కొంది. గతేడాది ఏప్రిల్‌లో ఈ సంఖ్య 1,31,995గా ఉంది. హ్యుందాయ్ కూడా 49,701 వాహనాలను సరఫరా చేసిందని తెలిపింది. టూవీలర్ విభాగంలో కూడా 15శాతం వృద్ధితో 13,38,588 యూనిట్లు డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ వెల్లడించింది. గతేడాది ఈ సంఖ్య 11,62,582 యూనిట్లుగా ఉంది. మోటార్ సైకిల్ విభాగంలో 8,39,274 యూనిట్లు, స్కూటర్ల విభాగంలో 4,64,389 యూనిట్లు సరఫరా జరిగినట్లు తెలిపింది. త్రీవీలర్ సరఫరాలు కూడా 20,987 యూనిట్ల నుంచి 42,885 యూనిట్లకు పెరిగినట్లు సియామ్ పేర్కొంది. కార్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు సంబంధించి అన్ని విభాగాల్లో డిమాండ్ కారణంగా ఏప్రిల్‌లో మెరుగైన వృద్ధి నమోదైందని సియామ్ తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన బిఎస్-4 ఫేజ్-2 నిబంధనలను అందిపుచ్చుకొనే ప్రక్రియ సాఫీగా సాగిందనడానికి సూచికగా దీన్ని పేర్కొనవచ్చునని సియామ్ అధ్యక్షుడు వినోద్ అగర్వాల్ తెలిపారు. ఏప్రిల్ నెలలో ఈ స్థాయిలో కార్ల విక్రయాలు జరగడం ఇదే తొలిసారి అని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మేనన్ చెప్పారు.




# వాటా విక్రయానికి ఎంజీ మోటార్స్ రెడీ

**న్యూఢిల్లీ, మే 12:** ప్రముఖ వాహన తయారీ సంస్థ ఎంజీ మోటార్ ఇండియా కంపెనీలోని మెజారిటీ వాటాను విక్రయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దానికోసం దేశీయంగా వాటాను కొనేవారి కోసం ప్రయత్నాలు చేస్తోంది. భారత మార్కెట్లో 2028 నాటికి కార్యకలాపాలను విస్తరించడం కోసం రూ.5వేల కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగానే వాటా విక్రయానికి చూస్తోంది. ఇప్పటికే ఎంజీ మోటార్ ఇండియాలో వాటా కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు జెఎస్‌డబ్ల్యూ గ్రూప్, హీరో గ్రూప్, ప్రేమ్‌జీ ఇన్వెస్ట్ వంటి సంస్థలు పోటీ పడుతున్నట్లు తెలిసింది. అయితే వాటా విక్రయానికి సంబంధించిన చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని, ఈ యేడాది ఆఖరి నాటికి ఒప్పందం పూర్తవనున్నట్లు కంపెనీ ఆశిస్తోంది. ఎంజీ మోటార్ ఇండియా మాతృ సంస్థ చైనాకు చెందిన ఎంజీ మోటార్ మూలధన నిధులను సేకరించడంలో సమస్యలను ఎదుర్కొంటోంది. భారత్-చైనా మధ్య నెలకొన్న సమస్యల కారణంగా భారత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను కఠినతరం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా మెజారిటీ వాటా విక్రయానికి సిద్ధమైంది. రానున్న ఐదేళ్ల కాలంలో కంపెనీ రూ.5వేల కోట్ల పెట్టుబడి ద్వారా 2028 నాటికి యేటా వాహనాల ఉత్పత్తిని 1.2 లక్షల యూనిట్లకు పెంచాలని చూస్తోంది. దీనికి తోడు బ్యాటరీ అసెంబ్లింగ్ ప్లాంట్, సెల్ తయారీ వంటి అవసరమైన టెక్నాలజీ కోసం జాయింట్ వెంచర్లు, థర్డ్ పార్టీ తయారీ ద్వారా ముందుకు సాగాలని చూస్తున్నట్లు ఎంజీ మోటార్ ఇండియా సిఇఒ రాజీవ్ చాబా వెల్లడించారు.



# టెస్లా ఏఐ సాంకేతికతపై ఆపిల్ కో-ఫౌండర్ కౌంటర్..

**వాషింగ్టన్, మే 12:** అపర కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌పై టెక్ ఐకాన్, ఆపిల్ సంస్థ సహ వ్యవస్థాపకులు స్టీవ్ వోజ్నియాక్ తీవ్ర విమర్శలు చేశారు. సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల విషయంలో మస్క్ విఫలమైనట్లు ఆరోపించారు. వాటిలో వినియోగించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత ప్రాణాంతకం కావచ్చని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఒక ఇంటర్వ్యూలో వోజ్నియాక్ పలు విషయాలను వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి ఎలాన్ మస్క్ చేస్తున్న ప్రయత్నాలను ఆయన కొనియాడారు. కానీ సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను పరిచయం చేస్తానన్న మస్క్ వాగ్దానం ఇంకా నెరవేర్చకపోవడంపై నిరాశను వ్యక్తం చేశారు. '2016 నాటికి మాకు సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను అందిస్తానని మస్క్ ప్రామిస్ చేశారు. దాని కోసం నేను నగదు కూడా చెల్లించాను. 50వేల డాలర్లు వెర్షన్‌కి అప్‌గ్రేడ్ చేసాను. కానీ అది ఇంతవరకు పూర్తి కాలేదు. ఆయన ఎప్పుడూ వాగ్దానాలు చేస్తూ ఉంటారు కానీ అవి జరగవు' అని స్టీవ్ వోజ్నియాక్ వెల్లడించారు. టెస్లాకు చెందిన ఏఐ సాంకేతికత గురించి కూడా వోజ్నియాక్ ఆందోళన వ్యక్తంచేశారు. ఆ కృత్రిమ మేధస్సు ప్రమాదకరమని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో బగ్స్, తప్పులను అధ్యయనం చేయాలంటే టెస్లా కార్లను తీసుకుంటే సరిపోతుందన్నారు. ఏఐ విషయమై భయాలు ఉన్నప్పటికీ తాను కొత్త సాంకేతికతకు భయపడనని, దాని దుర్వినియోగం విషయంలోనే కన్సర్న్స్ ఉన్నట్లు స్పష్టం చేశారు.




# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లకు కేంద్రం ఝలక్

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, మే 12:** దేశంలో కార్యకలాపాలను కొనసాగిస్తున్న అయిదు ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌పై కేంద్ర ప్రభుత్వం కొరడా ఝుళిపించి కీలక ఆదేశాలను జారీ చేసింది. వినియోగదారుల రక్షణ చట్టం ఉల్లంఘించిన కారణంగా నోటీసులను పంపించింది. ఈ మేరకు వినియోగదారులు ఆహారం, ప్రజా పంపిణీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నోటీసులను జారీచేయడానికి గల కారణాలను వెల్లడించింది. కారు సీట్ బెల్ట్ అలారం స్టాపర్ క్లిప్‌లను విక్రయించడాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. ఈ క్లిప్స్ అన్నింటినీ తక్షణమే ఆయా సంస్థల వెబ్‌సైట్ల నుంచి తొలగించాలని వాటి యజమానులను సూచించింది. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన అలాంటి వస్తువులను ఆన్‌లైన్ విక్రయించడం సరికాదని స్పష్టం చేసింది. ఇది సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించినట్లుగా భావించినట్లు తెలిపింది. ఈ మేరకు ఇ-కామర్స్ వెబ్‌సైట్లు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్, షాప్‌క్లూస్, మీషోలకు కేంద్రం ఆదేశాలను జారీచేసింది. అమెజాన్-8,095, ఫ్లిప్‌కార్ట్-4000 నుంచి 5000, మీషో-21, స్నాప్‌డీల్-1, షాప్ క్లూస్-1 అలారం స్టాపర్ క్లిప్‌ను విక్రయిస్తోన్నాయి. వాటిని వెంటనే తొలగించాలంటూ కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ చీఫ్ కమిషనర్ నిధి ఖరే ఉత్తర్వులు ఇచ్చారు. సీట్ బెల్ట్ ధరించనప్పుడు అలారం బీప్ చేసే సౌకర్యం దాదాపుగా అన్ని కార్లల్లో ఉంది. ఈ అలారం బీప్ శబ్దం రాకుండా కొన్ని ఇ-కామర్స్ వెబ్‌సైట్లు ప్రత్యేకంగా కొన్ని క్లిప్స్‌ను విక్రయిస్తోన్నాయి. వాహనదారులు వాటిని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోన్నారు. సీట్ బెల్ట్ ధరించనప్పుడు వచ్చే బీప్ శబ్దాన్ని నిలువరించేలా ఈ స్టాపర్ క్లిప్స్ విక్రయించకూడదని కేంద్రం తాజాగా ఆదేశాలు జారీచేసింది. దీన్ని వినియోగించడం వల్ల డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించకుండానే తమ ప్రయాణాలను సాగించే అవకాశం ఉందని, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు మరణాల సంఖ్యను పెంచడానికి ఇది పరోక్షంగా దోహదం చేస్తోందని కేంద్రం భావించింది. సీట్ బెల్ట్ ధరించనప్పుడు బీప్ శబ్దం రావడం వల్ల డ్రైవర్లు అప్రమత్తమవుతారని అభిప్రాయపడింది.




# ఇక నెట్‌ఫ్లిక్స్‌పైనా కేంద్రం పన్ను!

**వాషింగ్టన్, మే 12:** అమెరికాకు చెందిన నెట్ ఫ్లిక్స్ భారతదేశంలో కూడా తన స్ట్రీమింగ్ సేవలను అందిస్తోంది. అయితే కంపెనీ ఇక్కడ పొందుతున్న ఆదాయాలపై పన్ను విధించాలని భారత దేశం కోరుతోంది. డ్రాఫ్ట్‌ఆర్డర్‌లో పన్ను అధికారులు 2021-22కిసుమారు రూ.5.50 కోట్లు ఆదాయాన్ని ఆపాదించినట్లు నివేదిక తెలిపింది. అమెరికాకు చెందిన స్ట్రీమింగ్‌సంస్థ భారత్‌లో సేవలను కొనసాగించేందుకు మద్దతుగా మాతృ సంస్థ సెకండ్‌మెంట్‌లో కొంతమంది ఉద్యోగులను, మౌలిక సదుపాయాలను ఇండియాలో ఏర్పాటు చేసింది. ఇది కంపెనీ శాశ్వత స్థాపన కిందకు వస్తుందని, పన్ను బాధ్యతకు దారితీస్తుందని ఆదాయపు పన్ను అధికారులు చెబుతున్నారు. వినియోగదారులకు ఎలక్ట్రానిక్‌కామర్స్ సేవలను అందించే ఓవర్సీస్‌డిజిటల్ కంపెనీలపై పన్ను విధించడం ఇదే తొలిసారని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు నెట్‌ఫ్లిక్స్ స్పందించలేదు. ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. 2016లో కంపెనీ ఇండియాలో తన సేవలను ప్రారంభించగా, ప్రస్తుతం దానికి 60 లక్షల మంది వినియోగదారులు ఉన్నారు. నెట్‌ఫ్లిక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సర్వీసెస్ ఇండియా 2021లో రూ.1,529.36కోట్ల స్థూలఆదాయ టోప్లర్ నివేదించింది. వినియోగదారుల స్టీమింగ్ సమయం గతంలో కంటే 30శాతం పెరిగినట్లు నెట్‌ఫ్లిక్స్ ఇండియా వైస్‌ప్రెసిడెంట్, కంటెంట్, మోనికా షెర్గిల్ ఇటీవల వెల్లడించారు. అలాగే ఆదాయం 25శాతం పెరిగింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి మళ్లాయి. అక్కడి నుంచి కొనుగోళ్ల మద్దతుతో స్థిరంగా కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 123.38 పాయింట్లు పెరిగి 61,578.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17.80పాయింట్లు పుంజుకొని 18,314.80 పాయింట్ల వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్‌ఫైనాన్స్, టాటా మోటార్స్, భారతీఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ఆదాయం 8శాతం పెరిగి రూ.12,494 కోట్లకు చేరింది. నికర లాభం 9శాతం పెరిగి రూ.2,831 కోట్లకు చేరింది. ఈ షేరు మాత్రం 1.42 శాతం క్షీణించి 2,975.40 రూపాయల వద్ద నిలిచింది.



# వొడాఫోన్‌కు 20 లక్షల మంది గుడ్‌బై!

**ముంబై, మే 12:** ప్రముఖ టెలికం కంపెనీ వొడాఫోన్ ఐడియా నుంచి చందాదారుల వలస కొనసాగుతోంది. ఫిబ్రవరిలో ఆ కంపెనీ ఏకంగా 20 లక్షల మంది వినియోగదారులను కోల్పోయింది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ చెరి సగం చందాదారులను కైవసం చేసుకున్నాయి. ఈ మేరకు టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ ఫిబ్రవరి నెలకు సంబంధించిన గణాంకాలను విడుదల చేసింది. ఫిబ్రవరి నెలలో వొడాఫోన్ ఐడియా నుంచే 20 లక్షల మంది వినియోగదారులు చేజారిపోయారని ట్రాయ్ తెలిపింది. అదే నెలలో జియోలోకి 10 లక్షల మంది, ఎయిర్‌టెల్‌లోని 9,82,554 మంది చేరారని పేర్కొంది. అలాగే మొత్తం వైర్‌లెస్ వినియోగదారుల సంఖ్య 10 లక్షల మేరకు తగ్గారని తెలిపింది. ఇక సబ్‌స్క్రైబర్ల పరంగా జియో 37.14 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉండగా, ఎయిర్‌టెల్ 32.39 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. ఇప్పటికీ వొడాఫోన్‌కు 20శాతం మార్కెట్ వాటా ఉందని ట్రాయ్ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.